VISALAANDHRA Phone No 75301

★★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

705079

సంపుటి 26 సంచిక 343 | విజయవాడ 10—4—1977 ఆదివారం | 8 పేజీలు 35 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఎంబడ్డాన్లు	రోడ్డాన్లు
నెల చందా	9-20	9-80
మూడు నెలలు	27-60	29-40
ఆరు నెలలు	55-20	58-80
సంవత్సరం	110-40	117-60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
నపలల పోటీ
ముంగింపు తేదీ : ఏప్రిల్ 31
సంపాదకుడు
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
తంగిరాల బిల్డింగ్స్, విజయవాడ 4

ధరల అదుపుకు, భూసంస్కరణల అమలుకు తక్షణ చర్యలు

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి డిమాండ్; నిర్బంధ పొదుపు పథకం రద్దుకు, బోనసు పునరుద్ధరణకు, డి. ఎ. బకాయిల చెల్లింపుకై కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఏప్రిల్ 8

ధరల పెరుగుదల అదుపుకు, భూ గరిష్ట పరిమితి చట్టాలు ఇతర భూ సంస్కరణ చర్యల అమలుకు తక్షణం చర్యలు తీసుకోవాలని, నిర్బంధ పొదుపు పథకాన్ని తక్షణం రద్దుచేసి, డిపాజిట్‌లను తిరిగి చెల్లించాలని, హామీ బోనసును పునరుద్ధరించాలని, డి. ఎ. బకాయిలను పూర్తిగా చెల్లించాలని భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఈ నెల 3 నుండి 6 వరకు ఢిల్లీలో జరిగిన జాతీయ సమితి సమావేశం ఆమోదించిన రాజకీయ తీర్మానాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు నేడిక్కడ పత్రికా గోష్ఠిలో విడుదల చేశారు.

ఇటీవలి కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అత్యవసర పరిస్థితి అధికారాలను పెద్దఎత్తున దుర్వినియోగం చేయడానికి, ప్రజాతంత్ర సూత్రాలు, హక్కులను ఉల్లంఘించడానికి వ్యతిరేకంగా ప్రజలు తమ తీర్పు వినిపించిన తమ ఎన్నికల తీర్పులో వ్యక్తం చేశారని జాతీయసమితి అభిప్రాయపడింది నిర్బంధ కుటుంబనియంత్రణ, పేదల విద్యార్థుల గృహాలను కూలగొట్టడానికి జరిపిన అత్యాచారాలకు ప్రజల తీవ్ర అసమ్మతిని తెలిపారని జాతీయ సమితి పేర్కొన్నది.

అత్యవసర పరిస్థితి ప్రకటనను ఇంకా తక్షణం సర్దివేయనేవని, అయితే దాని వ్యతిరేక స్వభావం ముందుకు రాగానే అత్యవసర పరిస్థితిని ఎత్తివేయాలని కోరకపోవడం పార్టీ చేసిన తీవ్రమైన తప్పు అని జాతీయ సమితి అభిప్రాయ పడింది.

ఇటీవల లోక్‌సభ ఎన్నికల ఫలితంగా దేశంలో "నూతన పరిస్థితి"ఆవిర్భవించిందని తీర్మానం పేర్కొన్నది.

ప్రజాతంత్ర విధానాలు సంస్థలనుండి శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వం వెనుకముందడం వక్రభాష్యాలు చేయడానికి వ్యతిరేకంగా పనులు పెద్దఎత్తున ఇచ్చిన తీర్పు మన్నవన్నట్లు"స్పందనం నాటుకువివున్న ప్రజాతంత్ర ఆకాంక్షలను" రుజువు చేస్తున్నదని తీర్మానం పేర్కొన్నది. అలాగే ఇది ఆర్థిక స్వావలంబన మౌలిక సామాజిక, ఆర్థిక సంస్కరణలు, నెక్యులరిజం, సామ్రాజ్యవాద వ్యతిరేకతలపట్ల విధించిన ప్రగతిశీల విధానాలకు వ్యతిరేకమైన తీర్పు కాదని వెల్లడించింది.

ప్రస్తుతం కేంద్రంలోని జనతా ప్రభుత్వం మిశ్రమ ప్రభుత్వమని, ప్రగతిశీలమైన జాతీయ విధానాలను వ్యతిరేకించిన శక్తులు పై చేయిగా వున్నాయని జాతీయ సమితి అభిప్రాయ పడింది.

నిర్బంధ పొదుపు పథకాన్ని తక్షణం రద్దు చేయాలని డిపాజిట్‌లను తిరిగి చెల్లించాలని హామీపున్న బోనసును పునరుద్ధరించాలని, పూర్తిగా కరువుభత్యం బకాయిలను చెల్లించాలని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి నూతన కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది పెరుగుతున్న ధరలను అదుపు చేయడానికి భూ గరిష్ట పరిమితి చట్టాలు ఇతర భూ సంస్కరణల తర్కాల అమలుకు తక్షణ తర్కాలు తీసుకోవాలని కోరింది అలీన విదేశాంగ విధానంలో సామ్రాజ్యవాద వ్యతిరేకపాలాన్ని పటిష్టం చేసి, ముందుకు తీసుకెళ్ళాలని కూడా కోరింది.

నూతన పరిస్థితుల్లో పాలనపక్ష, ప్రజాతంత్ర ఐక్యతా నిర్మాణానికి నడుం కట్టవలసిందిగా పార్టీ శ్రేణులకు జాతీయ సమితి పిలుపు నిచ్చింది. పక్షాల, రాజకీయ పరమార్థాలపై సాధ్యమైనంతమేర మార్క్సిస్టులతో, ఆ పార్టీని బలపరుస్తున్న ప్రజలతో కార్యాచరణలో ఐక్యత సాధించడానికి కృషి చేయవలసిందిగా కోరింది. (సమాచార్)

కేంద్రప్రభుత్వ విధానాల ప్రాతిపదికపై కమ్యూనిస్టుపార్టీ వైఖరి నిర్ణయం

పత్రికాగోష్ఠిలో ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

జనతా పార్టీ ప్రభుత్వం వివిధ సమస్యలపై అనుసరించే వైఖరిని బట్టి కమ్యూనిస్టు పార్టీ వైఖరి ఆధారపడి వుంటుందని ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు నేడిక్కడ ప్రకటించారు.

న్యూఢిల్లీలో ఏప్రిల్ 3 నుండి 6 వ తేదీ వరకూ జరిగిన జాతీయ సమితి సమావేశం చేసిన తీర్మానాన్ని ఆయన పత్రికల వారికి విడుదల చేశారు జనతా ప్రభుత్వ సరైన చర్యలను బలపరిచి పోరాటం తీవ్రతను వ్యతిరేకిస్తామని ప్రజాతంత్ర ప్రతిపక్ష పాత్ర వహిస్తూ ప్రజల ఆకాంక్షలు, ఆకాంక్షల సాధనకు తోడ్పడతామన్నారు.

జాతీయ సమితి తీర్మానాన్ని విడుదల చేస్తూ ప్రధానాంశాలను శ్రీ రాజేశ్వరరావు వివరించారు.

"జనతాపార్టీ ఎన్నికల వాగ్దానాలలో హామీ యిచ్చిన మంచి పనులన్నిటిని అమలు చేసే

(మిగతా 2 వ పేజీలో)

భారత్‌తో నిర్యుద్ధ సంధికి భుట్టో సరత్తు

లాహోర్, ఏప్రిల్ 9

కాశ్మీర్ సమస్యను పరిష్కరించినా లేక పరిష్కారం యొక్క అంగాన్ని ఏర్పరచినా భారత్‌తో నిర్యుద్ధ సంధికి తాము సిద్ధమేనని పాకిస్తాన్ ప్రధాని భుట్టో నేడు చెప్పారు.

కాశ్మీర్ సమస్య పరిష్కారం కాకుండా నిర్యుద్ధసంధి చేసుకోవడమంటే కాశ్మీర్‌లో యథాతథ స్థితిని ఒప్పుకున్నట్లే అవుతుందన్నారు. భారత ప్రధాని శ్రీమతి గాంధీ శ్రీ వాజ్‌పాయ్ జ్ఞప్తిపై అయన పై విధంగా వ్యాఖ్యానించారు.

1972 లో నాటి ప్రధాని శ్రీమతి గాంధీతో సిమ్లా ఒప్పందం చేసుకున్నప్పుడు నిర్యుద్ధసంధికి ఇవే షరతులు పెట్టానని ఆయన తెలిపారు.

పాక్ పీపుల్స్‌పార్టీకి ముగ్గురు మాజీ యం. పీ.ల రాజీనామా

లాహోర్ ఏప్రిల్ 9

నూతనపార్టీ ఏర్పాటు చేసే విషయం పాలక పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ నుండితొలగి వైదొలగుతున్నట్లు ఆ పార్టీకి చెందిన ముగ్గురు మాజీ పార్లమెంటు సభ్యులు ప్రకటించారు.

తన పార్టీకి చెందిన కొందరు సభ్యులలో అసంతృప్తి వుందని, ఎన్నికలలో ఓడిపోయినందున కలిగిన నిరుత్సాహం వల్లనో లేక తన మంత్రివర్గంలో వారిని చేర్చుకోక పోవడం వల్లనో వారిలో ఆ అసంతృప్తి ఏర్పడటానికి కారణమని ప్రధాని భుట్టో విన్న పత్రికా విలేకరులకు తెలిపిన 3 గంటల అనంతరం పై ప్రకటన వెలువడింది.

తిరిగి కొత్తగా పార్టీ ఏర్పాటు చేస్తున్నట్టయితే ప్రధాని గోపాల్ ప్రకటించిన ముగురు మాజీ పార్లమెంటు సభ్యులలో అహ్మద్ రజా కస్తూరి, హమీద్ యామిన్, ఏదా హసన్‌లు వున్నారు.

ఈ కొత్తపార్టీ "పాకిస్తాన్ అవామీ జమ్హూరీపార్టీ (పాకిస్తాన్ పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ)గా పిలవ బడుతుందని వారు పేర్కొన్నారు.

అంతకుముందు లాహోర్ విమాన క్రయంలో పత్రికా విలేకరులు భుట్టోను కలుసుకుని "మీ పార్టీ జాతీయ అసెంబ్లీ సభ్యులు కొందరు మీకు వ్యతిరేకంగా తిరుగుబాటు జేస్తున్నారా ?" అని ప్రశ్నించారు.

కొందరు సభ్యులు తన పార్టీనుండి వైదొలగినా పార్టీ బలంగా, క్రమశిక్షణాయుతంగానే వుంటుందని భుట్టో తెలిపారు.

పాకిస్తాన్‌లో పోలీసులపై మహిళల తిరుగుబాటు

కరాచి, ఏప్రిల్ 9

నిన్న ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలను నిరోధించడానికై ప్రయత్నించిన పోలీసులపై ఆగ్రహావేశాలతో ఎదురు తిరిగిన మహిళల వారి యూనిఫారం బట్టలను ఒలిచివేశారు. ఒకరిని పిటిలో ముంచెత్తారుకూడా.

నిరస్త్రధైన ఒక పోలీసు రంగంనుండి పారిపోవడానికి యత్నించగా ప్రదర్శకులు చితక బాదినట్లు ప్రత్యక్షసాక్షులు తెలిపారు.

ఇళ్ళమంత, మెడపైనుండి పీళ్ళ సమ్మరిస్తూ మరొకరిని పిటిలో ముంచెత్తారు.

ప్రధాని భుట్టో రాజీనామాచేసి కొత్తగా ఎన్నికలు జరపాలని, రాజకీయ నిర్బంధితులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ12 వేల మందికిపైగా మహిళలు నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు.

30 వేలమంది పురుషులు ఈ మహిళల ప్రదర్శనకు ముందు నడిచారు ఈ ప్రదర్శనను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ఏమోపించగా మహిళలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు.

పాయాధలైన పైనిక దళాలు ప్రదర్శన నమీపంలో సంసిద్ధంగానే వున్నా జోక్యం చేసుకోలేదు

లీపురో, బక్కురో నగరంలో గస్తీ తిరిగుతున్న ఇరవై సైనిక దళాలు మరుపాకులతో సంసిద్ధంగానే వున్నాయి.

కరాచీలో కొన్ని పాంతాలలో నిషేధాజ్ఞలు ఉల్లంఘించి జరిపిన ప్రదర్శనలను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

సింధ్ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో పోలీసులు 100 మందికి పైగా అరెస్టు చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపినట్లు వాయిస్ ఆఫ్ కశ్మీర్ కథనం.

మహారాష్ట్ర నాయకత్వ సమస్యపై ప్రధాన దశ చర్చలు పూర్తి

బొంబాయి, ఏప్రిల్ 9

మహారాష్ట్ర నాయకత్వం విషయమై కాంగ్రెస్ లెజిస్లేచర్లతో మొదటిదశ చర్చలు ముగిసినట్లు కాంగ్రెస్ ఉన్నతాధికారవర్గ ప్రతినిధి శ్రీ వి. సుబ్రహ్మణ్యం నేటి ఉదయం తెలిపారు.

రాష్ట్ర అసెంబ్లీలో వున్న 282 మంది సభ్యులలో 10 లేక 11 మంది మినహా తక్కిన వారంతా ఢిల్లీనుని స్వేచ్ఛగా, నిర్భయంగా ఎటువంటి వత్తిడులు లేకుండా తమ అభిప్రాయాలను తెలిపినట్లు చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ యస్. బి. చవాన్, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, వి. సి. పి అధ్యక్షులు ఎన్. సి. తిర్కే-శ్రీ నవంత దాదాపాటిల్‌లు ఆయనతో కలిసి మాట్లాడి ముఖ్యమంత్రి పదవికి తమ కోర్కెను తెలిపారు.

కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశానికి గంట ముందుగా వారు సమావేశమయ్యారు. శ్రీ సుబ్రహ్మణ్యం వారి చర్చల్లో పాల్గొన్నారు.

రాష్ట్రప్రభుత్వాలకూలదోసే జనతాపార్టీ వైఖరి

—రాజ్యసభలో శ్రీ వి. బి. రాజు విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

జనతాయేతర ప్రభుత్వాలు కూలిపోయినవి కాబట్టి జనతాపార్టీ పూనుకున్నదని నేడు రాజ్యసభలో కాంగ్రెసు సభ్యులు శ్రీ వి. బి. రాజు ఆరోపించారు.

గుజరాత్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ రాజీనామాను ప్రస్తావిస్తూ జనతాపార్టీ అనుసరించిన ప్రజాతంత్ర వ్యతిరేక పద్ధతుల వల్లనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోయిందన్నారు.

జనతాపార్టీ పీఠాయింపులను ప్రోత్సహిస్తున్నదనీ, దానివి విరిపి వేయాలని ఆయన అన్నారు.

శ్రీ రాజు ఆరోపణలు నిరాధారం, అబద్ధమని జనతాపార్టీకి చెందిన రామ్‌లాల్ వరీఖ్ అన్నారు.

మెజారిటీని కోల్పోయిన కాంగ్రెస్ గొడవచేయడంవల్లనా లాభాకరిక స్పీకర్ సభను నిరవధికంగా వాయిదా వేశారన్నారు.

శ్రీ హేంబారువా మృతి

గౌహతి ఏప్రిల్ 9

ప్రముఖ పార్లమెంటేరియన్, సాహితీవేత్త, జర్నలిస్టు శ్రీ హేం బారువా ఎంతో కాలంగా అస్వస్థతతో బాధపడుతూ నేటి ఉదయం యిక్కడ మరణించారు.

ఆయన వయస్సు 62 సంవత్సరాలు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు వున్నారు.

నందరాడి నజానీకం అయిన ఇంటిపేర్ల పేరి ఆయన మృతికి శ్రద్ధాంజలి ఘటించారు.

ఆయన భౌతికకాయానికి రేపు యిక్కడ అంత్య క్రియలు జరుపుతారు.

బారువా 14 సంవత్సరాలపాటు అస్సాం నుండి లోక్‌సభలో ఏ యస్. పీ. పక్షంనుండి పనిచేశారు. ఆయన అస్సాం సాహిత్యసభ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

గౌహతి, ఇంగ్లీషు దినపత్రికలతో సహా కొన్ని వార్తాపత్రికలకు సంపాదకత్వం కూడా నిర్వహించారు.

శ్రీ శంకరంబాడి సుందరాచారి మృతి

తిరుపతి, ఏప్రిల్ 9

"మా తెలుగు తల్లికి మల్లెపూదండ" సుప్రసిద్ధ గేయ రచయిత, కవి శ్రీ శంకరంబాడి సుందరాచారి నిన్న రాత్రి యిక్కడ మరణించారు. ఆయన వయస్సు 65 సంవత్సరాలు.

రెండేండ్ల క్రితం జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా తెలుగుజాతీయ గేయమైన పై కృతి ఎంతగానో సన్మానం పొందారు.

కేంద్ర గూఢచారి సంస్థల విధాన పునర్వ్యవస్థీకరణ ?

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

కేంద్ర గూఢచారి సంస్థల విధానాన్ని ఉన్నత స్థాయిలో పునర్వ్యవస్థీకరించాలని కేంద్ర ప్రభుత్వం తలపెడుతున్నట్లు తెలుస్తోంది.

వాటిలో పనానంగా పరిశోధన, విశ్లేషణ విభాగం (ఆర్ ఎ డబ్ల్యు) సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సి బి ఐ) కూడాచారి శాఖ (ఐ బి), సెన్సు ఇంటలిజెన్స్, మిలటరి ఇంటలిజెన్స్ శాఖలు వున్నాయి

సర్వత్రా గత కొద్ది సంవత్సరాలలో, ప్రత్యేకించి అత్యవసర పరిస్థితి కాలంలో, ఈ సంస్థలన్నీ మాజీ ప్రధాని ఎకచ్ఛత్రాధిపత్యం క్రింద తమ కార్యకలాపాలు సాగించాయి.

ఆర్. ఎ. డబ్ల్యు. సంస్థ విదేశాలలో మాత్రమే గూఢచారి కార్యకలాపాలకు పూర్తి కేంద్రంగా వుండేది. అయితే, అమెరికా, జపాన్‌ల నుండి కొనుగోలు చేసిన అత్యంత అధునాతనమైన కొన్ని పరికరాల సహాయంతో ఆర్. ఎ డబ్ల్యు ఐ. బి. సంస్థల పౌరులు, ప్రయివేటు స్వేచ్ఛలలో జోక్యం చేసుకుంటూ తోడ్పడుతుంది.

న్నాయని గతంలో కొందరు ప్రతిపక్షసభ్యులు విమర్శలు చేశారు.

ఇటువంటి అక్రమ పద్ధతులకు పాల్పడటాన్ని అంతంచేసి ఆయా మంత్రిత్వ శాఖల క్రింద ప్రతి సంస్థ తన సొంత రంగంలో నిర్వహణ కొనసాగించేట్లు చూడాలని నూతన ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

సి.బి.ఐ. ఐబి. లు హోం మంత్రిత్వ శాఖ క్రింద వున్నాయి కాగా ఆర్ ఎ డబ్ల్యు. రెవిన్యూ, ఇంటిలిజెన్సు సంస్థలు ప్రధాని ఆధ్వర్యంలో వుండటం మామూలయింది. కొత్త ప్రభుత్వం దీనిని ఎలాగూహించిస్తుందో తెలియదు. రెవిన్యూ ఇంటిలిజెన్సీ సంస్థ ఆర్థిక మంత్రిత్వశాఖలో ఒక శక్తివంతమైన సంస్థ. ఇది ఇతర విషయాలతోపాటు గుప్త సంపద, రహస్య విదేశీ మారక కార్యకలాపాలు, బ్లాక్ మార్కెట్ ధనవంతులు, తప్పుడు అకౌంట్ల పుస్తకాలు తనిఖీలను ఐయుడికిలాగి వెల్లడించడంలో తోడ్పడుతుంది.

అత్యవసర సరకుల కొరత సృష్టిదార్లపై నిర్దిష్ట చర్యలు

రాజ్యసభకు ప్రభుత్వ హామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

అత్యవసర సరుకుల కొరతను సృష్టించాలని ప్రయత్నించే సాంఘిక వ్యతిరేక శక్తులపట్ల ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వం నేడు రాజ్యసభకు హామీ యిచ్చింది.

ఢిల్లీలో సిమెంటు కొరతను ప్రస్తావించిన శ్రీ ఎస్. పి షాహి [కా] కి పౌర సరఫరాల, వాణిజ్య సహకారశాఖ మంత్రి శ్రీ మోహన్‌ధారియా ఈ హామీ యిచ్చారు.

మార్కెట్‌లో సిమెంటు కొరత తీవ్రతను ప్రభుత్వం గుర్తించింది. తమిళనాడులో సిమెంటు ఫ్యాక్టరీలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించినట్లు తెలిపారు.

డిప్యూటీ చైర్మన్ శ్రీ రామనివాస్‌మిర్దా మాట్లాడుతూ ఈ విషయమై వీలయితే ఒక ప్రకటన చేయవలసిందిగా మంత్రిని కోరారు.

కాంగ్రెస్ నుండి జనతాపార్టీ వైపు మళ్లుతున్న గుప్తధనాధిపతులు

హైద్రాబాదులో శ్రీ సంజీవరెడ్డి పత్రికా గోష్ఠి

హైద్రాబాదు, ఏప్రిల్ 9

గుప్తధనంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు, శ్రీ సంజయ్ గాంధీ ముందు లొంగిపోయిన వారే యిప్పుడు జనతాపార్టీవైపు వస్తున్నట్లు కనిపిస్తున్నదని, దీనివి తమమతిలేకరాదని, గుప్తధనం గలవారిని జనతాపార్టీ ప్రభుత్వం నుండి దూరంగా వుంచాలని నేడు యిక్కడ పత్రికల వారితో లోక్‌సభ స్పీకర్ శ్రీ ఎన్. సంజీవరెడ్డి అన్నారు.

గుప్తధనం పెరుగుదలను అరికట్టేందుకు ఒక విధాన సమస్యగా కనిపించే లోపల ఒకటి లేదా రెండు ఇతరాలోచ్య సంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని అన్నారు.

దాన్నుంచి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శాసనసభల గడువును తగ్గించే బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టలేదని ఆయన స్పష్టపరిచారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్, యింకా ఆది గత ఎన్నికల్లో [illegible] రాష్ట్రాలలో కూడా ఎన్నికలు జరపాలని కోరుతున్నవారి అభిప్రాయాలను గౌరవించేందుకు ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిబింబించిన నట్లుగానే అసెంబ్లీల్లో కూడా ప్రజల అభిప్రాయాలు ప్రతిబింబించేందుకు శాసనసభల ఎన్నికలు జరగాలని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఎన్నికలను కోరుతున్నారని శ్రీ రెడ్డి అన్నారు.

ప్రభుత్వాలను కూల్చడంలో జనతాపార్టీకి ఆసక్తి లేదన్నారు.

అసెంబ్లీ ఎన్నికలకు ముందుగా రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వాలు రాజీనామాలు చేయడంలో తాను ఏకీభవించలేదని, ఇది ఏ ప్రజాస్వామ్య సంప్రదాయ ఆదర్శాలలో లేదని అన్నారు.

"కాంగ్రెస్ అధి [illegible] గత ఎన్నికల్లో [illegible] పెట్టుకోలేయిందో మీరు స్వయంగా చూచారు కదా, ప్రజల ఆగ్రహం ముందు ఎవరూ నిలువలేరు" అని శ్రీ రెడ్డి అన్నారు.

రాష్ట్రపతి పదవి

జనతాపార్టీ కాంగ్రెస్ యితర ప్రతిపక్ష పార్టీల మధ్య రాష్ట్రపతి అభ్యర్థిత్వంపై ఒక అవగాహన కుదరగలదని ఆశాభావాన్ని శ్రీ రెడ్డి వ్యక్తం చేశారు

అమోదయోగ్యమైన అభ్యర్థిని కలిగి వుండటం అందరికీ మంచిదనని ఆయన అన్నారు.

మీడియా పైన పోటీ చేయడమనుకున్నారా అని ప్రశ్నించగా, "నేను రంగంలో లేను [illegible] ఈ విషయం చెప్పటం [illegible] ఎ గావున్నాననీ మరి [illegible] తలదూర్చదలచుకోలేదని [illegible].

జనతాపార్టీకి మార్క్సిస్టుపార్టి అడ్డాటు

శ్రీ నంబూద్రిపాద్ వివరణ

త్రిచూర్, ఏప్రిల్ 9

కేంద్రంలోని జనతాపార్టీ ప్రభుత్వానికి తన పార్టీ నిర్వర్యంగా మద్దతు యిస్తోందే కాని మార్క్సిస్టు నాయకుడు శ్రీ ఇ. యం. యస్. నంబూద్రిపాద్ పేర్కొన్నారు అయితే అది చేసే అన్ని మంచి కార్యక్రమాలకు తోడ్పాటు యివ్వడం జరుగుతుందని ఆయన తెల్పారు.

గత రాత్రి యిక్కడ జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ, జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం పౌర హక్కులు, పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యానికి కార్యకలాపాలు స్వేచ్ఛను పునరుద్ధరించడం వల్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు

కేరళలో అధికారం హస్తగతం చేసుకోవడంలో ప్రతిపక్షాలు వైఫల్యం చెందినప్పటికీ గత 30 సంవత్సరాలుగా కేంద్రములో అధికారంపై గుత్తాధిపత్యం నెలకొల్పుతున్న కాంగ్రెసును దింపగలిగాయం సాధించాయని దీనితో పోల్చినట్లయితే అది చాలా చిన్న విషయమని ఆయన పేర్కొన్నారు.

ఆగ్నేయాసియాలో జాతీయ విముక్తి క్రమం నిలుపుదలకు సామ్రాజ్యవాదుల కుట్రలు

—అలీన బ్యూరోలో లావోస్ ప్రతినిధి హెచ్చరిక

న్యూఢిల్లీ ఏప్రిల్ 9

ఇక్కడ జరుగుతున్న అలీనదేశాల సమన్వయ బ్యూరో విదేశాంగ మంత్రుల సమావేశం నేడు మూడవరోజు న్యాయమైన పరిష్కారం సాధించాలన్న ప్రధాన తీర్మానాలు ప్రస్తావించబడ్డాయి.

ఆగ్నేయాసియాలో జాతీయ విముక్తి క్రమాన్ని నిలుపు చేయడానికి పైనికకూటములను ప్రోత్సహించడానికి అగ్నేయాసియా సామ్రాజ్యవాదులు తిరిగి అభివృద్ధి పరోధకులు అడ్డుకోవడానికి తమ సామ్రాజ్యవాదులకు ప్రజలు తమ తీర్పు వినిపించిన తమ ఎన్నికల తీర్పులో వ్యక్తం చేశారని జాతీయసమితి అభిప్రాయపడింది నిర్బంధ కుటుంబనియంత్రణ, పేదల విద్యార్థుల గృహాలను కూలగొట్టడానికి జరిపిన అత్యాచారాలకు ప్రజల తీవ్ర అసమ్మతిని తెలిపారని జాతీయ సమితి పేర్కొన్నది.

అత్యవసర పరిస్థితి ప్రకటనను ఇంకా తక్షణం సర్దివేయనేవని, అయితే దాని వ్యతిరేక స్వభావం ముందుకు రాగానే అత్యవసర పరిస్థితిని ఎత్తివేయాలని కోరకపోవడం పార్టీ చేసిన తీవ్రమైన తప్పు అని జాతీయ సమితి అభిప్రాయ పడింది.

ఇటీవలి లోక్‌సభ ఎన్నికల ఫలితంగా దేశంలో "నూతన పరిస్థితి"ఆవిర్భవించిందని తీర్మానం పేర్కొన్నది.

ప్రజాతంత్ర విధానాలు సంస్థలనుండి శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వం వెనుకముందడం వక్రభాష్యాలు చేయడానికి వ్యతిరేకంగా పనులు పెద్దఎత్తున ఇచ్చిన తీర్పు మన్నవన్నట్లు"స్పందనం నాటుకువివున్న ప్రజాతంత్ర ఆకాంక్షలను" రుజువు చేస్తున్నదని తీర్మానం పేర్కొన్నది. అలాగే ఇది ఆర్థిక స్వావలంబన మౌలిక సామాజిక, ఆర్థిక సంస్కరణలు, నెక్యులరిజం, సామ్రాజ్యవాద వ్యతిరేకతలాంటి జాతి అంగీకరించిన ప్రగతిశీల విధానాలకు వ్యతిరేకమైన తీర్పు కాదని వెల్లడించింది.

ప్రస్తుతం కేంద్రంలోని జనతా ప్రభుత్వం మిశ్రమ ప్రభుత్వమని, ప్రగతిశీలమైన జాతీయ విధానాలను వ్యతిరేకించిన శక్తులు పై చేయిగా వున్నాయని జాతీయ సమితి అభిప్రాయ పడింది.

బెల్‌గ్రేడ్‌లో అలీన దేశాల విదేశాంగ మంత్రుల సభ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

కొలంబో మహాసభ అనంతరం అలీన దేశాల విదేశాంగ మంత్రుల ప్రత్యేక సమావేశం వచ్చే సంవత్సరం ఆగస్టు, సెప్టెంబరు మాసాల్లో జరుగుతుంది.

ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న అలీన దేశాల సమాయత్త బ్యూరోలో మహాసభ స్థలాన్ని నిర్ణయించారు. మొరాంకికి కూడా మహాసభ జరిపేందుకు ఆహ్వానించింది.

డి. ఎం.కె. కు రాజీనామా

మద్రాసు ఏప్రిల్ 9

డి యం కె నుండి తాను రాజీనామా చేసి అఖిలభారత అన్నా డి యం కె లో చేరినట్లు శాసనమండలిసభ్యుడు శ్రీ ఎరాంబరేశం నేడిక్కడ ప్రకటించారు

శ్రీ పాలనం 1968 నుండి తమిళనాడు శాసనమండలి సభ్యుడుగాను 1974 నుండి 1976 వరకు ప్రభుత్వ పథకాలు పూర్తి చేశారు.

జనతాపార్టీ జాతీయ సదస్సు వాయిదా

పీలూమోడి సూచన

న్యూఢిల్లీ ఏప్రిల్ 9

జనతా రాజకీయ పార్టీల ప్రస్తుత సభ్యత్వం ప్రాతిపదికగా మే 1 వ తేదీన మొదటి జాతీయ కన్వెన్షన్‌ను జరిపాలన్న నిర్ణయంవల్ల జనతాపార్టీ నాయకులు పీలూమోడి అభ్యంతరం తెలిపారు

ప్రధానమంత్రి, జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ మొరార్జీ దేశాయ్‌కు ఒక లేఖ రాస్తూ దేశంలో నిస్తబ్ధతగా సభ్యత్వ చేరింపు పుష్కలం పూర్తయిన తర్వాత ఆరు నెలలకు జాతీయ సదస్సు జరపాలని ఆయన సూచించారు.

పార్లమెంటులో నిన్నటి సభ్యులచేత జనతాపార్టీ మారిన కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని ఆయన కోరారు.

సమావేశం వాయిదా

న్యూఢిల్లీ ఏప్రిల్ 9

ఇక్కడ జరుగుతున్న అలీన దేశాల విదేశాంగ మంత్రుల సమాయత్త బ్యూరో సమావేశం బుధవారం ఉదయం 9 30 గంటలకు వాయిదా పడింది

సరకుల పెరుగుదల పరిశీలన

వినియోగ వస్తువుల ధరల పెరుగుదలను సరిచేయండి ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవేందుకు కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం బుధవారం సమావేశం కానున్నట్లు జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామన్ నిన్న యిక్కడ చెప్పారు.

విశాలాంధ్ర

1977 ఏప్రిల్ 10 ఆదివారం

గుజరాత్ మంత్రివర్గం రాజీనామా

గుజరాత్‌లో శ్రీ మాధవ్ సింగ్ సోలాంకీ నాయకత్వాన గత డిసెంబరులో ఏర్పడిన కాంగ్రెసుపార్టీ మంత్రివర్గం శుక్రవారంనాడు రాజీనామా చేసింది. పార్టీ ఫిరాయింపులవల్ల ప్రస్తుతం 172 మంది సభ్యులున్న రాష్ట్ర శాసనసభలో కాంగ్రెసుపార్టీ బలం 76 కి తగ్గిపోయి మైనారిటీలో పడటంతో శ్రీ సోలా కీకి మరో ప్రత్యామ్నాయంలేదు. శాసనసభలో తాజాగా 96 మంది మెజార్టీ- తోడ్పాటు వుందని ప్రకటించిన జనతా ఫ్రంట్ నాయకులు శ్రీ బాబూభాయ్‌పటేల్‌ను మంత్రి వర్గం ఏర్పాటు చేయవలసిందిగా గవర్నర్ ఆహ్వానించారు. 1975 జూన్‌లో జరిగిన ఎన్నికల తర్వాత ఏర్పడిన జనతాఫ్రంట్ ప్రభుత్వనాయకులుగా పనిచేసిన శ్రీ పటేల్ ఆధ్వర్యాన రెండోసారి రేపు రాష్ట్రంలో జనతా ఫ్రంట్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేయనుంది.

అవకాశవాద రాజకీయాలకు, అంతులేనిపార్టీ ఫిరాయింపులకు, ఫలితంగా ఏర్పడిన అస్థిరత్వ పరిస్థితులకు గుజరాత్ రాష్ట్రం గత ఐదారేండ్లుగా నిలయం కావడం దురదృష్టకరం 1972 ఎన్నికలలో శ్రీ ఘన్‌శ్యాందాస్ ఓఝూ నాయకత్వాన ఏర్పడిన మొదటి కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ అంతర్గత సంక్షోభాలతో కూలిపోయి శ్రీ చిమన్‌భాయ్ పటేల్ ముఖ్యమంత్రి కావడం జరిగింది. హాస్టల్ మెస్ బిల్లుల పెంపు, అవినీతి ఆరోపణలపై ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులు నిర్వహించిన పోరాటం ఫలితంగా అది పడిపోయింది నవనిర్మాణ్ సమితి ఆధ్వర్యాన జరిగిన ఆందోళనవల్ల ఉత్పన్నమైన అప్పటి పరిస్థితులదృష్ట్యా రాష్ట్రపతిపాలన విధించి శాసనసభను సస్పెన్షన్‌లోకొంత కాలంపాటుఉంచటం జరిగింది. శాసనసభను రద్దుచేసి తిరిగి కొత్తగా ఎన్నికలు జరిపించాలని కోరుతూ యిప్పటి ప్రధాని శ్రీ మొరార్జీదేశాయి నిరాహారదీక్ష పూనడం దరిమిలా కేంద్రప్రభుత్వం1975జూన్‌లో ఎన్నికలనిర్వహణకై ఆదేశించింది.

ఈ ఎన్నికల నాటికి రాష్ట్రంలో రాజకీయపరిస్థితి మరింత గందరగోళంగా తయారైంది. సిండికేట్ జనసంఘ్, బి. యల్. డి., సోషలిస్టు స్వతంత్రపార్టీలు కలసి జనతాఫ్రంట్‌గా ఏర్పడి పోటీ చేశాయి. కాగా శ్రీ చిమన్‌భాయ్‌పటేల్ కిసాన్ మజ్దూర్ లోక్‌పక్ష పేరిట కొత్తపార్టీని స్థాపించి జనతాఫ్రంట్‌తో సర్దుబాట్లు కుదరక కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా విడిగా పోటీ చేశాడు. ఈ ఎన్నికలలో 182 మంది సభ్యులుగల శాసనసభలో జనతా ఫ్రంట్‌కు 87, కాంగ్రెసుకు 75. కె. యం. యల్ పి, కి 13 సీట్లు వచ్చాయి. కె యం యల్. పి. మరికొందరి ఇండిపెండెంట్ల తోడ్పాటుతో జనతాఫ్రంటు ప్రభుత్వం ఏర్పడింది. అనంతర కాలంలో దేశంలోనూ రాష్ట్రంలోనూ మరికొన్ని పరిణామాలు జరిగాయి రాష్ట్ర సిండికేటు నాయకులు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్ కాంగ్రెసులో ప్రవేశించాడు ఈ కాలంలో జరిగిన పంచాయతీ ఎన్నికలలో జనతాఫ్రంటు తన ఆధిక్యతను నిలబెట్టుకోలేక పోయింది. దానికితోడు కె. యం. యల్. పి. మంత్రివర్గానికి తోడ్పాటు ఉపసంహరించుకుంది. 1976 మార్చి బడ్జెటు సమావేశంలో జనతాఫ్రంటు ప్రభుత్వం శాసనసభలో ఆహారశాఖ పద్దులపై ఓడిపోయింది ఫలితంగా ఎనిమిది నెలలకు పైగా అధికారంలో వున్న శ్రీ బాబూభాయ్ పటేల్ మంత్రివర్గం వైదొలగి రాష్ట్రపతి పాలన విధించబడింది

జనతా ఫ్రంట్ టికెట్ పైనా, కె. యం. యల్. పి టికెట్ పైనా గెలిచిన శాసనసభ్యులు కాంగ్రెసులో పెద్దఎత్తున ప్రవేశించడం ప్రారంభమయింది వారి చేరికతో మెజారిటిని సంపాదించిన కాంగ్రెసుపార్టీని గత డిసెంబరులో ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిందిగా గవర్నర్ ఆహ్వానించారు సుమారు ఎనిమిది నెలల రాష్ట్రపతి పాలన అనంతరం కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ మాధవ్ సింగ్ సోలాంకీ ముఖ్యమంత్రిగా ప్రాతినిధ్య ప్రభుత్వం ఏర్పడింది. ఈ ఏడాది జనవరిలో లోక్ సభ ఎన్నికలు ప్రకటింపబడ్డ నాటికున్న పరిస్థితి యిది. దరిమిలాతిరిగి గుజరాత్‌లో అనిశ్చిత పరిస్థితి ఏర్పడుతూ వచ్చింది. పార్టీ ఫిరాయింపులు జోరయాయి లోక్‌సభ ఎన్నికలకు ముందు శ్రీ ఓఝూ కాంగ్రెసు నుండి వైదొలగి ప్రజాస్వామ్య కాంగ్రెసులో చేరారు కేంద్ర డిప్యూటీ మంత్రి శ్రీ ప్రభుదాస్ పటేల్, రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి సుమిత్రా కులకర్ణి కాంగ్రెసుకు రాజీనామా యిచ్చారు. శ్రీ చిమన్ భాయ్‌పటేల్ కాంగ్రుసుకు ప్రచారం చేశాడు ఏతా వాతా పార్టీ ఫిరాయింపుల వల్ల కలిసిన వాపుబలమనుకున్న రాష్ట్ర కాంగ్రెసులో ముఠాతగాదాలు పెచ్చరిల్లాయి. లోక్ సభ ఎన్నికల్లో వీటి ప్రభావం వ్యక్తమైంది రాష్ట్రంలోని 26 లోక్ సభ స్థానాలకు కాంగ్రెసు పదింటిని మాత్రమే గెలుచుకోగలిగింది.

లోక్ సభ ఎన్నికల అనంతరం కేంద్రంలో శ్రీ మొరార్జీ ప్రధానిగా జనతాపార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దాని ప్రభావం సహజంగానే గుజరాత్‌పై వుంటుంది. "ఆయారామ్ గయారాం"ల నాటకం తిరిగి ప్రారంభం; కాంగ్రెసుపార్టీ శాసన సభలో మైనారిటీకి పడిపోవటం. పార్టీ ఫిరాయింపుల ఫలితంగా పెరిగిన సంఖ్యా బలంతో జనతా ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పాటు వగైరా పరిణామాలన్ని అనుకున్నట్లుగా జరుగుతున్నవే. పార్టీ ఫిరాయింపుల విషయమే యిందులో ఏ పక్షానికీ అంతిగా పటిపు లేదని గుజరాత్ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి అసలు పార్టీ ఫిరాయింపు బారతో గతంలో కాంగ్రెసుప్రభుత్వం ఏర్పాటు చేయడమే మొదట తిప్పు కాగా అదే పద్ధతిన తిరిగి కేంద్రం జనతాఫ్రంట్ ప్రభుత్వం ఏర్పాటు కావడం రెండో తిప్పు "రో మా-దొంగే"గా వున్న ఈపరిణితుల్లో నష్టపోయేది గుజరాత్ ప్రజల ప్రయోజనాలు. రాష్ట్ర అభివృద్ధి లన్నది పక్కాటే నిర్వివాదాంశం.

సంఘవ్యతిరేక శక్తులపై కఠినచర్యలు: కేంద్ర మంత్రి శ్రీ ధారియా హెచ్చరిక

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, ఏప్రిల్ 8

సంఘ వ్యతిరేకశక్తుల విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని కేంద్ర పౌర సరఫరాల, వాణిజ్య శాఖా మంత్రి శ్రీ మోహన్ ధారియా నెదిక్కడవత్రికా గోష్ఠిలో చెప్పారు.

నిజాయితీగా వ్యవహరించేవారికి భద్రత కలిగించడం, తద్విరుద్ధంగా ప్రవర్తిస్తే దండించడం జనతాపార్టీ ప్రభుత్వ విధానమని ఆయన అన్నారు. దరఖాస్తు అదుపులో పెట్టాలంటే అందుకు దీర్ఘకాలిక ప్రణాళిక అవసరమని శ్రీ ధారియా అన్నారు. దేశ అవసరాల ప్రాతిపదికగా ఉత్పత్తి విధానం, వంపిణీకితగుయంత్రాంగం రూపొందించాలి. ఇందుకు మొత్తం ప్రణాళికా స్వరూపం మార్చాలని ఆయన సూచన ప్రాయంగా అన్నాడు. అయితే రాజ్యసభ ప్రస్తుతం సమావేశంలో వున్నందున విధానాలకుసంబంధించిన అంశాలు చెప్పలేనని ఆయన అన్నాడు. తానింకా తన స్వంత నియోజక వర్గానికి కూడా వెళ్ళ లేదని, యిదే తన మొదటి పర్యటనని ఆయన చెప్పాడు.

కంట్రోలు అవసరంలేకుండానే వినియోగ దార్లకు, ఉత్పత్తి దార్లకు సంతృప్తి కలిగించగలిగితే మంచిదని తాను భావిస్తానని శ్రీ ధారియా అన్నాడు.

కాంగ్రెసు తెచ్చిన ఎమర్జెన్సీ, 42 వ రాజ్యాంగ సవరణను మొత్తంగా దేశ ప్రజలు తిరస్కరించినదృష్ట్యా రాష్ట్రాలలో కాంగ్రెసు ముఖ్యమంత్రులు రాజీనామాచేసి ఎన్నికలకు నిలబడటం నైతికంగా వారి ధర్మమని శ్రీ ధారియా అన్నాడు. దక్షిణాది రాష్ట్రాలకు కూడా యిది వర్తిస్తుందని అన్నారు. అలాకాక వారు కొనసాగితే అది నీతిబాహ్యమైన విషయమవుతుంది. అయితే సాంకేతికంగా, రాజ్యాంగపరంగా కాంగ్రెస్ పభుత్వాలు రాష్ట్రాలలో వున్నంతవరకు కూడా వీటికి పూర్తిగా సహకరించడం తమ ప్రభుత్వ విధానమని, రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చివేయడం తమ ఉద్దేశ్యం ఎంత మాత్రం కాదని ఆయన అన్నాడు. రేపు రాష్ట్రాలకు జరిగే ఎన్నికల్లో కాంగ్రెసు గెలిస్తే కేంద్ర ప్రభుత్వం రాజీనామా చేయాలని మీరు భావిస్తున్నారా? అని ఒక విలేకరి ప్రశ్నించగా అది వేరే విషయమని దానికి దీనికిలంకెపెట్టకూడదని శ్రీ ధారియా అన్నాడు

ఎమర్జెన్సీ యితర ప్రత్యేక విషయాలు ఇందులో ఇమిడి వున్నందున రాష్ట్రాలలో కాంగ్రెసు ముఖ్యమంత్రులు రాజీనామాచేయాలన్నది తమ వుద్దేశ్యమని అన్నారు.

కోళ్ళ పెంపకానికి సహాయం

కోళ్ళు, గ్రుడ్లు, కోడిమాంసం ఎగుమతులను, కోళ్ళ పెంపకం పరిశ్రమను అభివృద్ధి చేయడానికి కేంద్రం పారస్పరిక సహాయాన్ని అందించగలదని శ్రీ ధారియా హామీ యిచ్చాడు.

రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి మండలి, ఆంధ్రప్రదేశ్ కోళ్ళ పరిశ్రమదారుల సమాఖ్య సభ్యులను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ జనతా పార్టీ ఎన్నికల ప్రణాళికలో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ప్రాతిపదిక పరిశ్రమలను అభివృద్ధి చేయడం ఒక అంశమని తెలిపాడు.

గ్రామీణ ప్రజల కొనుగోలు శక్తిని పెంచడానికి అదనపు సదుపాయాలు కల్పించాలి, ఈ ప్రాంతాలకు అదనపు ఆదాయాలను సమకూర్చడానికి కోళ్ళ పరిశ్రమ ప్రధానపాత్ర నిర్వహిస్తుందని, ఇది వ్యవసాయాధార పరిశ్రమల్లో ఒకటని ఆయన తెల్పాడు.

ప్రస్తుతం కోళ్ళ ఆహారం మందులకు వున్న అధిక ధరల విషయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తుందని శ్రీ ధారియా తెల్పాడు.

అంతకుముందు ఆంధ్రప్రదేశ్ కోళ్ళపరిశ్రమ దారుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ. కె. రామచంద్రారెడ్డి స్వాగతంచెబుతూ ఆంధ్రప్రదేశ్ 24 లక్షల కోళ్ల 10 లక్షల గ్రుడ్లను ప్రతి రోజు ఉత్పత్తి చేస్తున్నాయని, ఇందులో 6 లక్షలు దేశంలోని ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయబడుతున్నాయని తెల్పారు.

అయితే కోళ్ళ పరిశ్రమ దారులకు గిట్టుబాటు ధర అరికట్టడంలేదని. ఎగుమతులు ప్రత్యేకించి వచ్చామనియా దేశాలకు ఎక్కువగా జరిగేటట్లు చూడాలని ఆయన కోరారు.

సూనె కొరతపై కేంద్రమంత్రి ధారియా, ముఖ్యమంత్రి చర్చలు

హైదరాబాద్, ఏప్రిల్ 8

వంటనూనెల కొరత, విత్యావసర వస్తువుల ధరలపై కంట్రోలర్‌తో పాటు వివిధ సమస్యలపై ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ కేంద్ర సివిల్ సప్లయి మంత్రి శ్రీ మోహన్ ధారియాతో చర్చించారు.

ఈ చర్చలలో నేతన్న శాఖ మంత్రి శ్రీ కేశవులు, సహకార శాఖమంత్రి శ్రీ జక్కిన సుబ్బారావు. ముఖ్యమంత్రి కార్యదర్శి శ్రీ కృష్ణస్వామిరావు, సాహెబ్, సివిల్ సప్లయిల కమిషనర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం, వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ వి. ప్రతాప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొరతవల్లనే రాష్ట్రంలో వంట నూనెల ధరలు పెరిగిపోయాయని కేంద్ర మంత్రికి తెలుపుతేశానని చర్చల అనంతరం ముఖ్యమంత్రి విలేకరులతో అన్నారు. అలాగే నూలు, ధాన్యం, గోడుమల ధరలు వున్నాయని ముఖ్య మంత్రి చెప్పారు.

రాష్ట్ర సివిల్ సప్లయిల కార్పొరేషన్‌కు తగినంత నూనె సరఫరా చేయటంద్వారా కొరత నివారణకు పూర్తి సహకారాన్ని అందిస్తేందుకు కేంద్ర మంత్రి అంగీకరించారని అన్నారు. చేనేత రంగానికి సరఫరా చేసే నూలు ధరతగ్గించే సమస్యను, ధాన్యం, గోధుమల ధరలపెంచే విషయాన్ని పరిశీలించడం జరుగుతుందన్నాడు.

వివిధ దేశాల ప్రతినిధులకు ఢిల్లీ ఆతిథ్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

అలీన దేశాల సమన్వయ బ్యూరో సభకు హాజరయ్యేందుకు విచ్చేసిన వివిధ మంత్రులు ప్రతినిధులకు ఢిల్లీలో ఈ రోజు ఘనమైన ఆతిథ్య మిచ్చారు. దారిత్మాత్మకమైన ఎర్రకోటకు చెందిన దివానే.ఇ.ఆమ్ వద్ద ఢిల్లీ పౌర మండలి ఈ ఆతిథ్యాన్ని ఏర్పాటు చేసింది.

ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించిన విదేశాంగ శాఖమంత్రి శ్రీవాజ్‌పాయ్ ప్రసంగిస్తూ, జనతా పార్టీ అధికారానికి వచ్చిన అనంతరం అలీన దేశాల సమన్వయ బ్యూరో సభకు హాజరైన వారికి స్వాగతం పలకడం తనకు గర్వకారణమని చెప్పాడు.

ఇటీవల భారత్‌లో ఎన్నికల వలితాలు ప్రసంచమంతటినీ ఆశ్చర్యంలో ముంచాయన్నాడు.

వివిధ్న దేశాల మధ్య సన్నిహిత సంబంధాలు నెలకొనడానికి ప్రభుత్వ స్థాయిల్లో సంబంధాలతోపాటు ప్రజల మధ్య కూడా స్నేహం అవసరమని శ్రీ వాజ్‌పాయ్ అన్నాడు. మంత్రి హిందీలోనే ప్రసంగించారు.

బ్యూరో ప్రతినిధివర్గం ప్రసంగం

అణ్వస్త్రకాల నయాలపవాద దోపిడీ మండిస్వేచ్ఛ,సమానత్వం పొందేందుకు వర్ధమాన దేశాల మధ్య సంఘీభావం, స్నేహం నెలకొల్పడానికి అలీన వుద్యమం వుద్దేశింపబడిందని బ్యూరో ప్రతినిధి బి యస్. పాలీ తెలియజేశారు కొలంబో మహాసభ అమోదించిన తీర్మానాలను అమలుచేయవలసిందిగా ఆయన నొక్కి చెప్పారు.

వైజీరియా ప్రతినిధి బ్రిగ్ జె ఎన్. గాదా ప్రసంగిస్తూ, తృతీయ ప్రపంచం నేడు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మాత్రమే కాదుంటా ఇక్కడకు వచ్చామన్నారు.

యుగోస్లావియా ప్రతినిధి లాజర్ మాక్‌నోయ్ ప్రసంగిస్తూ, భారత-యుగోస్లావియాల మధ్య నెలకొని వున్న అత్యంత స్నేహ సంబంధాలనుండి అలీన ఉద్యమం ఉద్భవించిందన్నారు.

బియాఫ్రాంప్రతినిధి మాట్లాడుతూ, అలీన వుద్యమం అత్యంత అవసరకరంగా వున్న దేశాలమధ్య సంఘీభావం, స్నేహం పటిష్ఠపరచడానికి మాత్రమే ఢిల్లి సభ ఉద్దేశింపబడిం దన్నాడు.

బియాఫ్రాంప్రతినిధి మాట్లాడుతూ, అలీన వుద్యమం అత్యంత అవసరకరంగా వున్న దేశాలమధ్య సంఘీభావం, స్నేహం పటిష్ఠపరచడానికి మాత్రమే ఢిల్లి సభ ఉద్దేశింపబడిం దన్నాడు.

శ్రీలంక ప్రతినిధి ఎస్ ఆర్ డి బండార్ నాయకే ప్రసంగిస్తూ, ప్రపంచంలోని పేద దేశాల కలయికే అలీన ఉద్యమం అనడంలో విస్తుపడేందుకు కారణం కనిపించ లేదని అన్నారు.

ముందుగా స్వాగతం పలికిన ఢిల్లీ పౌర మండలి చైర్మన్ శ్రీ కె. యల్. గుప్తా (ఎం. పి.) ప్రసంగిస్తూ, అలీన ఉద్యమం శాంతియుత సహజీవనానికి దారి తీస్తుందని, ఢిల్లి సభ విజయం సాధించగలదని చెప్పాడు.

పరిశీలనకు భారత్ సుముఖత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

వర్ధమానదేశాల మధ్య వివిధ రంగాలలో గరిష్ట పరస్పర సహకారానికిగల అవకాశాలను పరిశీలించేందుకు భారతదేశం తన సుముఖతను వ్యక్తం చేసినట్లుతెలుస్తున్నది.

వర్ధమాన దేశాల్లో పనిచేసు, పారిశ్రామిక శక్తి, సాంకేతిక శక్తి, మానవశక్తి, ఆర్థిక వనరులను సంబంధించిన పరస్పర సహకార విశిగల అవకాశాలను భారత్ పరిశీలిస్తుంది.

భారత ప్రతిపాదన ప్రస్తుతం అలీన బ్యూరోకు చెందిన ఆర్థిక కమిటీ ముందు వున్నది.

బ్యూరో భారత ప్రతిపాదనను ఆమోదించే అవకాశం వున్నట్లు తెలుస్తున్నది.

వచ్చే సమావేశంలో పరిశీలనకు వుంచడానికి గాను భారతదేశం కొన్ని పథకాలను కూడా సిద్ధం చేయవచ్చునని తెలుస్తున్నది.

మూడవ అభివృద్ధి దశకంలో వర్ధమాన దేశాల అభివృద్ధికి గల అవకాశాలను పరిశీలించడానికి బ్యూరో విప్పుణుల కమిటిని ఏర్పాటు చేయవచ్చు.

విదేశాంగ మంత్రి శ్రీ వాజ్‌పాయ్ నిన్న విదేశాంగ మంత్రుల సమావేశంలో ప్రసంగిస్తూ విప్పుణుల కమిటి విషయాన్ని ప్రతిపాదించారు.

1979 లో క్యూబా రాజధాని హవానాలో ఆరవ అలీన మహాసభ జరగనున్నది. నిర్దిష్ట రాజకీయ, ఆర్థిక మార్గదర్శక సూత్రాలను రూపొందించడంలో అరవ మహాసభకు వివిధ కమిటి సహకరిస్తుంది.

పారిస్‌లో జరిగిన అంతర్జాతీయ ఆర్థిక సహకార సమావేశం పై పల్యంసన్ల స్థాయి సమావేశంలో విదారం వ్యక్తం చేశారు.

బంగ్లా కృతజ్ఞతలు

బ్యాంకాక్‌లో గంగాజలాల విభాగం సమస్యపై ఏర్పాటు చేయవలసిన సమావేశానికి తాయ్ పంపిన అలీన దేశాలకు బంగ్లాదేశ్ ప్రతినిధి తన కృతజ్ఞతలు తెలిపాడు.

మెడికల్ ఉద్యోగులు ఆందోళనకు సన్నద్ధం

సమస్య పరిష్కారానికి

హైదరాబాద్, ఏప్రిల్ 8

ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ హైదరాబాద్ బ్రాంచి వీరవరి అమలుతి జనరల్‌బాడీ సమావేశం శ్రీమతి అమర్‌మేరీ అధ్యక్షతన జరిగింది. అధికార్లు పెడుతున్న బాధలకు వ్యతిరేకంగా ఈనెల 12 వ తేదీనుండి ఆందోళన సాగించాలని నిర్ణయించారు.

ఐదు రోజులు క్యాజువల్ శెలవు కోరిన వారికి 15 రోజులు సర్దుబాటు శెలవు పెట్టాలని వత్తిడి చేస్తున్నారు. అయితే వారికి సర్దుబాటు శెలవు లేనప్పటికి పై విధంగా వత్తిడి చెయ్యడం జరిగింది. వారం వారం యిచ్చే శెలవును కూడా అంగీకరించటం లేదు.

నిర్బంధ డిపాజిట్‌కు ఇంతవరకు వడ్డీ చెల్లించలేదు. కొన్ని కేసుల్లో ఇంక్రిమెంట్లు కూడా మంజూరు చెయ్యలేదు. ప్రమోషన్లు యిచ్చేటప్పుడు సీనియారిటీని వదిలి వేయటం జరిగింది.

1976 ఆగస్టు నుండి వేధిస్తున్న ఈ సమస్యలను సామరస్యంగా పరిష్కరించాలని కోరుతూ యూనియన్ ద్వారా ప్రతినిధి వర్గాలు కలుసు ఉంటున్నాయి.

అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా ఈ సమస్యలు పరిష్కరించిన ఇడలేదు.

ఉద్యోగులు అనుభవిస్తున్న బాధలను సామరస్య పూర్వకంగా పరిష్కరించి ఇడేందుకు అధికార్ల దృష్టి వాటివైపు మళ్ళేందుకుగాను యూనియన్ వాదు ప్రదర్శనలు జరపక తప్పలేదు.

గుడిసెల నివాసులకు తక్షణం పట్టాలు ఇవ్వాలని ప్రదర్శన

హైద్రాబాద్ నగర కమ్యూనిస్టుసమితి ఆధ్వర్యాన

హైదరాబాద్, ఏప్రిల్ 8

హైదరాబాద్, అమీర్‌పేట మండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిన్న నగర కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన ప్రదర్శన జరిగింది. ప్రదర్శనలో వందమందికి పైగా మహిళలు పాల్గొన్నారు. కొంతమంది బిడ్డలను వంకనెత్తుకుని ప్రదర్శనలో పాల్గొన్నారు. ప్రదర్శనకు నగర కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ వి. నాగేశ్వరావు, సనత్‌నగర్ శాఖ కార్యదర్శి శ్రీ టి త్రినివాసి, గిరినగర్ శాఖ సహాయ కార్యదర్శి శ్రీ వి. పాండయ్య, యస్ ఎస్ గూడ శాఖ కార్యదర్శి శ్రీ నరసింహారావులు నాయకత్వం వహించారు.

నగర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ అమరేశ్వర్ రావు ఆధ్వర్యాన ప్రతినిధివర్గం కలెక్టరును కలుసుకున్నారు. వారు కలెక్టర్‌కు సమర్పించిన మెమొరాండంలో సరూర్‌నగర్, యాకుత్‌పురగూడ, గిరినగర్, కొత్తపేటలలో గుడిసెల్లో నివసించే పేదలకు పట్టాలను ప్రత్యేక్షక్తి లేకుండా వెంటనే పట్టాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు అయితే సదరలో ఏ గుడిసెనీ, ఇల్లుకాని తొలగించబడదని, నీటి సరఫరా, విద్యుత్ సౌకర్యాలను వెంటనే కల్పించడంతో పాటు, పటాన్ చెర్లూపూర్ సర్వంట్ చేసే బెదిరింపులు వెంటనే నిలుపు చేయాలని కూడా వారు డిమాండ్ చేశారు.

తమ ముందున్న సమస్యలన్నింటిని పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటామని కలెక్టర్, డి. ఆర్. ఓ లు హామీ యిచ్చారు. (వి.వి.)

శాస్త్రజ్ఞులఅంత్యక్రియలు

హైదరాబాద్, ఏప్రిల్ 8

ప్రకాశంజిల్లా పొదిలి సమీపంలో గత బుధవారంనాడు జరిగిన విమానప్రమాదంలో మరణించిన అటమిక్ మినరల్ డివిజన్‌కు చెందిన అయిగురు శాస్త్రజ్ఞుల భౌతిక కాయాలకు నేటి మధ్యాహ్నంఇక్కడఅంత్యక్రియలు జరిగాయి.

అంతకు ముందు మృత దేహాలను మినరల్ డివిజన్ కార్యాలయం వద్ద వుంచారు.

మరణించినవారి కుటుంబాల సభ్యులు, అధికారులు మృత దేహాలపై పుష్పగుచ్ఛాలు వుంచారు. అంత్యక్రియలకు డివిజన్ సీనియర్ అధికార్లు హాజరయ్యారు.

బెంగుళూరులో

ఇదే విమాన ప్రమాదంలో మరణించిన అయిగురు నివ్వింది మృతదేహాలకు నేడు బెంగుళూరులో అంత్యక్రియలు జరిగాయి.

ఇద్దరిని చంపిన ఏనుగు

ఉసకమండలం, ఏప్రిల్ 8

ఇక్కడకు 20 కి. మీ. దూరంలోని ప్యాకరావద్ద ఒక అడవి ఏనుగు ఒక మహిళను, నాలుగు సంవత్సరాల బాలుని చంపివేసింది.

వమినంలోని బావిసుండి నీరు తెస్తుండగా ఏనుగు వారిని అటకాయించి పిల్లవాడిని చంపివేసిందని, గాయపడిన మహిళ ఆస్పత్రికి వెళుతుండగా మరణించిందని ఇక్కడకు అందిన సమాచారం తెలుపుతోంది.

వర్గ నాయకుడు ప్రొఫెసర్ హక్ కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

అలీన దేశాలు నిర్మాణాత్మక పాత్ర నిర్వర్తిస్తాయనడానికి ఇది నిదర్శనమని ఆయన ప్లీనరీ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు. అలీన దేశాల కుటుంబానికి చెందినందుకు తమ దేశ మెంతో గర్విస్తున్నదని ఆయన అన్నాడు.

విచ్ఛిన్నకర శక్తులకు అలవాలమైన నేటి ప్రపంచంలో అలీన ఉద్యమం వివిధ దేశాల మధ్య పరస్పర సహకారం పెరగడానికి తగిన ప్రాతిపదిక కల్పిస్తుందన్నారు.

ప్రపంచ శాంతి సుస్థిరతలకు, ధనిక పేద దేశాల మధ్య వ్యత్యాసాలు తగ్గించడం అత్యవసరం అన్నారు.

చర్చలు జయప్రదమైనట్లు ఉపాధ్యాయ ప్రతినిధుల ప్రకటన

హైదరాబాదు, ఏప్రిల్ 8

టీచర్ల డిమాండ్లపై జరిగిన సంప్రదింపులు దాదాపుకు జయప్రదమయ్యాయని గత రాత్రి ఇక్కడ సమావేశమైన ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయ శాసన మండలి సభ్యుల కార్యాచరణ కమిటీ ఏకగ్రీవంగా భావించింది.

ప్రభుత్వ టీచర్లతోపాటు సమంగా ప్రైవేట్ ఎయిడెడ్ పాఠశాల టీచర్ల కుకూడా హెడ్, అర్.ఎ, పి. ఎ ఇచ్చేందుకు ముఖ్య మంత్రి అంగీకరించారు. కజాకాల టీచర్లకు యు. జి. సి. అమలుచేసే విషయమై, ప్రస్తుత విజ్ఞప్తుల దృష్ట్యా ఈ అంశాన్ని పరిశీలించవలసిందిగా ప్రత్యేక కమిషనను కోరతానని, మహాసాంతంలోగా అది నిర్ణయం చేయగలదని ముఖ్య మంత్రి హామీ ఇచ్చాడు.

జూనియర్ లెక్చరర్‌లకు ఈ వేతనస్కేళ్ళ విస్తరణ యు. జి. సి. పరిధిలోకి రాదంటూ నిరాకరించడం జరిగింది.

26.6.76 కు ముందు నియమింపబడిన జూనియర్ లెక్చరర్‌ల సర్వీసులను పి. ఎస్. సి కి సిఫారసు చేయడంతో పాటుగానే డైరెక్టర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ క్రమబద్ధం చేస్తారని ముఖ్య మంత్రి చెప్పారు. తృతీయ తరగతిలో పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన జూనియర్ లెక్చరర్‌ల సర్వీసులు కొనసాగిస్తారనీ, వారిని క్రమబద్ధం చేస్తారనీ హామీఇచ్చారు.

ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కాలేజీలలో గ్రాంట్ ఇన్ ఎయిడ్‌కు అనుమతించిన ఉద్యోగాలలోని టీచర్లకు ఇంతవరకూ ఉన్న నెలజీతాల బకాయిలన్నీ చెల్లించేందుకు ఒప్పుకున్నాడు. టీచర్లు పూర్తి వేతనాలు పొందేందుకు వీలుగా ఇంతవరకూ రాబట్టిన ధనం తిరిగి ఇస్తామనీ తెలిపాడు.

యాజమాన్యం అవకతకలున్న సంస్థలన్నిటిలో టీచర్లకు నేడుగా వేతనాలు చెల్లించాలని ఉత్తర్వులీయగలనని హామీ ఇచ్చారు. సహాయంలేని పాఠశాలలపరిస్థితి అందించే విషయమై 1980 నాటికి అన్‌ఎయిడెడ్ విద్యాసంస్థలన్నిటికీ బడ్జెట్ కాలం పూర్తవుతుంది గనుక గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లో చేరుస్తామన్నాడు. ఈ చేర్పు దశలవారీ జరుగుతుంది. దుస్థితిలో ఉన్న సంస్థలను ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ముందుగా చేరుస్తాడు. మూడేళ్ళుగా ఉన్న బాకీలకు విద్యా సంస్థలకు ప్రత్యేక మినహాయింపుగా గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లో చేర్పగలమని తెలిపాడు.

1969 ఏప్రిల్ 1 వ తేదీకి ముందు పదవి విరమణ చేసిన ఉపాధ్యాయులకు నెలకు కనీసం రు. 45 ల పెన్షన్ యివ్వటానికి అంగీకరించబడింది.

1973 ఏప్రిల్ 1 నుండి వారికి ధన సహాయం యివ్వబడుతుంది.

1969 ఏప్రిల్ 1 తరువాత పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులకు 1977 ఏప్రిల్ 1 వ తేదీ నుండి లిబరైజుడు పెన్షన్ క్రింద ద్రవ్యసహాయం పొందుతారు. 1956 సంవత్సరం 1 వ తేదీకి ముందు చేర్చుకోబడిన ఉపాధ్యాయులకు 1956 సంవత్సరం 1 నుండి సంవత్సరానికి మూడు రోజులు ఎర్న్డ్ లీవ్ సౌకర్యం కల్పించబడుతుంది.

పదోన్నతులేగాక, స్థానిక వ్యవస్థలపాలన సంస్థలు ఉపాధ్యాయులకు వాడుకొనే ఎర్న్డ్ లీవుకు బదులుగా నగదు చెల్లించే సౌకర్యం కల్పించే విషయాన్ని పరిశీలించేందుకు ముఖ్యమంత్రి అంగీకరించాడు.

నెల్లూరు, రేడ్ పోస్టులలో గ్రాడ్యుయేట్ టీచర్లకు పునర్వ్యవస్థీకరించక ముందున్న వేతన స్కేళ్ళ ప్రకారం వైస్థాయిలో రు. 126 లో ప్రారంభించటానికి అనుమతించక పోవటంలోగల ఇబ్బందులను పర్యవసానంగా వేతన నిర్ణయంలో ఏర్పడిన ఇబ్బందులను పరిశీలించటానికి ముఖ్య మంత్రి సలహా మేరకు ఆర్థికశాఖ కార్యదర్శి అంగీకరించాడు.

తెలంగాణా వేతన స్కేళ్ళు రు. 42.54 లతో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు రు. 54.98 స్కేళ్ళకు ప్రమోట్ చేయటానికి సంబంధించి హెడ్. ఏ. న చేసిన నిర్ణయాన్ని అమలు చేయటానికి ముఖ్య మంత్రి అంగీకరించారు.

అయితే కేసును కోర్



అలీన దేశాల సమన్వయ బ్యూరో విదేశాంగ మంత్రుల మహాసభను ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ ఈనెల 7న న్యూఢిల్లీలో ప్రారంభించిన దృశ్యం. చిత్రంలో శ్రీ దేశాయ్‌తోపాటు విదేశాంగ మంత్రి శ్రీ వాజ్‌పాయ్, శ్రీలంక ప్రతినిధివర్గ నాయకుడు ఫెలిక్స్ బండారు నాయకేలను చూడవచ్చు.

లాటిన్ అమెరికా సమస్యలకు అధిక ప్రాధాన్యత:

అలీన బ్యూరో సమావేశంలో పెరూ ప్రతినిధి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 (తెలిపారు)

లాటిన్ అమెరికా సమస్యలకు అలీన ఉద్యమం అధికప్రాధాన్యత నివ్వాలని పెరూ కోరింది.

లాటిన్ అమెరికా దేశాలు అంకితమై వున్న వ్యవస్థాగత సంస్కరణలకు సంబంధించిన అంతర్గత కృషిమాన్ని ముందుకు తీసుకువెళ్ళేందుకు ఈ ప్రాంతంలో అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి ఇది దోహదంచేస్తుందని బ్యూరో సమావేశంలో వ్యవహరించిన పెరూ ప్రతినిధి పేర్కొన్నారు.

పెరూ విదేశాంగ మంత్రి ప్రసంగాన్ని ఆ దేశ ప్రతినిధి ఒకరు చదివారు. అలీన ఉద్యమ పటిష్టత ఐక్యత దిశలో కొలంబో శిఖరాగ్రసభ సాధించిన మహోన్నత ఒప్పందాలను ప్రశంసించింది. అలీన దేశాల ఆర్థిక, రాజకీయ ఎత్తుగడల రూపకల్పనకు ఇవి దోహదం చేయగలవని అన్నారు.

నిరాయుధీకరణకు తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత నిస్తున్నదని ఆయన కల్పించాలని ఆయన కోరాడు.

సిరియా ఉప ప్రధాని ఇరాక్ మంత్రి ప్రసంగం

ఇరాక్ విదేశాంగశాఖ స్టేట్ మంత్రి హమీద్ అల్వాన్ ప్రసంగిస్తూ, అలీన ఉద్యమ కార్యకలాపాలను సమన్వయం పరచేందుకు "పరిపాలనా యంత్రాంగాన్ని" ఏర్పరచాలన్న ప్రతిపాదనను పునరుద్ఘాటించాడు.

అలీన ఉద్యమ లక్ష్యాల రూపకల్పనలో వాస్తవిక దృక్పథాన్ని అనుసరించాలని కోరుతూ, కొలంబో శిఖరాగ్ర సభ తీర్మానాలలో అనేక అంశాలు, దాని రాజకీయ, ఆర్థిక ప్రకటనలు, కార్యాచరణ కార్యక్రమం అలీన ఉద్యమ ప్రయోజనాలను కాపాడే ఉన్నత భావాలను, స్వతంత్రమైన ఆకాంక్షలను ప్రతిబింబిస్తున్న విషయం వాస్తవమే.

అయితే వాటిలో కొన్నింటి అమలు అసాధ్యము, కొన్ని ఇతర తీర్మానాలు అంత ప్రాముఖ్యత లేనివి. అవాస్తవమైనవి అని తాము అభిప్రాయపడుతున్నట్లు చెప్పాడు.

తమ దేశంలోని దేశ భద్రతతో ప్రభుత్వం, రాజకీయ నాయకత్వం తప్పక అలీన ఉద్యమం. దాని సిద్ధాంతాలు బలహీనతలను సంబంధించి వాస్తవిక అంచనాలతో ఒక పత్రాన్ని ఆయన సమర్పించారు.

హిందూ మహాసముద్రాన్ని శాంతి సంబంధించిన పుంజాలన్నీ తీర్మానాన్ని అలీన దేశాలు ఆమోదించిన తరువాత ప్రపంచ వ్యాపితంగా విస్తృత స్థాయిలో ప్రచారాన్ని సాగించి వుండ వలసింది మన దేశాలన్నీ ఇరుగు పొరుగు ప్రజల మధ్య వ్యక్తిగత సంప్రదింపులు ప్రచారంచేసి వుండాల్సింది అని ఆయన అన్నారు.

హిందూ మహాసముద్రంలో బలమైన సైనిక స్థావరాల పెంపుదలను అస్థిరపరిచటం తీరు ప్రాంత దేశాలలో బలమైన అభద్రతాభావాన్ని చలామణీ చేయడానికి జరుగుతున్న యత్నాలను అరికట్టవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

అయిర్ ఉత్పత్తి దేశాలు ఏర్పరచుకున్న ఒపెక్ సంస్థ వలే, అలీన దేశాలలో ఇతర ముడి పదార్థాల ఉత్పత్తి దారులు కొన్ని సంస్థలను ఏర్పరచటాన్ని ఆయన అందించారు.

గుజ్రాల్ మాట్లాడుతూ వ్యతిరేకంగా బహుళజాతి కంపెనీల దోపిడీకి వ్యతిరేకంగా ఒపెక్ దేశాలు ధైర్యంగా పోరాడుతున్నాయన్నారు

గత మాసం కైరోలో జరిగిన అరబ్ ఆఫ్రికా దేశాల సదస్సు సమావేశం విజయవంతంగా ముగియటంపట్ల ఆయన హర్షం వెలిబుచ్చుతూ, మరింత సమన్వయాన్ని సాధించి ఒప్పందాలు కుదుర్చుకోవలసిందిగా అలీన దేశాలు దీనిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

పశ్చిమాసియా పరిస్థితి ఇప్పటికీ అంతర్జాతీయ భద్రతకు ప్రమాదం కలిగించేదిగా వుంది ఇజ్రాయిలీ ఆక్రమిత ప్రాంతాలలో కొనసాగటం, పాలస్తీనా ప్రజల జాతీయ హక్కులను పుల్లంపోసినట్లయ్యే వల్ల ఈ పరిస్థితి కొనసాగుతున్నది. ఆక్రమిత పాలస్తీనా ప్రాంతంలోని రక్షణలేని అరబ్ ప్రజలపై మరింత అణచివేతకు ఇజ్రాయిలీ అధికారులు పాల్పడుతున్నారని ఆయన తెలిపారు.

సూడాన్

సూడాన్ ప్రతినిధి అలీ అహ్మద్ సలాలీ ప్రసంగిస్తూ, దక్షిణాఫ్రికాలో విముక్తి ఉద్యమాలకు అలీన దేశాలు పూర్తి సంఘీభావాన్ని పునరుద్ఘాటించాలని అన్నాడు.

దక్షిణాఫ్రికాలోని పరిస్థితి అదేవిధంగా పశ్చిమాసియా సంక్షోభంవల్ల ప్రపంచ శాంతికి ప్రమాదకరంగా పరిణమించాయన్నాడు.

సభ్యత్వ ఉద్యమాన్ని విస్తృతపరచాలని పిలుపునిచ్చాడు. స్వేచ్ఛగా అంతర్జాతీయ చర్చలు సాగే పరిస్థితిని నెలకొల్పేందుకు తృతీయ ప్రపంచంలోని అన్నిదేశాలు అలీన ఉద్యమ సభ్యులుగా చేరే లక్ష్యం

పర్యావరణమును కలుషితము చేయకండి
హస్తప్రయోగం, అంగము చిన్నదై అవసర కలమంతు అసంతృప్తి, శుక్లస్కలము, సుపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వలలుపడుము (బుష్ప), మూత్రవ్యాధులు ఆపరేషన్ లేకుండ, రండి.
డా॥ దేవర

విశాఖపట్నం పోర్టుట్రస్ట్
టెండరు నోటీసు
"డంపర్ ఎక్సకావేటర్స్ గురించి"
అనుభవముగల కాంట్రాక్టర్ల నుండి సీలుచేసిన టెండర్లు నిర్ణీత పారములో 22-4-77 సాయంత్రము 3.00 గంటలకు కోరబడుచున్నవి. ఎస్టిమేషన్ మొత్తము రు. 8,27,880/-. టెండర్లు అదేరోజు సాయంత్రం 3.00 గంటల తరువాత తెరువబడును. టెండరు డాక్యుమెంట్లు 21-4-77 వరకు మాత్రమే ఆఫీసు పని వేళలలో జారీ చేయబడును. పై తేదీ సమయం తరువాత వచ్చిన టెండర్లు నిరాకరింపబడును. టెండరుదారు వారు గతంలో ఇలాంటి పనులనే చేసినట్లు ధృవపరచు పత్రములు ప్రస్తుత సాల్వెన్సీ సర్టిఫికేటు ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేటు మరియు సంస్థ అయినట్లయితే పార్టనర్‌షిప్ డీడు దాఖలుచేసి టెండరు ఫారములు పొందాలి.
అభిలాషగల టెండరుదారుల రు. 100/- (నంద రూపాయలు మాత్రం పైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్నం పోర్టుట్రస్టు (అల్లాటెషన్ 385) వారికి చెల్లించి రసీదును టెండరుడాక్యుమెంట్ల కొరకు చీఫ్ ఇంజనీర్, విశాఖపట్నం పోర్టుట్రస్టు, విశాఖపట్నం వారికి పెట్టుకొను దరఖాస్తుకు జతపరచి పంపి టెండరు ఫారములు పొందవచ్చును. డాక్యుమెంట్లు పోస్టుద్వారా కావలసినవారు అదనంగా పోస్టల్ చార్జీలు క్రింద రు. 10/- చెల్లించాలి. టెండరు డాక్యుమెంటు జారీదుకు పోస్టలు ఛార్జీలకు చెల్లించిన మొత్తము ట్రస్టు పరిస్థితిలోనూ తిరిగి ఇవ్వబడదు.
పై దానితో సంబంధం లేకుండా ట్రస్టు కారణము తెలుపకనే ఏ పార్టీకైనా టెండరు చేసిన జారీ చేయకుండా తిరస్కరించు అధికారం చీఫ్ ఇంజనీర్ వారికి కలదు
చీఫ్ ఇంజనీర్

యువకులారా ఆలస్యపడకండి
విశాఖపట్నము ప్రజలకొరకు దేవిపిల్లు వారిది
"దేవి పిల్లు ముఖ్యంగా అలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతోకూడిన, లేక ఆగిపోయిన బహిష్టుకు దేవిపిల్లు బాగుగ గుణమిచ్చును
ప్రజలచేతలోరవును
FULL COURSE 20 TABLETS
HALF COURSE 10 TABLETS
SEENU & Co., MADRAS-21
స్టాకిస్టులు: సిటీఫార్మా డిస్ట్రిబ్యూటర్స్, విజయవాడ-1.

గ్రోమీకో పర్యటనపై అధికార ప్రకటన

న్యూఢిల్లీ ఏప్రిల్ 9

సోవియట్ విదేశాంగశాఖ మంత్రి గ్రోమీకో, పశ్చిమ జర్మనీ విదేశాంగశాఖ మంత్రి గెన్‌షెర్ భారత పర్యటనపై విస్తృత అధికార ప్రకటన వెలువడింది.

గ్రోమీకో ఏప్రిల్ 25న ఇక్కడికి వచ్చి 27 వరకు వుంటాడు

ఏప్రిల్ 20న తేదీ నుండి గెన్‌షెర్ భారత్‌లో నాలుగు రోజులపాటు పర్యటిస్తారు

అబ్యంకర్ హత్య కేసు నిందితుల రిమాండ్ పొడిగింపు

పూనె ఏప్రిల్ 9

గత 15 నెలలో నగరంలో 10 మంది హత్యచేయడంలో సంబంధమున్న పోలీసులు అనుమానిస్తున్న అయిదుగురికి మొన్నటినుండి మరో ఎనురోజుల పాటు పోలీసు కస్టడీని పొడిగించారు. ప్రధానంగా మార్చి 23న యిక్కడ ఒక పాలిటెక్నిక్ విద్యార్థి అనిల్ అభాకర్ గోఖలేను హత్య చేశారన్న నేరంపై వీరిని రిమాండ్‌లో వుంచారు

కస్టడీలో పోలీసులు తమను హింసించారన్న యిద్దరు నేరస్తుల ఆరోపణను జ్యూడిషియల్ మజిస్ట్రేట్ విశ్వసించలేదు.

గత నవంబర్ 30న అభ్యంకర్ కుటుంబాన్ని వీరు హత్యచేసి వుంటారని పోలీసులు భావిస్తున్నారు.

ఈ అయిదుగురు అనుమానితులు శివాజీనగర్ రాజీంద ఎరవ్వ జక్కర్ 26, దిలీప్ వ్యవహారులు 20 మంతాంగ కనోజీ 23 సుభాష్ జెకొండంద్ (22), మునవార్ హుదుర్షా (22)

భారత పరిణామాలపై అమెరికా వ్యాఖ్యాతల అనుమానాలు

వాషింగ్టన్, ఏప్రిల్ 8

కాంగ్రెసుపార్టీ ఓటమితో ప్రారంభంలో ఆనందాన్ని హర్షాన్ని వ్యక్తం చేసిన అమెరికా వ్యాఖ్యాతలు "కాలమిస్టులు", దక్షిణాసియా వ్యవహారాల నిపుణులు యిప్పుడు ఢిల్లీలో జనతాపార్టీ ప్రభుత్వంపై తమ ఆలోచనలను పునఃపరిశీలించుకుంటున్నారు

పెను భూతం ప్రమాదం నుండి రక్షింపబడిన దేశంగా గుర్తించే సమయంలో భారత దేశ వాస్తవాలను గుర్తుపట్టగలిగిన విస్మరించవద్దని ప్రముఖ కాలమిస్టు వాల్టర్ లిప్‌మన్ అన్నాడు.

అమెరికా యిప్పుడు భారతదేశాన్ని తన కౌగిలిలోకి తీసుకునేందుకు జుజ్ఞంచేందుకు, "సహాయం"లో లాలించేందుకు, పశ్చిమ దేశాలకు అనుకూలంగా పెద్ద మలుపు వస్తుందని అంచనావేసేందుకు యిదే సమయమని కొంతమంది అమెరికన్లు భావిస్తున్నారని వాల్టర్ లిప్‌మన్ అన్నాడు.

"అమెరికన్లు ఇలువంటి వైఖరి బాలవినాశకరంగా వుంటుంది. మొరార్జీ దేశాయ్ ప్రభుత్వ అలీన విధానాన్ని కించపరచినట్లు అవుతుంది. పరిపాలించే అర్హతగల శక్తి దెబ్బతినట్లు అవుతుంది" అనిఆయన అన్నాడు.

"పశ్చిమ దేశాలపై ఆధారపడటానికి అనుకూలంగా భారతీయ ఓటర్లు ఓటు చేయలేదు" అని ఆయన హెచ్చరించాడు.

కమ్యూనిస్టుయేతర శక్తులకు వ్యతిరేకంగా భారతీయులు తీవ్రంగా విరసనను వ్యక్తం చేసినట్లయితే వారు భారత దేశాన్ని ఆర్థికంగా పతనమయ్యేదిశగా తీసుకు పోకతప్పదు లేని పక్షంలో మరో నిరంకుశ ప్రభుత్వ దశకు నెట్టివేయబడతారు.

గత ప్రభుత్వం నాయకత్వంలో జరిగిన వత్తిడి క్రమశిక్షణ వ్యక్తిగత ప్రయోజనాలకు లొంగడం వంటి ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా సాధించిన విజయాలను తుడిచి పెట్టేశాయి.

పరిస్థితి రంగంమరింత సమర్థవంతంగా పనిచేసేటట్లు చేయటం జరిగింది పెట్టుబడులను గణనీయంగా పెంచుకోవలసిందిగా భారతదేశానికి ప్రపంచ బ్యాంకు అధికారులు సలహా యిచ్చే విధంగా యీ పద్ధతుల ప్రభావం బోధ్యాహం కల్పించింది.

శ్రీమతి ఇందిరాగాంధీ అత్యవసరపరిస్థితి భారతదేశ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే పద్ధతిగానే వుంటుంది. అయితే 1974లో వున్న అరాజకం నుండి పరిస్థితులను కూడా ఇదే దోహదంచేసిందనేసత్యాన్నిగుర్తించుకోవాలి."

స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలకు ఎంత ధర అయినా చెల్లించేందుకు సిద్ధమయ్యే భారతీయులు ఆ స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకోకుండా వుంటూనేదే యిప్పుడున్న ఆశ" అని ఆయన పేర్కొన్నాడు.

వరల్డ్ ప్రెస్ బ్రెయిఫింగ్ కార్యక్రమంలో హార్వర్డ్ కాన్‌ఫ్రాన్సోన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మార్షల్ విండ్ మిల్లర్ జనతా ప్రభుత్వం దీర్ఘకాలం బతకాలి వుంటుందని తానుభావించలేదనిపిస్తోంది. శ్రీమతి ఇందిరా గాంధీవల్ల ఎక్కువగా భయపడుతుంటాయని అనుమానిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నాడు.

జనతాపార్టీలో వున్న శక్తులు కలిసి పోతాయని ప్రభుత్వ ఎన్నికలకు అంగీకరిస్తాయనే భావన పిచ్చిక్కించేటట్లు చేస్తుంది.

"ఎటువంటి ప్రభుత్వం అభివృద్ధి చెందుతుందో ఎవరూ చెప్పలేరు. భారత రాజకీయాలలో శ్రీ మొరార్జీదేశాయ్ అతి నిరాడంబరమైన, ఇష్టాయిదికరమైన వ్యక్తి, ప్రజాస్వామ్యం పట్లతాగా శ్రీ దేశాయ్ వుంటారనే విశ్వాసం నాకులేదు" అని విండ్‌మిల్లర్ పేర్కొన్నాడు.

న్యూయార్క్ టైమ్స్‌లో ప్రచురించిన లేఖలు కూడా నూతన ప్రభుత్వాన్ని విమర్శించే విధంగా వున్నాయి

హార్వర్డు యూనివర్సిటీలో అసిస్టెంట్ రివెర్సి స్కాలర్ శ్రీ విపిన్ చంద్రా అనే వ్యక్తి ఒకలేఖ రాస్తూ "భారత రాజకీయాలలో విధానపరమైన పరిణామంఏదో రాజీనామాలే వంటి వ్యక్తిని ఎన్నుకోవటం ద్వారా భారతీయ ఓటర్లు దాదాపు స్వేచ్ఛగా ప్రజాస్వామ్య మార్గంలో పడినట్లుగా అనిపిస్తుంది" అని అన్నారు.

శ్రీమతి గాంధీ నిరంకుశ ప్రభుత్వాన్ని అధికారం నుండి దించి అకుశలతొలంగినజనతా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన ఓటర్లు తప్పకుండా పేనంనుండీ పొయ్యిలో పడినట్లు గుర్తించలేదు" అని శ్రీ చంద్ర అన్నాడు.

కాంగ్రెస్, జనతా పార్టీల నాయకత్వ ఎన్నిక సమస్య

(ఐ పి ఏ. విలేకరి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

శ్రీ డి. కె బరువాతానే కొత్త నాయకుని ఎన్నుకోవడంలో కాంగ్రెస్‌పార్టీ, శ్రీ మొరార్జీ దేశాయ్ స్థానంలో కొత్త నాయకుని ఎన్నుకోవడంలో జనతాపార్టీ ప్రస్తుతం సమస్యమై వున్నాయి

జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రధాని పదవి స్వీకరించడంతో నూతనఅధ్యక్షుని ఎన్నుకోవలసివుంది. కాగా ఈ ఎన్నికల్లో వైవిధ్యంవచ్చే శ్రీ బరువా స్థానానికి కొత్త నాయకుని ఎన్నుకోవాలని కాంగ్రెసుపార్టీలో డిమాండ్ అంతకంతకు పెరిగిపోతోంది.

రెండు పార్టీల పరిస్థితుల్లో భిన్నత్వం వున్నమాట వాస్తవమే అయినా గడ్డు కాలాలో సైతం తమ పార్టీని నడిపించగల దిట్ట కావాలని ఉభయపార్టీలు ఒకే ఎత్తుగా అనుకుంటున్నాయి.

జనతా పార్టీకి సంబంధించి ఒక్క మాట చెప్పాలన్న, విధాన నిర్ణయాలు ప్రతినిధులు అందులోవున్నారు కాబట్టి అందరికీ విశ్వసనీయమైన వ్యక్తిని చైర్మన్ (అధ్యక్షుని)గా ఎన్నుకోవడం అవసరమని ఆపార్టీ నాయకులు భావిస్తున్నారు. అందరినీ సర్దుబాటు చేయగల వ్యక్తి అందరికీ ఒక బాటిస్తే నడిపించ గల వ్యక్తిఅవసరమనిభావిస్తున్నారు మే 1వతేదీన జనతాపార్టీ జాతీయ సమావేశం జరగబోతోంది. ఈ లోగానే ఆ పార్టీ నాయకత్వ సమస్యపై నిర్దిష్ట నిర్ణయానికి రావలసివుంది.

పోతే ప్రముఖ పోషలిస్టు నాయకుడు శ్రీ యస్. యం. జోషి పేరు జనతా చైర్మన్ పదవికి వినిపిస్తున్నట్లు తెలియవస్తున్నది.

కాగా యీ విషయంలో కాంగ్రెసు ముందున్న సమస్యగా స్థ సంక్లిష్టమయింది. హిందీ ప్రాంత రాష్ట్రాలలో అవి పోగొట్టుకున్న తన పటుత్వ ప్రతిష్ఠలను పునరుద్ధరించు కోవలసివుంది.

ఎన్నికల వైఫల్యం పరిణామంగా తలెత్తిన సంక్షోభాన్ని నివారించగా ఎదుర్కొనవలసి వున్నది ఈ పరిస్థితిలో కాంగ్రెసుకు నాయకత్వం వహించగల సమర్థుడు లేకపోగా శ్రీయుతులు బ్రహ్మానందరెడ్డి పి వి నరసింహారావు [ఆంధ్రప్రదేశ్] మోహన్‌లాల్ సుఖాడియా, మిర్ ఖాసిమ్ పేర్లు వినవస్తున్నాయి. అందరూ గణనీయమైనపార్టీ నిర్మాణ సమర్థులుగలవారే అయితే ఉత్తర రాష్ట్రాలలో సరయిన సంబంధాలు దెబ్బతగా పెట్టుకోలేరన్నది ప్రశ్న.

ఇతర రాష్ట్రాలకు నెయ్యి, పాలపొడి ఎగుమతి

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఏప్రిల్ 8

రాజస్థాన్‌కు 70 టన్నుల నెయ్యిని, గుజరాత్‌కు 17 టన్నుల నెయ్యిని ఎగుమతి చేయటానికి ఆంధ్ర ప్రదేశ్ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆయా రాష్ట్రాలతో ఒప్పందాలు కుదుర్చుకున్నది.

కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ యం పూర్ణచంద్రరావు నేడిక్కడ సత్రికా విలేకరులకు యీ సమాచారాన్ని వెల్లడించారు.

1976 అక్టోబరునుండి ఎగుమతి ప్రారంభమయింది. 1977 నిష్పత్తిలో వరకు ఎగుమతి జరుగుతుంది. ఈ సంవత్సరం జనవరి నుండి ఢిల్లీకి 17 టన్నులు, పంజాబ్‌కు 17 టన్నుల నెయ్యిని ఎగుమతి చేస్తున్నది. రక్షణ శాఖకు 650 టన్నుల హోర్ పాలపొడిని సరఫరా చేయటానికి కార్పొరేషన్ అంగీకరించింది. ఇది విజయవాడ పాలపొడి ఫ్యాక్టరీ నుండి సరఫరా అవుతుంది.

పాల ధరను పెంచడంపై విలేకరులు ప్రశ్నించగా పాల ఉత్పత్తి దారుల డిమాండ్‌ను అంగీకరించడానికి పెంచవలసి వచ్చిందన్నాడు. ధర పెరుగుదల కార్పొరేషన్‌కుకాని, పాల ఉత్పత్తిదారులకు గాని సహాయ పడలేదన్నాడు. పాల ఉత్పత్తిదారులకు రుణరూపంలో రు. 2 కోట్లు యిచ్చినట్లు వెల్లడించాడు.

1976-77లో 880 లక్షల లీటర్ల పాలను సేకరించినట్లు, 800 లీటర్ల పాలను అమ్మినట్లు వెల్లడించాడు.

650టన్నుల హోర్ పాలపొడిని, 1200 టన్నుల స్కిమ్డ్ పాలపొడిని, రెండు వేల టన్నుల నెయ్యిని, 450 టన్నుల వెన్నను ఉత్పత్తి చేసినట్లు వెల్లడించాడు.

పాల ప్రాజెక్టుల ఉత్పాదన శక్తి రోజుకు ఐదు లక్షల లీటర్లుకాగా ఉత్పత్తి సంతృప్తికరంగా లేదన్నాడు.

పాలపొడి ప్యాకెట్స్‌లో పాలు

పాలపొడి ప్యాకెట్స్‌లో పాలునింపే 12 యంత్రాలను సరఫరా చేయబోవుచున్నట్లు శ్రీ రావు వెల్లడించాడు. ఒక్కొక్క యంత్రం గంటకు 5 వేల పాకెట్స్‌ను నింపగలదు. దీనితో సరఫరా అయే పాల ధర కొంతమేర తక్కువ కాగలదు.

మిల్క్ పార్లర్

రాష్ట్రంలో పేపలో పాల ఉత్పత్తులను పెద్దఎత్తున అమ్మటానికి అమ్మకపు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కార్పొరేషన్ నిర్ణయించింది. బ్రిక్స్, మిల్క్, ప్లేవర్డ్ మిల్క్, పుష్టిగా యీ కేంద్రాలలో అమ్ముతారు.

విజయవాడలో సూపర్‌బజార్ ఆవరణలో ఏర్పాటు చేసిన మిల్క్ పార్లర్‌ను పబ్లిక్ లైబ్రరీ శ్రీ టి కె. దివాన్ ప్రారంభించారు. కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్ ఎంతానం యీ సభకు హాజరయ్యారు.

గుంటూరు డివిజన్‌లో బస్‌సౌకర్యాల పెరుగుదలకు రు. 82 లక్షలు

రాష్ట్ర రవాణా మంత్రి శ్రీ హనుమయ్య వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, ఏప్రిల్ 8

గుంటూరు డివిజన్‌లో రవాణా సౌకర్యాలపై 1977-78 సంవత్సరంలో రు 82 లక్షల 65 వేల ఖర్చుచేయబడుతుందని నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శ్రీ బి.బోలు హనుమయ్య తెలియచేశాడు.

ఈ సొమ్ముతో బస్ డిపోలు, స్టేషన్లు తదితర సౌకర్యాలు కలుగచేయబడతాయని తెలియచేశారు.

తెనాలి, మంగళగిరి, మాచెర్ల, గురజాల, సర్వరాయపేట తదితరచోట్ల రు 6.5 లక్షల వ్యయంతో బస్ డిపోలు నిర్మించబడతాయని, తెనాలిలో బస్ డిపోను చేసేలో ప్రారంభించబడుతున్నట్లు తెలియచేశాడు.

రాబోయే రెండుసంవత్సరాల్లోఒక్కొక్క బస్ షెల్టర్‌కు రు 30 వేల ఖర్చుతో 120 బస్ షెల్టర్లు నిర్మించబడుతున్నట్లు తెలిపాడు.

ప్రస్తుతం గుంటూరు జిల్లాలో 435 మైళ్ల దూరం, 1 లక్ష 35 వేల కిలోమీటర్ల ప్రాంతంలో రిజర్వుచేయబడుతున్నాయని అందువల్ల రోజుకు రు. 2 లక్షల 65 వేలు ఆదాయం వస్తున్నదని చెప్పాడు

కర్నూలుకు రవాణాశాఖ మంత్రితో జరిపిన సంప్రదింపుల ఫలితంగా వచ్చిన ఒప్పందం మేరకు 750 అంతర్రాష్ట్ర లారీపర్మిట్లు యివ్వబడానికి నిర్ణయం జరిగిందని. ఆంధ్రప్రదేశ్‌నుండి 5 రాష్ట్రాలకు లారీలు నడిపేందుకు 250 యివ్వబడిరాయని తెలియచేశారు.

లంకకు ముందు మంత్రి శ్రీ హనుమయ్య గుంటూరు, అనువాపతి మీదుగా కోనూరుకు, గుంటూరు, పెదనందిపాడు, ప్రత్తిపాడుమీదుగా పడమటూరుకు పాస్టుబస్ సర్వీసులకు ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సందర్భంగాడి వి.సి.శ్రీ సి.హెచ్. రామచంద్రరావు మాట్లాడుతూ గుంటూరు డివిజనులో బస్ స్టేషన్ల నిర్మాణం త్వరిత గతిని సాగుతున్నదని, ఈడివిజన్ రాష్ట్రంలోనే అత్యధిక ఆదాయాన్ని సమకూర్చుతున్నదని తెలిపాడు.

విద్యుత్ ప్రతినిధివర్గం పర్యటన

సంగారెడ్డి, ఏప్రిల్ 8

ముగ్గురు సభ్యులుగల విద్యుత్ ప్రతినిధి వర్గం యీ వారంలో సంగారెడ్డిని దర్శించింది.

విద్యుత్ ఇంజనీర్లు శ్రీ మల్లిఖార్జునరావు, శ్రీ నాగిరెడ్డిలను సంగారెడ్డి డివిజనల్ ఇంజనీరు శ్రీ భాస్కరరావు వివిధ గ్రామాలకు తీసుకు వెళ్ళారు.

రు. 28 లక్షలఖర్చుతో 53 గ్రామాలకు విద్యుత్ సరఫరా చేసే పథకం చివరిదశ సందర్భంగా వీరు ఈ పర్యటన జరిపారు. ఈ పథకం మంజూరయిన వెంటనే త్వరలో పని ప్రారంభించబడుతుంది.

మెదక్ జిల్లా జనతాయూనిట్

40 మంది సభ్యులతో మెదక్ జిల్లా జనతా పార్టీ యూనిట్ ఏర్పడింది.

వారిలో కొంతమంది, శ్రీ జె రామ్‌రెడ్డి (మాజీ ఎం. ఎల్. ఎ.). డా॥ పురుషోత్తంరావు శ్రీ విఠల్‌రావు శ్రీ షకీల్ అహమ్మద్, శ్రీ దుకుర్దీన్, శ్రీ యాదయ్య, శ్రీ ఎ. నరసింహారెడ్డి, శ్రీ అక్బర్ కుమార్ (మాజీ ఎం. యల్. ఎ.)

అస్సాంలో సద్గమణిగిన కాంగ్రెస్ కీచులాటలు

శాసనసభల పదవీకాలంపై ఏర్పడినఅనిశ్చితపరిస్థితివల్ల

షిల్లాంగ్, ఏప్రిల్ 9

నాయకత్వంలో మార్పు రావాలని పలువురు కలిసి గ్రూపుచేసిన ప్రయత్నాన్ని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ జాకీస్సా ప్రస్తుతానికి నివారించ గలిగారు.

ఆయన నాయకత్వాన్ని సంపూర్ణంగా బలపరుస్తున్నామని యిటీకల కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ చేసిన ప్రకటన యిందుకు తార్కాణం.

పార్టీలో ఈ ముఠా కుమ్ములాట ఎన్నికల యుద్ధం ముగియకముందే ప్రారంభమైంది.

ప్రతి జిల్లాలోనూ పార్టీలోని ఒక వర్గం వ్యతిరేక కార్యకలాపాలకు పూనుకున్నట్లు ఎన్నికల ప్రచారం సమయంలోనే నివేదికలు అందాయి. కొందరుమాత్రమే బహిరంగంగా బయటపడి ప్రచారం చేశారు. పాత్రమైనంత ఎక్కువమంది కాంగ్రెస్ సభ్యులను ఓడించి, పరాజయాన్ని నాయకత్వంపైకి నెట్టి నాయకత్వాన్ని మార్చు చేయాలనే డిమాండ్‌కు ప్రాతిపదికగా చేసిన ఎత్తుగడలే యివి. కాంగ్రెస్‌నుండి వైదొలగేందుకు ఇదొక్కటే కారణం కాదు పార్టీలో ప్రజలిచ్చిన అసంతృప్తికూడా ఇందుకుకారణం.

నాయకత్వంలో మార్పు జరగాలని ముగ్గురు మంత్రులతో సహా దాదాపు 40 మంది శాసనసభ్యులు ఉద్యమాన్ని ప్రారంభించినట్లు వార్తలందాయి.

రాజ్యాంగేతర అధికారానికి ఏజెంటుగా వున్న యువకుడైన హోం మంత్రిని కూడా తొలగించాలని కాంగ్రెస్‌లోని మరో వర్గం డిమాండ్ చేస్తున్నది

గౌహతి ఎ. టి. సి. సి. అనంతరం పలు రాష్ట్రాల్లోని ముఖ్యమంత్రులను తొలగించాలని అధికారం ప్రారంభించిన కార్యక్రమంలో ఈ యువమంత్రి పాలు పంచుకొని అస్సాం నాయకత్వానికి ఎసరు పెట్టడం ప్రారంభించారు. ఈప్రయత్నంలో కొందరు కాంగ్రెస్ వారితోసహా ఎంతో మందిని అరెస్టు చేయించారు కూడా.

ఇతనినుండే హోంశాఖను లాగి వేయాలని కొందరు సీనియర్ కాబినెట్ మంత్రులు డిమాండ్ చేసినట్లు తెలియవచ్చింది. రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులు అప్పటి ప్రధానికి ఈ మేరకు ఒక మెమోరాండం కూడా సమర్పించారట.

శ్రీ జగ్‌జీవన్‌రామ నాయకత్వాన ప్రజాస్వామ్య కాంగ్రెస్ ఏర్పడటంతో కాంగ్రెస్ నుండి ప్రవాహంగా వెళ్ళిపోవడమే కాకుండా నాయకత్వం మార్పు ఉద్యమం కూడా వుంజుకున్నది.

కొందరు పాత మంత్రులను తొలగించి కొత్త వారికి స్థానమిస్తానని పుకార్లు కూడా వినవస్తున్నాయి.

కీచులాడు కుంటున్న రెండు ముఠాలు ప్రస్తుతానికి సర్దుబాటు దాడులు విరమించు కోవాలనే ఒప్పందానికి వచ్చినట్లు తెలుస్తున్నది. రాష్ట్ర శాసనసభ గడువును ఐదు సంవత్సరాలకు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదన లోని అనిశ్చిత స్థితి యిందుకు కారణం. ఈప్రతిపాదనను రాజ్యసభలో తిరస్కరిస్తే వచ్చే సంవత్సరం వరకూ శాసనసభ కొనసాగుతుంది అప్పుడు కాంగ్రెసును అంత సమర్థతగా పదిని వెళ్ళడం జరుగకపోవచ్చు

[సి. ఎస్. ఎస్]

రాష్ట్ర ప్రభుత్వాలచే ప్రజా కార్యక్రమాల నిర్వహణ

మంత్రి పట్నాయక్ వివరణ

భువనేశ్వర్, ఏప్రిల్ 9

లోకసభ ఎన్నికలలో ప్రజలు జనతాపార్టీకి ఇచ్చినతీర్పుదృష్ట్యా రాష్ట్రప్రభుత్వాలు సమన్వయంగా, సక్రమంగా ప్రజల కార్యక్రమాలను చేపట్టేటట్లు చూడవలసిన నైతికబాధ్యత కేంద్ర ప్రభుత్వానికి వుందని కేంద్ర ఉక్కు గనుల శాఖ మంత్రి శ్రీ బిజూ పట్నాయక్ విన్నవించారు అన్నాడు.

శ్రీ పట్నాయక్ జనతాపార్టీ ఉపాధ్యక్షులు కూడాను. ఆయన ఇక్కడి ఒక పత్రిక

విశాలాంధ్ర
ఆదివారం అనుబంధం

పరిచయం

'మృగయా' కథా స్రష్ట భగవతీ చరణ్ పాణిగ్రాహి (1908-1943)

1930-32 నాటికి భారతదేశంలో రాజకీయంగా వైరాగ్యత ప్రబలి వుంది.

అప్పటికే రష్యాలో జారు ప్రభువుల సామంత వాదం సమసిపోయి కమ్యూనిస్టు సిద్ధాంతాలకు ఒక రూపరూపం ఏర్పడటం, ఒక మనిషి ని రోటోక్ నుండిదోచుకొని గ్రామిక ప్రజాస్వామ్యం ఏర్పడటం — వీటి చేరనతో, ఉత్తేజంతో భారతదేశంలో అభ్యుదయ కవిత ప్రాబల్యం పుంజుకుంది. అభ్యుదయకవులు అనాటి బ్రిటిష్ సామ్రాజ్యవాదుల్ని తరిమికొట్టాలని దేశోద్యోగపడిదారులద్వారా పడినుండి కార్మిక కర్షకులను విముక్తం చెయ్యాలని కలలు పడిన విప్లవ వాదులు. మార్క్సు మార్గదర్శిగా, సోవియట్ రష్యా ఆదర్శంగా, ఒరిస్సాలో స్వదేశ సంస్థానాధీపులకు వ్యతిరేకంగా జరిగిన పోరాట స్ఫూర్తితో ఒరిస్సా ప్రగతిశీల కవులు రచనలు సాగించారు.

ఒరియా ప్రగతిశీల కవులకు అగ్రగామి అయిన కామ్రేడ్ భగవతీ చరణ పాణిగ్రాహి తన విప్లవాత్మక కవితలలోను, రచనలలోను యువతరాన్ని ఉత్తేజితుల్ని చేశాడు. సౌజన్యం మూర్తీభవించినట్లు కనిపించే భగవతీ ఇప్లవ ద్వారా నిరంతరాయంగా భగ్గున మండుతూ ఉండేది.

భగవతీ చరణ్ పాణిగ్రాహి

ఒరియా ప్రగతిశీల కవులకు అగ్రగామి అయిన కామ్రేడ్ భగవతీ చరణ పాణిగ్రాహి తన విప్లవాత్మక కవితలలోను, రచనలలోను యువతరాన్ని ఉత్తేజితుల్ని చేశాడు. సౌజన్యం మూర్తీభవించినట్లు కనిపించే భగవతీ ఇప్లవ ద్వారా నిరంతరాయంగా భగ్గున మండుతూ ఉండేది.

ఉత్కళ యువజనోద్యమం స్థాపించిన సత్యవాదికిరం తత్వాతికమైన అధునికనవయుగ సాహిత్య సంసద్ సంస్థాపకుడు భగవతీ చరణ్. ఒరిస్సాలోని సామాజిక కార్మిక నైతిక సాంస్కృతిక సమస్యలకు మార్క్సిస్టు లెనిన్టు ద్వన్నిథమనే కరదీపిక చూపించిన నవ్యసాహిత్య సంస్థయది.

భగవతీచరణ్ పెద్దన్న కాంగ్రెస్ వాది. రెండవ అన్నకాళిదీ చరణ్ పాణిగ్రాహి ప్రముఖ భారతీయ ప్రగతిశీల కవి.

కటక్‌లో పోస్టుగ్రాడ్యుయేట్ అయిన భగవతి, కాంగ్రెసు ఉద్యమంలో పాల్గొని 1932లో జైలుజీవితం అనుభవించాడు.

కాంగ్రెస్‌లో ఉండగానే ఆయన జాతీయ కాంగ్రెస్ చరిత్ర ప్రతిమయాగాన్ని అనువదించాడు.

1930 32 జాతీయోద్యమం విఫలమయ్యాక యువకులలో పునరాలోచనప్రారంభమైంది. సోషలిస్టు భావాలవైపు, సోవియట్ రష్యా విజయాలవైపు యువతరం ఆకర్షింపబడింది. వెట్టిచాకిరికి, ఫ్యూడల్ దోపిడికి వ్యతిరేకంగా పోరాటాలు ప్రారంభమయ్యాయి. అతివాదకాంగ్రెసు వాదులకు భగవతి నాయకత్వం వహించాడు.

కాశీ విద్యాపీఠ్ నుండి తిరిగి వచ్చిన గురుచరణ్. (పానాచార్ పట్నాయక్‌తో కలసి భగవతీ చరణ్ 1932లో ఒరిస్సాలో తొలి కమ్యూనిస్టు సెలను ఏర్పాటుచేసి, దానికి నాయకత్వం వహించాడు.

కమ్యూనిస్టు మానిఫెస్టో అనువాదం, ప్రచురణ

భగవతీ చరణ్ అనువదించిన "కమ్యూనిస్టు మానిఫెస్టో"ను ఒరిస్సా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ ప్రచురించింది. రైతు పోరాటాలు సమరశీల రూపాన్ని దాల్చాయి.

"కృషక్" అనే వార పత్రికకు భగవతి, మేనేజింగ్ ఎడిటర్ బాధ్యత వహించాడు. కాంగ్రెసు సోషలిస్టు పార్టీ పేర ప్రచురింపబడిన ఈ వార పత్రిక నిషేధంలో వున్న భారత కమ్యూనిస్టు పార్టీకి వాణిగా ఉండేది.

భగవతి నవయుగ సాహిత్య సంసద్ తరపున "అధునిక" అనే మాసపత్రికను ప్రారంభించి, దానిద్వారా సత్యవాద శకాన్ని మార్క్సిస్టు అభ్యుదయ నూతన శకం దిశగా నడిపాడు.

సాహిత్యంలోను, రాజకీయాల్లోనూ భగవతీ చరణ్‌పుల కొత్త తరహా ప్రతిభ పత్రికా రచనలో, మాత్రమేకాక. వచన రచనలో, కవితలలో కథానికలలో కూడా ద్యోతకమైంది.

మృగయా సృష్టికర్త

గిరిజన యువకుడు ఘిసువా నాయకుడుగా 'పికారీ' (మృగయా) పేర భగవతి రచించిన మూడే మూడు పేజీల కథానిక యీనాటికి అభ్యుదయ సాహిత్య విమర్శకుల ప్రశంసలను అందుకుంటూనే వుంది అది యిటీవల, కమిలెడ్ చిత్రదర్శకుడైన శ్రీ మృణాల్ సేన్ దర్శకత్వంలో కమనీయ వర్ణచిత్రకళాఖండంగా రూపొందడం, ఆంధ్రయువకులు కె. రాజేశ్వరరావు, రవి ప్రభృతులు 'ఉదయ భాస్కర్ ఇంటర్నేషనల్' పేర దాన్ని పెండితెర కెక్కించడం భగవతి రచనలో గల జీవానికి జీవానికి ఒక ఉజ్వల ఉదాహరణం.

ఒరిస్సా రాష్ట్రంలోని దెంకనాల్ మొదలైన స్వదేశ సంస్థానాలలో జరిగిన పోరాటాల్లోను, అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ లోను భగవతీచరణ్ ప్రముఖ పాత్ర వహించాడు.

కటక్ నుండి "రణభేరి" అనే సైక్లోస్టయిల్ రహస్య పత్రికను నిర్వహించాడు.

1940 జూలై 11న ఒరిస్సా పీఠ రేస్సులో భగవతీచరణ్‌ను, ఆయన అనుచరులతోబాటు శిక్షలు పడించాడు.

1941 లో కమ్యూనిస్టుపార్టీపై నిషేధం కొనసాగుతుండగా పట్టుపడకుండా బయటకొచ్చిన భగవతి రాష్ట్ర పార్టీ కార్యదర్శి బాధ్యత వహించి పార్టీ నిర్మాణ కృషికి పూనుకొన్నాడు. పార్టీపత్రిక 'ముక్తియుద్ధ' నిర్వహణలో పాల్గొన్నాడు.

1943 లో బెంగాలు, ఒరిస్సా రాష్ట్రాలలో మానవ కల్పితమయిన కరువులు చెలరేగాయి. వాటికొడాటే అంటు రోగాలు విజృంభించాయి. ప్రజాపీడిత ప్రాంతాలలో పర్యటిస్తూ ప్రజలకు సేవలు చేస్తున్న తరుణంలో కలరాసోకి 34 ఏళ్ళ ప్రాయంలోనే భగవతీ చరణ్ కన్నుమూశాడు.

ముప్పదేళ్ళ క్రితం కన్నుమూసిన భగవతీ చరణ్ పాణిగ్రాహిని "మృగయా కథాకారునిగా తిరిగి యీనాడు సంస్మరించుకొందాం.

— ఉమారాజ్

[అది బెంగాల్ రాష్ట్రంలోని జారదంగా అన్న గిరిజన పల్లె. పల్లె నానుకొని దట్టమైన అడవి, పల్లె చుట్టూ పండి ఒరిగిన పల్చని చేలు. చేల్లో మంచెలపై చేల కాపలా యువకులు పడుకొని వున్నారు. అలాంటి ఓ మంచెపై నిద్రిస్తున్న ఘిసువా అనే యువకుడు పక్కచేర్లో అయిన అలికిడికి లేచి, చుట్టూ తరియజూశాడు. అంతలోనే దబ్బా తీసుకొని.

"ఏయ్ — లెండి లెండి — అడవి పందులొచ్చాయి. అడవి పందులు గట్టిగా వాయించండి. చెదరగొట్టండి"—

అంటూ దబ్బా అదేపనిగా వాయించ నారంభించాడు.

పక్కచేర్లోవాడు లేచి దబ్బా దబ దబ వాయించాడు.

మూడోవాడు: ఏయ్—అడవిపందులు మంగ్రా చేను కుళ్ళగించేస్తున్నాయి"

మంగ్రా లేచి, చేతికొడ్డే దబ్బా వాయిస్తున్నాడు.

అందరూ ఒక్కుమ్మడిగా దబ్బాలు మ్రోగిస్తూంటారు

అడవి పందులు మంగ్రా చేనంతాకుళ్ళగించి, నానా పాడూ చేసి, అడవిలోకి పారిపోయాయి.]

అదరా బాదరా పడుగెత్తుకుంటూ వచ్చిన వ్యక్తి. "నే నాశవ్యం చేశానా? నమూనేశం మొదలెట్టేశారా?" అని దొర్నుతూ ప్రశ్నించాడు ముఖియా (గ్రామపెద్దని. నలుగురు మంచంపై కూర్చున్న ముఖియా దగ్గర కెళ్ళి కూర్చున్నాడు. ముఖియా చుట్టూ ముగ్గురందరు గ్రామస్తులు కూర్చున్నారు.

ముఖియా:

అలస్యం కాలేదులే. అంగయిక మొదలెడదామా మిగిలినవాళ్ళు కూడా వచ్చేదాకా ఆగుదామా?

ఒకడు:

మిగిలిన నలుగురైదుగురూ వస్తారులే. నువ్వీలాగా మొదలెట్టు ముఖియా.

రెండోవాడు:

మంగ్రా అడుగుమీద పడుకొనివుంటే లట్టి తట్టి లేపేసరికి నా తాతలు దిగొచ్చారు. లేచినట్లే లేచి మళ్ళీ మొద్దులా నిద్రలో కూరుకు పోయాడు.

మొదటివాడు:

రాత్రి జరిగిన ఘోరకథ తర్వాత నిద్ర పోక చేసే దేముంది?

రెండోవాడు:

ఏటా ఈ ముప్పు తో ముతమారి పోతున్నాం. ఎప్పుడూ యిలాగే తగులడితే యిహ, బతికేదెలా? ఈ రోజు పండులైతే యింకో రోజు పేరే అడవి జంతువులు తయారవడం, పంటచేలు కుళ్ళగించి పోవడమూను!

ఘిసువా:

అడవి జంతువు లొస్తూనేవుంటాయి. అడవి పందులు చేలని కుళ్ళగించి పారేస్తూనే వుంటాయ్. ఇందులో కొత్తేముంది? ఈ పోసుకోలు మాటలతో ఒరిగేదేమిటి? జరిగేదేమిటి? ఒకటి రెండు చేలు ఎలాగా నాశనమయ్యాయ్. జరిగిపోయిందేదో జరిగిపోయింది. ముందు జరగాల్సిందేమిటో ఆలోచించండి.

ముసిల్లి:

నువ్వు చెప్పు - నువ్వు గ్రామపెద్దవికదా నువ్వే ఏదో ఉపాయం చెప్పు ముఖియా.

ముఖియా:

నే నాక్కజ్జి ఆలోచిస్తేనులు కేమవుతుంది? అందరూ కలిసి ఆలోచించండి;

రెండోవాడు:

అందుకనేగా వచ్చింది.

ముఖియా:

నలుగురూ వచ్చాం కనకనే, ఏదో లోన దొరికితీరుతుంది.

ముసిల్లి:

టిక్ త్వరగాకానివ్వండి ముందీ గండం గడిచే ఉపాయం కనిపెట్టారి కదా.

ముఖియా:

పరిష్కారం సంగతి తర్వాతమాట, అంతకంటె ముఖ్యమైనవని మరొకటుంది. దాని విషయం ముందాలోచించాలి.

ఘిసువా:

ఏం పనిట, అది?

ముఖియా:

ఎవరెవరి పొలాలు అడవి పందులు పాడు చేశాయో, వాళ్ళ గతి ఏం కావాలి?— లేకపోతే, నష్టపోయిన వాళ్ళని వాళ్ళ కర్మకి వదిలేసి, ఎవర్నైనా చేలు దాగున్నాయో వాళ్లు కులాసాగా జల్సా చెయ్యడమేనా?

ముసిల్లి:

అదిమిటి ముఖియా - అలా ఎప్పుడైనా జరుగుతుందా?

మనిషి:

బానాను. అది సరేననుకో!

ముఖియా:

అరే, నన్ను పూరిగా చెప్పనివ్వండి గ్రామ అడవి జంతువులు పాడు చేశాయన్నా, వరదో, వాగో వచ్చి పంట పాడైందని మొత్తుకున్నా మహాజన్ (బుగత వడ్డీ వ్యాపారం చేసే భూస్వామి) చెవిని పెట్టడు. భాద్రపద మాసపుపంట మనం ఇవ్వాల్సింది ఇవ్వకపోతే మొత్తం ఉన్నదంతా కొల్లగొట్టుకుపోతాడు!

మనిషి:

అదెలాగా భాయమే.

ఘిసువా:

ఇది అయనగారి ఊరైపాయె, అంతేకథా మరి!.

ముఖియా:

అయితే, ముందే సమస్య ఎత్తుకుందాం! అడవి జంతువుల సంగతా? లేకుంటే మహాజన్ సంగతా?

(చిర్తో కొబ్బరికాయ పట్టుకొని చాకి దాటి డోరా వస్తూ వుంటాడు)

మృగయా

ఒరియామూలం: భగవతీచరణ్ పాణిగ్రాహి
తెనుగుకథనం: నిడుమర్తి మాధవేశ్వరరావు

ఒక స్వరం:

మన పార్టీకి అడవి జంతువులాంటివో, ఈ మహాజనూ. అలాంటి వాడే! మనకష్టం పట్టించుకునే వాళ్ళెవరున్నారక? మనల్ని నాశనం చెయ్యడంలో ఒకళ్ళకొకళ్ళు తీసిపోరు.

(ఒకడు డోరాని అపుచేసి...)

ఒకడు:

అరే! డోరా, అందరూ యిక్కడ కూర్చుంటే మన వెక్కిడికిరా పోతున్నావ్?

డోరా:

వస్తుంది.

ఒకడు:

అసలు పని యిక్కడుందిరా

డోరా:

లేదు బాయ్, కొంచెం రాందరి వస్తుంది లే.

[అంటూ డోరా వెళ్ళిపోబోతాడు]

ముసిలాడు:

నువ్వెం కెక్కడి కెళ్తావ్? నేడూనా మాటా జన్ దగ్గరి కేగా. అయనగారి కాళ్ల కడిగి అ నీళ్ల తాసిని నెత్తిన జల్లుకొని, మిగతాది తీర్థంలా తాగడానికేగా?

[అందరూ విగ్గరగా నవ్వుతారు]

(డోరా వెనక్కి తిరిగ ఖవకొడుతూ అంటాడు:)

డోరా:

బాగుబాగు. తాగుతాను. ముక్కూటికి తాగుతాను. రేయ్! నా యిష్టం కా మీకెం? మీకెందుకూ ఏడుపు?

(వాడిని చూసి అందరూ నవ్వుతారు డోరా కాండ్రించి ఉమ్మేస్తాడు. మళ్ళీ అందరూ నవ్వుతారు. డోరా వెళ్ళిపోతాడు...)

(డుంగ్రీ ముఖియా దగ్గరకొస్తుంది)

ఒక స్వరం:

ఈ నా కొడుకు కాళ్ళూ చేతులూ విరగ్గొట్టాలి. ఊళ్ళోంది వెళ్ళగొట్టాలి.

అందరూ:

అంతే. అంతే. ఊళ్ళోంది గెంటెయ్యాల్సిందే!

ముఖియా:

సరే. సరే. ఎవరికిమాలిన మాటలు కట్టిపెట్టండి...

డుంగ్రీ:

మా నాయన రాలేదు.

ముఖియా:

ఏం, ఎందుకని?

డుంగ్రీ:

ఎడుస్తూ కూర్చున్నాడు.

ముఖియా:

ఏం?

డుంగ్రీ:

వంట కాస్తా పాడైపోయింది. ఇప్పుడింక ఏకాదంతా గడిచేదెలా అని దిగులు పడుతున్నాడు.

ఒకడు:

మొగాడ్రైయుండి ఏడుస్తున్నాడా!, నే నిలాంటి మాట వినడం యిదే మొదటిసారి!

ఒక యువతి:

ఏడవక నవ్వుతాడా ఏమిటి?. పోలీసులు చూసిరా. చేనుకి ఎంత గతి పట్టిందో అడగవు లేమ న్నామిగిల్చాయేమో.

డుంగ్రీ:

వంటకి జరిగిన నష్టమే దో జరిగిపోయింది — ఇప్పుడిక ఏడ్చినా మొత్తుకున్నా లాభమేమిటి!— అయితే నేం. నా మాట చెవిన పెడితేనా? పోపొమ్మని నన్ను తరిమేశాడు.

ముసిల్లి:

వాడి బుద్ధి చెడిపోయింది. దిట్టంగా కళ్లు పట్టింది ఉంటాడు బానా.!

డుంగ్రీ:

అఁ —!

ముఖియా:

వ్యవహారం తిరిగొస్తే నుయిన ఒరిగేదేమిటి! ముందు సంగతి చూడాలి కదా? అందుకు అందరూ ఏదో ఒకటి చెయ్యాలి కదా!. డుంగ్రీ. నువ్వెళ్ళు - ఇంకోసారి చెప్పు ఇక్కడికి రమ్మన్నానని చెప్పు. పోయిరా.

(ఆమె బయల్దేరింది)

ముఖియా:

వింటున్నారా - వెళ్ళి చెప్పు తూరిపాళ్ల బతికున్నంత దాకా - మంగ్రా బతుకుతాడు. వాడి పెళ్ళాం బతుకుతుంది. వాడి కూతురు బతుకుతుంది - వెళ్లు.

(డుంగ్రీ వెళ్తుంది. ఘిసువా అంటాడు)

ఘిసువా:

నాన్నా - ఈ పిల్లతో పని కాదు. ఈ పిల్లతో పని ఎంతమాత్రం కాదు - ఇలా వంతాన తీసుకు రావలసిందే - లేకపోతే ముసిలాడు కదాడు. మీ రెళ్ళమంటే నే నెళ్ళి తీసుకొస్తాను. పోయేదా?

(అంటూ ఘిసువా బయల్దేరాడు)

వివరణ:

[మహాజన్: అని ఉత్తరాదిన వాడబడే ఎంగ్లీ కాటుకం ప్రాంతంలోవాడే 'బుగత' అనే పదంతో సమానం వడ్డీ వ్యాపారంచేస్తూ గ్రామస్తులను దోచుకునే భూస్వామే మహాజన్.

'ముఖియా': గ్రామపెద్ద]

[మొదటి రీలు సమాప్తం]

డోరా
పాత్రధారి సాధుమెహర్

ఎడమనుంచి కుడికి: 1. డుంగ్రీ (మమతా శంకర్) 2. ముఖియా (జ్ఞానేక్షముఖర్జీ) 3. గ్రామస్తుడు 4. ఘిసువా (మిథున్ చక్రవర్తి)

విశాఖలో వెల్లివిరిసిన రంగులప్రపంచం

—సుంకర చలపతిరావు

సామాన్యుడి నుండి అసామాన్యుని వరకు ఆలోచనా తరంగాలలో ఊహాలోకంలో ఊయలలు ఊగించి రంగుల రమ్యతమ రంగరించి అందించి కళా విమర్శకులదృష్టి నాకర్షించిన అపూర్వమైన రంగుల చిత్రాల ప్రదర్శనను విశాఖకు చెందిన "చిత్రకళా పరిషత్" వారు డా-బాబు భవనంలో ఏర్పాటు చేశారు.

ఆంధ్రదేశంలో అణిముత్యాలుగా వెలుగొందే ప్రఖ్యాత చిత్ర సముదాయాల్ని ఓ మాలగా ఏర్పాటు కూర్చి కళాభిరుచులకు కనువిందు చేసిన ఈ కళా ప్రదర్శనకు విశాఖ జిల్లా కలెక్టర్ సతీమణి డాక్టర్ సాల్మాఅహమ్మద్ ప్రారంభోత్సవం చేశారు.

ఈ చిత్రకళా ప్రదర్శన ఆంధ్ర చిత్రకళారంగంలో ఒక నూతన అధ్యాయాన్ని సృష్టించింది. ప్రదర్శనను చూస్తున్న ప్రతి వ్యక్తీ రంగుల ప్రపంచంలో స్వైర విహారం చేస్తున్నట్లు అనుభూతి పొందాడంటే అతిశయోక్తి కాదు.

ప్రదర్శించిన నూరు చిత్రాలను రెండు విభాగాలుగా విభజిస్తే మొదటిది సంప్రదాయ కళారీతి చిత్రాలు, రెండవది ఆధునిక శైలిచిత్రాలు.

ఆంధ్ర దేశానికి చెందిన 47 మంది చిత్రకారులు తయారు చేసిన ఈ సుందర కళాఖండాలు అన్నీ రంగులవే అంటే పనికాదు. రంగుల కోలాహలం, రంగుల ప్రేలుడు, రంగుల సమరం, రంగుల సమ్మేళనం, రంగుల విప్లవం, రంగుల గజిబిజి, రంగుల రమ్యత, రంగుల పొంగు రంగుల గుబాళింపు, రంగుల ప్రకాశం, రంగుల వెలుగు, రంగుల ఉప్పు, రంగుల ప్రతిభ, రంగుల వైశిష్ట్యం, రంగుల వైదగ్ధ్యం, రంగుల పరిమాణాలతో. రంగుల వాహినిలో చూపరుల్ని దిగ్భ్రాంతులను చేసి ఆనందసర్వేవర్ణ చిత్రాలు యివి.

ఆకర్షణలు కొన్ని, తైల వర్ణాలు మరికొన్ని, రేఖా చిత్రాలు మరిన్ని అన్నిటికంటె నీటిరంగుల చిత్రాలే అందంగా ఆకర్షణీయంగా పెద్దవిగా వున్నాయి.

పరిషత్ వారు నాల్గు అత్యుత్తమ బహుమతులు, 12 ఉత్తమ బహుమతులే కాక మరో 20 బహుమతులు కూడా ఇచ్చి ప్రోత్సాహక చిత్రకారుల్ని విరివిగా ప్రోత్సహించారు.

అత్యుత్తమ బహుమతి పొందిన అరసిల్లికి చెందిన ఆంధ్ర యువ కళాకారుడు శ్రీ ఐ. జె. సత్యనారాయణ జానపద చిత్రకారీలతో నీటి రంగులతో చిత్రించిన చిత్రం "దేవాలయానికి" దైవదర్శనానికి వెళ్లడానికి అలంకృతమై, పూజకై పూలు అగరుబత్తులు సారికలాన్ని పుచ్చుకున్న

(మిగతా 5 వ పేజీలో)

సంజయోపాఖ్యానం: 'మారుతీ రుతం'

ఎప్పటికీ తయారుకానికారు!

భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ గారాబుపట్టి, తను కాదుతయారుచేస్తానని పంతు పట్టుకున్నాడు, అనిఅతని వల్ల కాదు, అయినా అతను మొండిపట్టువదలట్లేదు. ప్రపంచ రాజకీయ రంగంలో అత్యున్నత మన దగిన స్థానాన్ని చేరుకున్న తల్లి పదవానికి తనయుని యీ మంకు పట్టే కళంకమైంది చివరకి. అన్నటినుంచి "పెక్కు భంగులు వివేకభ్రష్టసంపాతముల్" అన్నట్టు సాగింది ఈ వ్యవహారమంతా.

మారుతి కార్ల కర్మాగార నిర్మాణంకోసం స్థలసేకరణతో ప్రారంభమైంది తంతంగం. పలు పేర, మధ్యతరగతి కుటుంబాలను నిర్వాసితులను చేసి, కూర్చిన వాళ్ళ కొంపలకు ప్రతిఫలంగా ముష్టి విదిల్చినట్టు నాలుగు పైసలు రాల్చి, ఆ స్థలమంతా ఆక్రమించుకున్నారు. ఈ స్థలమైనా ఎక్కడుందో తెలుసాంటి, రక్షణ స్థానాలకు పక్కనే వుంది సాధారణంగా పారిశ్రమికవేటికి యిచ్చే స్థలం కాదిది. ఈ వ్యవహారమంతట్లోనూ ఆ నాటి హర్యానా ముఖ్యమంత్రి (బన్సీలాల్) గారి జబర్దస్తీ హస్తం వుంది. బన్సీలాల్ జాతీయ రాజకీయాకాశంలోకి ఎమర్జెన్సీ కాలంలో ధూమకేతు సన్నిభంగా రావడానికి వునాది పడిన పుట్టమది.

పెక్కు భంగులు
వివేకభ్రష్ట సంపాతముల్!

అయితే. కారు, అదెంత, చిన్నదైనా కానివ్వండి. వోక్స్ వేగన్ కంటె చిన్నదై కాకూడా. అధునికమైనకూర్చుయంత్రాలు లేనిదే సాధ్యమా!

వాటిని సమకూర్చుకోవాలంటే కనీసం. రు. 50 60 కోట్లుండాలిరదా! ఆ మొత్తాన్ని సమకూర్చుకొనాలంటేనవివర మైనట్ పాజెక్టు రిపోర్టుండాలి. అలాంటి పాజెక్టు రిపోర్టున్నప్పుడే జనం నుంచి తీసికట్టి వాటాలు పోగు చెయ్యడం సాధ్యమవుతుంది. బ్యాంకుల నుండి తదితర ప్రభుత్వ ఆర్థిక సంస్థలనుండి రుణాలు సేకరించడం సాధ్యమవుతుంది.

అయితే. అటువంటి ప్రాజెక్టు రిపోర్టు తయారుచేసే యోగ్యత సంజయ్‌గాంధీకి లేదు అనిఅతను కాదు యింజన్ డిజైనుని తయారు చెయ్యలేడు దురదృష్టవశాత్తూ, ఇంజను లేంది కారు నడవదా యి రి. ఇందులోనం సంజయ్‌ని నిందించి ప్రయోజనం లేదు ఎందుకంటే మొత్తం కారు బాడీ అటుంచి, కారు యింజనును తయారు చేసే సాంకేతిక విద్యారంగాని, బుద్ధికుశలతగాని అతనికి లేవు పాపం! విజయశాంతి కొల్పగాయిడిపోకుండా సంజయ్‌క్షణపోరాడుతున్నాడంటూ ఇతని రెండోస్థానంలో వ్యవహరిస్తూ మేగతైన స్థలాలూ, అనేకవార్తలూ, కథనాలూ వెలువడ్డాయి. కారైతే, ముఖ్యమైన ఒక వార్త వెలుగులోకి రాకుండా వుండిపోయింది. అక్కడి అయన తన కోర్కెను పూరిచెయ్యలేదని, శిక్షణ పొందకుండానే యింటికి తిరిగొచ్చాడనీ, మళ్ళీ ఇంగ్లండు వెళ్ళి రోల్సు రాయిస్ కర్మాగారంలో శిక్షణ పూర్తిచేసి రావలసిందిగా ఎవ్వరూ, చివరికి ఆయన తల్లినైతం అతన్ని ఒప్పించలేక పోయారన్నదే ఆ వార్త.

కర్తవ్యపాలనాదీక్ష నాస్తి
ధూర్త ప్రవర్తన జాస్తి!

అన్నట్టు, సంజయ్ వ్యక్తిత్వంలో యిదో ముఖ్యలక్షణం: కష్టమైన ఏ కర్తవ్యాన్నీ అతను నెరవేర్చలేడు. మన దేశంలో ధనవంతుల తమ బిడ్డల్ని సాధారణంగా డెహ్రాడూను లోని, దూన్ పబ్లిక్ స్కూలుకి విద్యా బుద్ధులకోసం పంపుతూ ఉంటారు. అలాగే సంజయ్‌ని కూడా అక్కడికి పంపారు. అయితే సంజయ్ ఆ స్కూలులో తన చదువు పూర్తిచెయ్యలేక పోయాడు.

అందుకు పెద్ద కారణమేమీ లేదనుకోండి - అలవి చిలవ వ్యవహారాలను దిగి, కాస్త రౌడీతనం ప్రదర్శించడంతో ఆ స్కూలు నిర్వాహకులు అతన్ని స్కూలు నుంచి ఇహిష్కరించారు. అప్పటి నుంచీ రౌడీతనమన్నది ఒక వేదంగా అతని వ్యక్తిత్వంలో ఒక భాగమైపోయింది.

స్కూల్లో చదువుకుంటున్న రోజులలో వెలవల కొచ్చిన సంజయ్. ఢిల్లీలోని తన యువ మిత్రులతో కలిసి కార్లదొంగతనంగా ఎత్తుకుపోయి కారులో విహారం చేస్తూండేవాడు. ఓమారు వాళ్ల మంచు కొట్టి ఓ పెట్రోలుబంకులోవున్న జనాను పై జబర్దస్తీగా చెయ్యిచేసుకొని డిక్కి చెల్లించకుండా బయంతాన పెట్రోలు పోయించమని టెంగు రంగామంటూ వెళ్ళిపోయాడు ఆ గలబాలో పెట్రోలు బంకు మేనేజరు గాయపడ్డాడు. యీ వ్యవహారం పోలీసులదాకా వెళ్ళింది. కానైతే పెద్దల పిల్లలు యిందులో యిరుక్కున్న కారణంగా కేసుమాఫీచెయ్యబడింది. సంజయ్‌ని, అతని స్నేహితుడొకడిని ఆ మధ్యనటి ఉదయమే కాశ్మీరుకు లోలేశారు. ఈ రెండో మిత్రుడు కారుప్రమాదంలో బాగా దెబ్బతిన్నాడు. అతని మొదడుకి కొద్దిగాయమైన గాయమే తగిలింది. అతను మరణిస్తే కారు, పాడైతే ఎమర్జెన్సీ కాలంలో ప్రధాని ప్రత్యేక నిధి అయిన మహ్మద్‌యూనస్ కొడుకు.

ఉరూ వాడుకలో అనే అమెరికా ఇజీకోడ సంజయ్ ఒక బ్రహ్మచారి. అయ్యాడు. ఇదివరకాంగ్రెస్ నేతలాన్ని ఒక అస్త్రంగా వినియోగించిన ఈ ఉదాహరణ మహారాష్ట్రలోనూ, ఆంధ్రలోనూ మన్నికైన స్నేహితులని నమ్మిన ఆ ఇందిరమ్మ యొక్క యజమానులు అతనికి ఆరనగా ముప్పయి పెళ్లి చేసుకోవాల్సి వచ్చింది. సంజయ్ భార్య భాయిలు క్రింద రక్షణ పొందిన అర్జున్‌దాసు గూండాలు ఢిల్లీలోనిపేదలుపడుపుషాపులజోలను అమ్మివిల్లరగా రక్షకులనుఅవలంబించి బెదిరించి కాలాదిరూపాయలు పోగేసుకున్నారన్న వార్తలు వ్యాప్తిలో వున్నాయి. సంజయ్ రాజ్యంలో ప్రజా జీవితశిఖరాగ్రానికి అధిరోహించిన పెద్దలుకి మచ్చుతునక వంటివాడీ అర్జున్‌దాస్.

కార్లబేహారి కావాలన్న సంజయ్ కోర్కె అర్జున్‌దాసు తుక్కుకార్లషాపులో తీరలేదు. అందుకని, కారును తను స్వయంగా తయారు చెయ్యలేకపోయినా, పాలాం విమానాశ్రయం నిర్మాణంలో, గుర్గావ్ రోడ్డు మీద, వలవుకు సామాన్య ప్రజల్ని పారద్రోలి బన్సీలాల్ తనకి దక్కేలా చేసిన స్థలంలో కార్ల కర్మాగారాన్ని నిర్మించడానికి పూనుకొన్నాడు సంజయ్. చుట్టూ ఎత్తైన ముళ్ళ తీగ దడికట్టబడిన విశాలమైన ఆవరణలో నిర్మాణ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. సంజయ్ మిత్రులైన నరేనన్‌సింగు, సాగర్‌సూరి, మరికొందరు దుస్సాహసికులు యీ నిర్మాణానికి పూనుకున్నారు. ప్రధాని ప్రియపుత్రుడికి సన్నిహితులైతే అధికార దుర్వినియోగానికి పాల్పడేవారన్న విమర్శ ముందుగా వినవచ్చింది. ఇదంతా ఎవరికి తెలియదు? అయినా అర్జున్‌దాసు, ఢిల్లీలో పేదల మోసగాడా ఇయ్యకుడు. ఆ అర్జున్‌దాసు సంజయ్‌గాంధీకి సన్నిహిత మిత్రుడయ్యాడు. ఇందులో వింతేమీ లేదు. ఇదివరకు ఆదిరోహించిన పెద్దలు కాంగ్రెస్ నాయకులు కూడా ఎమర్జెన్సీ కాలంలో ఈ అర్జున్‌దాసు మాటకి తిరుగు లేదంటే చిరాకులు. అనేక మార్పుల్లు అతని 'అదృష్టదేవత'లోకి వచ్చాయి. పాపం ఇరవాల్సిన అవసరం వచ్చినప్పుడు కాంగ్రెసు పార్టీ పేర వసూలు చెయ్యబడిన నల్లడబ్బునుంచి తరలించబడినదే దీనిలో ఎక్కువ మొత్తమని తెలియవస్తోంది. కాంగ్రెసుపార్టీ నల్లధనాన్నిలా మారుతి కంపెనీకి తరలించడమన్నది ఇందిరా గాంధీ ఎరుకలో, ఒప్పుదలకొనే జరిగిందన్నది యిక్కడ గమనించాల్సిన అంశం.

మారుతి కంపెనికి యితరత్రా కూడా పరికొన్ని మొత్తాలు సమకూర్చబడ్డాయి. మొదటగా ఒత్తిడిచేసే ఎత్తుగడలతో డాలియం చెయ్యబడిన బ్యాంకులనుండి పెద్ద పెద్ద రుణాలు యిప్పించడంద్వారా అనూహ్యంగా పెద్ద భాగం సెంట్రల్ బ్యాంకు నుండి దండుకోబడ్డాయి. చివరికి పరిస్థితి ఏ దశకు వెళ్ళిందంటే, రిజర్వు బ్యాంకుతో బాటు మొత్తం బ్యాంకింగు వ్యవస్థ, యీ బూజుకపు కార్ల కంపెనీ కిక చిల్లర్వత్యకూడా అడ్వాన్సుగా యివ్వరాదనే దాకా వెళ్ళింది. మారుతి కంపెనీ కిక అడ్వాన్సు లేమీ ఇవ్వద్దనీ, అలా చేస్తే ఆర్థిక సంక్షోభం వస్తుందని జాతీయం చెయ్యబడిన బ్యాంకు అన్నింటికి రిజర్వుబ్యాంకు ఆదేశాలు పంపించింది.

విద్యార్థుల రంగప్రవేశం

అవునూ, ఈ దశలో, విద్యార్థుల రంగప్రవేశం చేశారు. చిన్నచిన్న అనేక కంపెనీల పేర్లకూ విద్యార్థులు మారుపేర్లు పెట్టుకుపోయారు. వీటిలో బాలాపరక విద్యార్థుల చెందిన బినామీ కంపెనీలే. దానితో, మారుతి కంపెనీ మీదా, సంజయ్ గాంధీపైనా, సాక్షాత్తూ అధికార కేంద్రం పైనా విద్యార్థుల పట్టు నానాటికి పెరగసాగింది. అస్త్రాల దుష్ప్రయోగమే, లాభాల దుష్ప్రయోగమే, విద్యార్థులు యీ నాలుగు సంవత్సరాల్లోనే భారతదేశంలోని వ్యాపార సంస్థల్లో కెల్లా మొదటి మొదటి స్థానాన్ని చేరుకున్నారు. ఇదెలా యాదృచ్ఛికమైన విషయం కాదన్న అంశం గమనార్హం.

ఈ లోగా, యువరాజు వారి అత్యవసరకర్యం లేకపోలేదు. కొంపకు దుడుకు తనానికి తల్లి గద్దె మాతృప్రేమ లోచ్చాయి. ఆతరువాతంతో, అర్థికమంత్రి పెట్టుపెట్టిందాకనూగాని, రిజర్వు బ్యాంకు అర్థిరిస్తు గాని సహించలేని పిచ్చ కొట్టుకొనాడు. ప్రధానిగారి రిజర్వు బ్య

ప్రకృతి ఒడిలో...

సవరల జీవన సరళి

పి. వెంకటేశ్వర్లు

[గిరిజనులు మన సమకాలీన పూర్వీకులు. వారిలో మనపూర్వీకులను చూడగలం. వారిలో మన నాగరికతా పునాదులున్నాయి, మన మతం, సంస్కృతి, అవగాహనల పునాదులు వున్నాయి.

సవరలు గిరిజనులు. వీరు దక్షిణ భారత దేశములోని ఆంధ్ర ప్రదేశ్, ఒరిస్సా, రాష్ట్రాల సరిహద్దులు కలిసిన చోట కొండలలో, లడపులలో వున్నారు. ఈ పుస్తకంలో వారి జీవిత విధానాన్ని పరిశీలించడం జరిగింది.

వారిదొక ప్రత్యేకమైన సంస్కృతి. తెలుగు. ఒరియా జాతుల ప్రజల నాగరికతతో సంబంధం లేని నాగరికత వారిది. వారిని పరిశీలిస్తే మన చరిత్రకారులు సవరలు కొత్త రాతియుగంలోవున్నారని అనవచ్చు. కానీ బయటి సమాజం ప్రభావం చేత వారు యినుప పనిముట్లు, నాటుతుపాకీలు వాడుతున్నారు. గొప్ప, నీచ తారతమ్యం కూడా వారిలో ప్రాథమిక దశలో వున్నది. నృత్య, సంగీతాలతో ఉత్సాహభరితంగా వున్నది వారి జీవితం. అతి అమాయకంగానూ, మూఢముగానూ, వున్నాయి వారి మత సాంప్రదాయాలు. వారి భాష వినటానికి యింపుగా వుంటుంది. భారత దేశ ప్రజల సాధారణ సంస్కృతి ప్రవాహంలో ఈ ఉపనది మిళితమైన రోజున వీరి ప్రత్యేకత గతి యేమిటో అని పిస్తుంది.

ఈ పరిశీలనలో యేమయినా తప్పులు ఉన్నట్లు కనుగొంటే రచయిత దృష్టికి తెచ్చి రచయిత కృతజ్ఞతలను పొందగలరు. ఈ రచనకు ఆధారం సవర మిత్రులే గాని యే గ్రంథమూ కాదు.]

సవరలము ఖరవళికలు

అంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రములు కలసిన చోటఫున్న తూర్పు కనుమలలో సవరలు నివసిస్తున్నారు అంధ్రలోని శ్రీకాకుళం జిల్లా, ఒరిస్సాలోని కోరాపుట్, గంజాం జిల్లాలలో ఈ ప్రాంతంవుంది ఆ ప్రాంతం అంతా దట్టమైన అడవులు కలిగిన కొండ ప్రాంతం. వర్షాలామెండు. ఈ కొండలలోని తీటలు, మెట్టెర్లకు దిగువలో వీరి గ్రామాలు వుంటాయి. వీరికి స్వంత భాష సవరభాష వున్నది.

శ్రీకాకుళం జిల్లాలోని సవరల జనాభా 78,000 మంది.

కొరాపుట్ జిల్లాలో సవరల జనాభా — మంది.

గంజాం జిల్లాలో సవరల జనాభా 73,00 వుంది.

వీరు ఇక్కడ ఏ కాలంలో స్థిరపడ్డారో వారికి తెలియదు. భూమి పుట్టినప్పట్లనుండి మేము ఇక్కడే వున్నాం' అంటారు. వీరి పూర్వీకులు యెక్కడ? ద్రావిడులా, మంగోలాయిడ్ జాతివారా. ఆస్ట్రేలాయిడులా తెలుసుకోవలసివుంది. ఆర్యులు మాత్రం కారని మాడగానే తెలుస్తుంది.

వీరి శరీరచ్ఛాయ బ్రౌను. అంధ్రులు వున్నట్లుగానే నలుపునుండి ఒకమోదిరివెలుపు వరకూ రంగులను గలిగి వున్నారు. ముఖాలాని ఆకారం తెలుగువారికిభిన్నంగావుంది. అస్సాం, ఇండో-చైనా ప్రాంత జాతుల (మలయా,వీత్నాంవగైరా) పోలికలున్నాయి వెడల్పాటి పొట్టి ముక్కులు చిన్నగెడ్డాలు, వెడల్పయిన కణతలు మంగోలియా జన (కళ్ళమీద ఉబ్బెత్తుగా వుంటుంది) కలిగి వుంటారు, మూతి మీద, మూతి కింద గెడ్డం కొంచెం మాత్రమే వల్లగా వెంట్రుకలు మొలుస్తాయి. దవడల మీద వెంట్రుకలు పెరగవు. శరీర మంతటా గూగా వీరికి రోమములు తక్కువే. ఛాతీ మీద వెంట్రుకలు వుంటాయి పల్లటి, మృదువైన, ఉంగరాల జుట్టులే యెక్కువ మందికి వుంటాయి.

పితృ స్వామిత్వం

వీరు కుటుంబాలలో జీవిస్తున్నారు. మగవాడికి పెత్తనం. ఇళ్ళపేర్లు యెప్పుడు వున్నాయి వీరి ఉత్పత్తి కుటుంబపరంగానే వుంటుంది. వ్యవసాయం, పశుపోషణ, అడవి సంపద, వేట, చేత పనిముట్లు పునాతన అలవాట్లకు చిహ్నంగా సమిషీగా (అధిక కుటుంబాలు, లేక రెండు మూడు గ్రామాల వారు) వేటకు వెళ్ళడం ఇప్పటికీ వుంది. వ్యక్తిగతంగానూ వెళుతుంటారు.

విలువిద్యా నిపుణులు

వేటకు పిల్లలుంటూనూ, బల్లెములూ, రాళ్ళను, గొడ్డలినీ, నాటు తుపాకిని ఉపయోగిస్తారు. (తుపాకిని 'బాణ') అంటారు.

బాణాన్ని వెదురుబద్దలోనూ, బాణం పుల్లలను ఒక రకం రెల్లుగడ్డి లాంటి పూసలతోనూ చేస్తారు బాణం పుల్లకు ముందున ఇనపరేకునూ, వెనుక నెమలి ఈకను అమరుస్తారు విలు విద్యలో వీరు మంచి నేర్పరులు. ఇంచు మించు మనవారందరికీ అలవాటే.

వీరి ప్రాంతంలోని అడవులలో నివసించే చిరుతపులి, దుప్పి, కణుపు, ఎడువంది, అడవిపంది, ఎలుగుబంటి, కొండ మేక, కొండముచ్చు, కోతి, కుందేలు, ఉడుము, పాములు, నెమలి, అడవికోళ్ళు, ఎలుకలు, వివిధరకాల పక్షులను, చేపలను వీరంతను వేటాడుతారు.

వీరు అన్ని ప్రాణులనూ తింటారు కానీ వీరు కుక్కలను సక్కలను, తోడేళ్ళను, తాంధంను, ఊరవిల్లులను, కప్పలను తినరు. మామిడిచెట్టుమీద వుండే చీమలనూ, వాటి గుడ్లనూ తింటారుగాని చెద పురుగులను తినరు. ఈతచెట్టును దొలిచే పురుగులను తింటారు.

కొన్ని సందర్భాలలో వేటకు సామూహికంగా వెళతారు. అంటే కొన్ని కుటుంబాలవారు, కొన్ని గ్రామాలవారు వేటలో స్త్రీలు మాత్రం పాల్గొనరు. వేటలో పాల్గొనిన వారందరూ సమానంగా పంచుకొంటారు. ఆయుధంతో జంతువును చంపినవాడికి కొంత ఎక్కువ వాటాయే యిస్తారు వేటలో పట్టిన మాంసాన్ని అక్కడే వండి తినేస్తారు. ఇంటికి తీసుకుపోరు.

వర్షాకాలంలో అడవి చేలలో కొండ మేకలు, కణుపులు, అడవి పందులు, దుప్పులు మొదలగునవి దొరుకుతాయి తడి నేల మీద కనిపించే పాదముద్రలను చూసుకుంటూ వాటి జాడలు తెలుసుకొని వేటాడుతారు

వేసవి కాలంలో నీరు ఎండిపోగా మిగిలిన బురదగుంటలలో చేపలను పట్టుకొని మొత్తం మీద సంవత్సరం పొడుగునా యేదోఒకవేట చేస్తూనే వుంటారు.

మానవుని లాలియంత్రాలు

వీరు వేటకి ఉపయోగించే బాణాన్ని, రకరకాల మీటలను, ఉచ్చులను మానవుని మొదటి యంత్రాలుగా భావించవచ్చు వేటలో వీరు వుపయోగించే యంత్రాలనూ, ఉపాయాలనూ పరిశీలిద్దాం

ఎలకలు పట్టే మీట

మీటలు: కమ పెంపుడు జంతువులు కొరకు అడవి మృగాలు వస్తున్నట్లు పసిగట్టితే ఆ ప్రాంతాలలో మీట ఎర్పాటు చేస్తారు తుపాకీతోగాని, బాణంతోగాని మీట పెడతారు. దాని ఎదురుగా మేకపిల్లని కట్టి వుంచుతారు. దాని చుట్టూ చిన్నకాపు కంచె కడతారు. మేకపిల్ల కోసం వచ్చిన అడవి జంతువు ఆ కాపుకు తగలగానే అవటికి గురిపెట్టబడివున్న తుపాకి మండి తూటా వచ్చి తగులుకుంటుంది. లేదా బాణంపుల్ల మనిషి అవసరంలేకుండా ఇలా మీట ఎర్పరుస్తారు.

ఎలుకలను పట్టడానికి కూడా ఒకరకం మీట చేస్తారు. రాళ్ళు, వెదురుపుల్లలతో దీన్ని చేసి ఎలుకలకు ఎరగా ధాన్యపుకంకులకు తగిలించి వుంచుతారు. ఎలుకవచ్చి ఆ గింజలను కరవడంతోనే దాని మీద ఆ రాయి పడిపోతుంది. రాయికి దవ్వున్న ఎలుక చిక్కిందన్నమాటే. కొన్నిరకాల పక్షులకు గూడా యీ రకం మీటలను వాడుతారు.

పంకపుల్లలు: పక్షుల వేటకు వాడే పద్ధతులలో ఇదొకటి. పుమాడు అనుగు పొడువున కొన్ని పుల్లలు నన్నని వెదురు పుల్లలు. చేస్తారు. వాటికి నానెట్టు నుండి తయారు చేసిన వాడను వండి తయారు చేసిన జంకను పూస్తారు. ఆ పుల్లలను చెట్ల చిటారు కొమ్మల రెమ్మలకు గుచ్చుతారు. వాటిపైకి వచ్చిన పక్షుల రెక్కలకు ఆ జంకపుల్ల అంటుకోగా పక్షులు గిలగిల కొట్టుకొని నేలకు పడిపోతాయి. చెట్టుకింద కాపుకు కూచున్నవారు వాటినిపట్టుకుని బుట్టలో వేసుకొంటారు.

ఉచ్చులు, ఉరులు: పక్షుల పిల్లలుగాని, గుడ్లుగాని వున్న పట్టుమీద, గూడులమీద చిన్న కొమ్మను వంచి రెండు వుచ్చులను అమరుస్తారు. తల్లిపక్షివచ్చి ఆ వుచ్చులగుండా దూరి పట్టుమీదికి వెళ్ళగలిగి వచ్చినట్లుగా చేస్తారు. తల్లి పక్షి అలా దూరేటప్పుడు దాని మెడ ఒక వుచ్చులో ఇరుక్కుంటుంది.

నేలవుచ్చులు: కొమ్మలనీకాదుండా నేలమీద గూడా ఉచ్చులను అమర్చే పద్ధతులున్నాయి. నెమలి పిట్టలు, అడవికోళ్ళు, చురాయికోళ్లు వగైరా పక్షులకు నే మీదనే ఒక సర్కిల్ వలె ఉచ్చులు అమర్చి ఆ సర్కిల్ మధ్యలో దొన్న గింజలు వేస్తారు అవకాశాలు ఆ ఉచ్చులలో ఇరుక్కొని దొరికిపోతాయి.

మరో పద్ధతి ఒకటుంది. అడవి కోడిపిల్ల దొరదాన్ని అది పుంజయ్యేదాకా పెంచి దాన్ని దొన్నగింజల ఇదులుఅవుచ్చులమధ్య వుంచుతారు. ఆ అడవి కోడిపుంజుతో కలవడానికి వచ్చే అడవి కోడిపెట్టలూ, దానితో పోరాడానికి వచ్చే అడవికోడి పుంజులూ ఆ వుచ్చులో ఇరుక్కుంటాయి. వాటిని పట్టుకుంటారు.

ఎముకబెజ్జం: ఉడుములపట్టే పద్ధతొకటుంది. ఉడుము తన దొరియలో దూరిపోయిం తర్వాత దాని దొరియముందు ఒక రంధ్రం చేసి వెరల్సాంటే ఎముకను అమరుస్తారు. సాధారణంగా ఎవరూ యెముకను వాడరు. ఆ ఉడుము తన దొరియలోనుండి బైటకు వచ్చేటప్పుడు ఆ ఎముకలోపలికి అది తన తలనూ, ముందరి కాళ్ళనూ దూర్చి అవస్థపడుతుంది ఎటూ కదలలేని ఆ ఉడుమును పట్టుకుంటారు

ఎరు: వీరు పక్షులను పట్టుకొనే విధానం ఒక పద్ధతి ఒక కర్రను ఒక బల్లి పిడిచి దాన్ని వీరు కొమ్ముండు పిడతారు. వీరు బల్లిని, ఆ కర్రనీ తన కాళ్ళతో పట్టుకోగానే ఆ కర్రని తీసుకొని బల్లిని పట్టుకొనివున్న వీరని పట్టుకొంటారు.

పొగ పెట్టుట: ఎలుకలు. పాములు ఉడుములు, అడవులు, వున్న దొరియలలోని, పెద్ద జంతువులు దాగి వున్న గుహలలోన పొగ పెడతారు, ఎండుగడ్డులు కుప్ప వేసి దానిలో నిప్పులు వేసి ఆ పొగ దొరియలలోకి వెళ్ళేటుగా విసురుతారు. పొగకి ఊపిరి సలపక తప్పనట్లు. బయటికి రాగా ఆ జంతువును పట్టుకుంటారు.

మాటు: ఎవరన్నా అడవి జంతువు వలవాటు చెట్టు దగ్గరికి గాని, చేను దగ్గరికి గాని నీటి దగ్గరకు గాని వచ్చుతుందని, గమనిస్తారు. అది వచ్చే వేళను గమనిస్తారు. అలాంటి వేట మాటు గాచి బాణంతోగాని, తుపాకితో గాని దాన్ని చంపుతారు. ఇది అతి సాధారణంగా జరిగే వేట వారు మాటు గాయడానికి తగిన సమయములేక పోతే చల్లఅడవులతోనూ కొమ్మలతోనూ ఒక మచుగడను తయారుచేసుకుని దానితో మాటు గాస్తారు.

గుహలూ మొదలైన పిట్టలను రాళ్ళి పూడు పుకాం వేసి చెట్టు రేంది పెట్టిగా బిగ్గరగా చెప్తాడు. ఒక కర్రను వెలిగించి దివిటీ [కాగడా] మెలుగులో అదాలలో ఆ పక్షులను వేటాడతాడు. ఈ వెలుగు బుచ్చులను వాడతారు. లేదా ఇనప ముల లేవి దీపం చుట్టూ అమరుస్తారు.

ఇలాగే అనేక రకాలయిన ఉపాయాలు వుపయోగిస్తారు. వేటాడితాడు ఈ వేటలను వ్యక్తిగతంగానూ సమిషీగానూ చేస్తుంటారు. వీరి [illegible] వారు అంటారు [illegible] తుపాకిని "బాణ" అని అంటారు.

విద్యావ్యవస్థను వేధిస్తున్న రుగ్మతలు

ఈనాడు విద్యారంగం సంక్షోభంలో పడిపోయి వున్నది. ఈ సంక్షోభం ద్విముఖమైనది. పెట్టుబడి పంథా పరిధిగా మొత్తం దేశాన్ని ముంచివేసిన సార్వత్రిక సంక్షోభంలో యిది ఒక భాగం. పరిసరాలు, ప్యూపిల్, స్థితిగతులు విద్యా వ్యవస్థకు తీవ్రమైన మార్పులు చేసేందుకు విముఖత కూడ యీసంక్షోభానికి ఒకకారణం. మార్పు అనైతే యిటీవల కొన్ని ప్రయత్నాలు జరిగినప్పటికి యిది ఏమాత్రం సరిపోని విధంగా వున్నాయి. పైగా మొక్కుబడి ప్రయత్నాలు గానే మిగిలి వున్నాయి

నిష్పక్షపాతమైనవిద్యారంగంచేపట్టవలసిన సమాజ అవసరాలను తీర్చాలంటే విద్యావ్యవస్థనుసంస్కరించటం, పునర్వ్యవస్థీకరించటం అవసరమనేవిషయంస్వాతంత్ర్యానంతరం నష్టపడ్డారు. తరువు ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనేక కమిషనులు అనేక లోపాలను పొర్కు చూపాయి, వాటి పరిష్కార మార్గాలను సూచించాయి అయితే ప్రభుత్వం విద్యా వ్యవస్థను ఎమూలగా పునర్వ్యవస్థీకరించే పనులు అరకొర చర్యలు తీసుకున్నది. అలాగే విద్యా సంస్కరణలను అరకొరగా చేపట్టింది

1964 లో ఏర్పాటు చేసిన కొఠారి కమిషన్ తన నివేదికలో విద్యారంగంలో చేపట్టవలసిన అవశ్యకతను నొక్కి చెప్పింది

"ప్యూపిల్, సాంప్రదాయక సమాజ పరిధిలో నాగరికత్వానికు పరిణామ అవసరాలను తిర్చేందుకు రూపొందించబడిన ప్రస్తుత విద్యావ్యవస్థలో అధునాతన ప్రజాతంత్ర, సోషలిస్టు సమాజ అవసరాలను తీర్చాలంటే సమూలమైన మార్పులు చేయవలసి వున్నది. విద్యారంగం ఆస్థులు, దాని స్వభావం, బోధనా పద్ధతి కార్యక్రమాలు, విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల శిక్షణ మొదలైన వాటికి సంబంధించి యీ మార్పులు జరిగాలి" అని కొఠారి కమిషన్ తెలిపింది.

ఇదింతా జరిగి, తర్వాత కూడా సమస్య యొక్క తీవ్రత, త్వరితంగా మార్పులు చేయవలసిన అవసరాన్ని గుర్తించే బదులు దివాకోరు ధోరణం కొనసాగించే నిర్లక్ష్య వైఖరిని అనుసరించటం జరిగింది. విద్యను పరిమితం చేయటం, విద్యా సంస్థల సంఖ్యను స్థంభింప చేయటం వంటి చిట్కాలు గురించి చెప్పటం జరిగింది.

ప్రగతిశీల మార్పులు కొరకు వత్తిడి వస్తున్నప్పుడు డిమాండ్ దృష్ట్యాను, పాఠశాలలు, కాలేజీల్లో పెరుగుతున్నఖర్చుతో దృష్ట్యాను, పరిణామ సమాజ అవసరాలను తీర్చడంలో ప్రస్తుత విద్యా వ్యవస్థ పదే పదే విఫలం చెందిన దృష్ట్యా చివరకు ప్రభుత్వం విద్యపై దాడియే ఎదానాన్ని ప్రకటించింది. సమాజంలో విద్యా వ్యవస్థను మార్చాలని చూస్తారు, లయితే ఇక్కడ కూడ తీవ్రమైన మార్పులు జరుగుతత్వరితగతిన మార్పులకు ప్రాధాన్యత నివ్వటం జరిగింది.

ప్రాథమిక విద్యకు సంబంధించిన తరిగిన నీతులు ఘోరంగా వున్నాయి. అవసరాలకు తక్కువగా ప్రాథమిక పాఠశాలలు వుండడమేగాక, వున్న వాటిలో కూడా పిల్లలు బూర్యుపెందుకు కనీస సౌకర్యాలు లేవు. వాటిని సక్రమంగా నిర్వహించటం లేదు. ఉపాధ్యాయులు, విద్యార్థుల నిష్పత్తి చాలా ఎక్కువగా వున్నది. ఉపాధ్యాయుల పరిస్థితులు హృదయ విదారకంగా వున్నాయి.

వాస్తవికత విలువలకు దూరంగా వున్న పాఠ్యాంశాలు మొదలయిన వాటి గురించి ఎంత తక్కువగా చెబితే అంత మంచిది. వ్యవహారం పెద్ద యెత్తున వున్నది.

1971లో మొత్తం జనాభాలో అక్షరాస్యుల సంఖ్య 29.24 శాతం మాత్రమే. ఈ సంఖ్య 1961లో 24 శాతం వుండగా, 1951లో 16.6 శాతం వున్నది. అక్షరాస్యులు ప్రధానంగా పట్టణ కేంద్రాలలో కేంద్రీకృతమైవున్నారు. మహిళలలో అక్షరాస్యత యింకా తక్కువగా వున్నది. వారిలో 18.44 శాతం మంది మాత్రమే అక్షరాస్యులు.

పది సంవత్సరాలలో అంటే 1966 నాటికి అందరికీ ప్రాథమిక విద్యా సౌకర్యం కల్పించాలని రాజ్యాంగంలో నిర్దేశించవున్న వస్తుకి వచ్చిన్నా యీరోజు ఇలా వున్నది.

మాధ్యమిక విద్యా ఎక్కడికి యిందుకు భిన్నంగా ఏమీలేదు. ఉద్యోగాధివృద్ధిలో సామాజిక మార్పులో విద్య సానుకూల పాత్రను నిర్వహించాలంటే మాధ్యమిక విద్యను పునర్వ్యవస్థీకరించాలని, వృత్తి విద్యా రీతిలో వుండాలని చెప్పటం జరిగింది.

అయితే జాతీయ విద్యా ఎడోపదసంస్థ చెప్పినట్లుగా "యీ మార్పులన్ని అంగీకరించటానికి, అమలుజరపటానికి అమలు పెట్టటానికి మధ్య అనేక కష్టాలున్నాయి"

10+2+3 పథకాన్ని గురించి చర్చించేందుకు చాల సమయాన్ని ఇచ్చుపెట్టటం జరిగింది. అయితే యీ పథకాన్ని అమలు పెడదామనివచ్చేప్పటికి అవసరమైన సన్నాహాలు మృగ్యమయ్యాయి. అనుభవాలను తగినరీతిలో విద్యాసంస్థలు పరిశీలించటం, పాఠ్యాంశాలను సవరించడం వంటివి యింకా చేపట్టవలసే వున్నది.

విద్యా సంస్థలకు, అధ్యాపకులకు ఎంపిక ప్రక్రియ లోపాలు, ఎక్స్పీరియన్సు సమస్యలు కూడా యీ ఎపకం విజయవంతం కావాలంటే చాలా అవసరం. అయితే యీ సంబంధాలు యింకా ఎర్పాటు చేయవలసిన స్థితిలోనే పరిస్థితి వున్నది,

దాదాపు అందరిలాగ అవసరాలకు అనుగుణంగా విద్యను సవరించటం, విద్యా ప్రకారాలను, మానవశక్తి ప్రణాళికను

ప్రణయ్ రంజన్ తివారి

ఎకం చేయటం వంటి చర్యలు తీసుకోవలసి వున్నది.

97.1 శాతం పిల్లలకు ప్రాథమికవిద్యా సౌకర్యాలున్నాయని ఈనాడు ఎర్పడుత్వం చెబుతున్నది, అయితే 6-11 సంవత్సరాల మధ్య వయస్కులలో 87 శాతం మంది మాత్రమే పాఠశాలలో వున్నారు. వీరిలో 40 శాతం మందిమాత్రమే బడిన తరగతిదాకా వుంటున్నారు. 60 శాతం మంది బడిన తరగతి చేరుకోనేలోపల డాయుకుంటున్నారు.

గ్రామీణ ప్రాంతాలలో వీరి సంఖ్య చాల ఎక్కువగా వున్నది. అఖిలభారత సర్వే ప్రకారం గ్రామీణ పాఠశాలలో చేరే వారిలో 37.77 శాతం మంది ఒకటవ తరగతిలో చేరుతున్నారు. బడివతరగతి నుండి యం చూస్తే 10.87 శాతం మంది మాత్రమే చేరుతున్నారు. ఈ అంతరాలను ఎట్టగా, గ్రామీణ ప్రాంతాల మధ్య విద్యనీతి చూస్తే పట్టణప్రాంతాలలో ఒకటవ తరగతిలో 27.53 శాతం బడివతరగతిలో 15.10 శాతం చేరుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఒకటవ తరగతిలో 40.36 శాతం, బడివతరగతిలో 9.68 శాతం చేరుతున్నారు.

1974-75 సంవత్సరంలో 6-11 సంవత్సరాల మధ్య వయస్సు వున్న 6.45 కోటిమంది పిల్లలు పాఠశాలల్లో వున్నారు. 11-14 సంవత్సరాల మధ్య వయస్కులు స్కూలులో 1.68 కోట్లమంది మాత్రమే వారిలోనల్లో వున్నారు.

విద్యా పొరపాట్లు వృధా కాకుండా నిరోధించేందుకు గట్టి చర్యలు తీసుకోవలసిన అవసరం వున్నది. పేద విద్యార్థులు తమ చదువును కొనసాగించేందుకు ప్రోత్సాహంగా గట్టి చర్యలు తీసుకొని ఎక్కువ యీ సమస్య పరిష్కారం కాదు.

సమగ్ర విద్యకు అభ్యర్థులను ఎంపిక చేసే పద్ధతి ప్రస్తుతమున్న పద్ధతులు, పరీక్షలు చాల ఎక్కువగా ధనవంతుల పిల్లలకే అనుకూలంగా వున్నాయి. కేవలం ధనవంతులకే ఇది పరిమితమయ్యే ప్రమాదంవున్నది ఈ సందర్భంగా ఒక్కవిషయాన్ని గుర్తించటం మంచిది. 1973-74 సంవత్సరంలో యూనివర్శిటీల విద్యార్థులలో కేవలం 4.4 శాతం మంది మాత్రమే తగిన వయస్సుని చెందినవారు వున్నారు. వీరి సంఖ్యను 6 శాతానికి మాత్రమే పెంచాలని బడవ ప్రణాళికలో ప్రతిపాదించారు.

మరో జ్యోతి ఉన్నత విద్యకు అభ్యర్థులను ఎంపికచేసే పద్ధతి. ఇప్పుడు ఎంపికచేసుకుంటున్న కోర్సులు విద్యార్థుల అభిరుచికి ప్రతిభకు అనుగుణంలేవు.

విద్యార్థులు పీజులు కట్టే శక్తిపై ఆధారపడి యీ కోర్సులున్నాయి. మానవ శక్తి ప్రణాళిక పేరిట ఎకపక్షంగా సీట్ల సంఖ్య తగ్గించే దోరణులు కనిపిస్తున్నాయి.

పనికిమాలినవిధిగా, బూటకంగా తయారయిన పరీక్షల పద్ధతి ఎంతో విమర్శకు గురయింది. బట్టబయటి విమర్శ యితర అంశాలపై యింత తీవ్రంగా ఎన్నడూ లేదు. కొత్తగా అనుసరించే గ్రేడ్ పద్ధతి కూడా విద్యార్థుల ప్రతిభను సక్రమంగా అంచనా వేసేందుకు దోహద పడదు. ఉపాధ్యాయులు యిస్తాయిపట్టలు, ఇంకా యితర పత్రాలు పద్ధతులు నిష్పక్షపాతమైన పాత్ర వహించేందుకు అవకాశాలు యింకా వుంటాయి, నిర్దిష్ట ప్రశ్నలకు తమంతట తాముగా ప్రశ్నలు రూపొందించి సాధ్యాన్ని "టిక్ మార్క్" ద్వారా సక్రమంగా అంచనా వేయగలము.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి కార్యాలలో విద్యారంగాన్ని చేర్చాడ ఒకవిధ మైనపద్ధతిని ప్రవేశపెట్టారు. పని దేనంలో వున్న విభిన్న సమస్యలకు అనుగుణంగా పుంజేందుకు అవసరమైన చొరవలు చేసేందుకు కొంత మేరకు అవకాశం కలిగించేందుకు స్వేచ్ఛని కేంద్రీకరించారు. అలాగని వక్రంగా దూర ప్రజల పరిస్థితి సాంస్కృతుల అభివృద్ధి దుంపనుకుపడకుండా చేసేందు సమైక్యతను ఎదిస్తుపంతంచేసే పద్ధతి పాటించవలసి వుంది.

ఈ విధాన రీతులు రాబోయే ప్రణాళికల్లో ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇప్పటికే ఎంపికచేసిన పద్ధతి. ఇప్పుడు ఎంపికచేసుకుంటున్న కోర్సులు విద్యార్థుల అభిరుచికి ప్రతిభకు అనుగుణంలేవు.

విద్యార్థులు పీజులు కట్టే శక్తిపై ఆధారపడి యీ కోర్సులున్నాయి. మానవ శక్తి ప్రణాళిక పేరిట ఎకపక్షంగా సీట్ల సంఖ్య తగ్గించే దోరణులు కనిపిస్తున్నాయి.

పనికిమాలినవిధిగా, బూటకంగా తయారయిన పరీక్షల పద్ధతి ఎంతో విమర్శకు గురయింది. బట్టబయటి విమర్శ యితర అంశాలపై యింత తీవ్రంగా ఎన్నడూ లేదు. కొత్తగా అనుసరించే గ్రేడ్ పద్ధతి కూడా విద్యార్థుల ప్రతిభను సక్రమంగా అంచనా వేసేందుకు దోహద పడదు. ఉపాధ్యాయులు యిస్తాయిపట్టలు, ఇంకా యితర పత్రాలు పద్ధతులు నిష్పక్షపాతమైన పాత్ర వహించేందుకు అవకాశాలు యింకా వుంటాయి, నిర్దిష్ట ప్రశ్నలకు తమంతట తాముగా ప్రశ్నలు రూపొందించి సాధ్యాన్ని "టిక్ మార్క్" ద్వారా సక్రమంగా అంచనా వేయగలము.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి కార్యాలలో విద్యారంగాన్ని చేర్చాడ ఒకవిధ మైనపద్ధతిని ప్రవేశపెట్టారు. పని దేనంలో వున్న విభిన్న సమస్యలకు అనుగుణంగా పుంజేందుకు అవసరమైన చొరవలు చేసేందుకు కొంత మేరకు అవకాశం కలిగించేందుకు స్వేచ్ఛని కేంద్రీకరించారు. అలాగని వక్రంగా దూర ప్రజల పరిస్థితి సాంస్కృతుల అభివృద్ధి దుంపనుకుపడకుండా చేసేందు సమైక్యతను ఎదిస్తుపంతంచేసే పద్ధతి పాటించవలసి వుంది.

ఈ విధాన రీతులు రాబోయే ప్రణాళికల్లో ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇప్పటికే ఎంపికచేసిన పద్ధతి. ఇప్పుడు ఎంపికచేసుకుంటున్న కోర్సులు విద్యార్థుల అభిరుచికి ప్రతిభకు అనుగుణంలేవు.

విద్యార్థులు పీజులు కట్టే శక్తిపై ఆధారపడి యీ కోర్సులున్నాయి. మానవ శక్తి ప్రణాళిక పేరిట ఎకపక్షంగా సీట్ల సంఖ్య తగ్గించే దోరణులు కనిపిస్తున్నాయి.

పనికిమాలినవిధిగా, బూటకంగా తయారయిన పరీక్షల పద్ధతి ఎంతో విమర్శకు గురయింది. బట్టబయటి విమర్శ యితర అంశాలపై యింత తీవ్రంగా ఎన్నడూ లేదు. కొత్తగా అనుసరించే గ్రేడ్ పద్ధతి కూడా విద్యార్థుల ప్రతిభను సక్రమంగా అంచనా వేసేందుకు దోహద పడదు. ఉపాధ్యాయులు యిస్తాయిపట్టలు, ఇంకా యితర పత్రాలు పద్ధతులు నిష్పక్షపాతమైన పాత్ర వహించేందుకు అవకాశాలు యింకా వుంటాయి, నిర్దిష్ట ప్రశ్నలకు తమంతట తాముగా ప్రశ్నలు రూపొందించి సాధ్యాన్ని "టిక్ మార్క్" ద్వారా సక్రమంగా అంచనా వేయగలము.

చివరగా మన దేశంలో ప్రజాతంత్ర, సోషలిస్టు విద్యావిధానాన్ని అమలుపరచాలంటే విద్యావ్యవస్థలో ప్రైవేట్ మేనేజ్‌మెంటు లను రద్దుచేయాలి. విద్యను వాణిజ్యంగాను, మత ప్రచారంగాను చూసే స్వార్థపరశక్తులను నిర్మూలించనిదే ప్రజాతంత్ర, లౌకిక విద్యా విధానం ఒక కలగానే మిగిలి పోతుంది.

ఆదివారం చిన్నారి చెమక

"ఏ పండోయ్ రెండూ నిజమేమయ్యా"

మాకారా" అన్నాను హాస్యపుదిగా ఎస్తూ మా మిత్రుడు.

"రెండేమిటి? నిజమేమిటి?" అన్నాను ఆశ్చర్యంగా.

"అదేనండి నినాదాలు. స్లోగన్స్ రెండూ నిజమయ్యాయి"

"రెండేం ఖర్మ, రెండు వందలు నిజమవచ్చు సందర్భాన్ని బట్టి" అన్నాను.

"అది సరే మామూలుగా అయితే కాని ఆపోటీ పార్టీ వాళ్ళు యిచ్చిన స్లోగన్స్ రెండూ ఒకేరకాలు నిజమైతేనే" అన్నాడు, నన్ను ఎగతాళిగా చూస్తూ.

"అలాగా" అన్నాను.

"అంత తప్పుగా అలాగా అంటా రేమి ఒండీ ఎమిటీ అని అడగలేరా" అన్నాడు నా "ఇంటెలెక్చువల్ నవ"ని రెచ్చగొట్టే వాడ్నాగా.

"నే నక్కర్లు పోయినా మీద చెప్పటం మానకుగా" అన్నాను.

"మీ రెప్పుడూయింతే, అ మ్యారియాసిటీ అదీ ఏమి వుంటాయి" అన్నాడు దబాయిస్తూ కానీ పోజు పెట్టి

"సరే పోస్లేండి ఏ రెండూనటా?" అన్నాను.

"అదేనండి ఎమ్మెల్యే లవ్వుడు యిచ్చిన నినాదాలు రెండూనూ" అన్నాడు చెదిరిన ఉత్సాహాన్ని పోగు చేసుకుంటూ

"ఎవరివి" అన్నాను అతనికి ప్రోత్సాహకరంగా.

"కాంగ్రెసు వాళ్ళవి. జనతా వాళ్ళవీనీ" అన్నాడు రహస్యం బయట పెట్టేవాళ్ళాగా.

"ఊఁ అనో, ఆఁ అనో అందామనుకున్నాను గానీ అది ప్రోత్సాహకమయిన మూడ్ యివ్వదని వూరుకున్నాను. అతనే చెప్పాడు.

"కాంగ్రెస్ వాళ్ళే మన్నాడు "సుస్థిరత, విశ్వాసభరిత?" అన్నాడు. జనతా వాళ్ళే మన్నాడు "ప్రజాస్వామ్యమూ, నియంతృత్వమూ అన్నాడు. రెండూ సగం సగం నిజమై మొత్తానికి రెండు స్లోగన్సూ విజయం సాధించాయి" అన్నాడు.

నివరించమన్నట్టుగా చూశాను.

"రెండింటిలోని మాటలూ కలిసి "ప్రజాస్వామ్యమూ నిర్వహణలేకా" అన్న కొత్త స్లోగన్ నిజమయింది" అన్నాడు.

ప్రభుత్వాన్ని పడగొట్టే మేరకే జనతా పార్టీ ప్రజాస్వామ్యం అయితే అది నిజమయింది, అనుకున్నవి అమలులో పెట్టే మేరకు "ప్రజాస్వామ్యా"నికి నడుంలేవటం లేదు. గందరగోళం చిందర వందరగోళం లోయిగా లేనాయి. ఇంతటి విశాలమైన దేశానికి ప్రధాన మంత్రి అయిన వ్యక్తికి తన మంత్రుల్ని తను అనుకున్నట్టుగా నిర్ణయించుకునే సావకాశం కలగటంలేదు అంటే కొట్ల ప్రజల అదృష్టాన్ని ఆరణ్య పరిపాలించే నాయకుడికి అప్పగించుకునే అవకాశంలేదు; అనుకున్నవి అనుకునే సావకాశంలేదు అనుకున్నవి అందర్నీ సంప్రదించాల్సిందే. కానరంచేసే అంటం కాళ్ళ దగ్గరే కనిపిస్తోందన్నట్టుగా ప్రమాణ స్వీకారం రోజునే ప్రభుత్వం బయటపడుతోంది. ఎవరినీ అడక్కుండా అధికారం వినియోగించి అడుక్కి పడి పోయింది ఆ ప్రభుత్వం! అందరికీ అడుగులకు మడుగులొత్తుతూ అధికారమే చేతిలో తీసుకోగలిగిపోతోంది యీసత్యత్వం!

భారతదేశంలో ప్రధానమంత్రిని ఓటుతో ఓడించగల రాజకీయ చైతన్యం సంపాదించారా ప్రజలు? ఎమో! ఎప్పుడైనా ఒక అలోచన ప్రేరేపక వాతావరణం చెందినదే యిది. నిద్రపోతున్న ఇందిరాని అదేలా ఓడించి నట్టే ఇందిరాగాంధీ ఓడిపోయారు.

సరే, కారణాలు చెబుతూనే వున్



"స్నేహం" లో శంకర్, మాధవి

చిత్ర సమీక్ష :

స్నేహం

నిజం పూహరందని ప్రేమలు, ఎడబాటు ప్రయోగాల పేరుతో, గిరగీసుకు లాలు, గారడీలతో జీవితాంతం, వాటిచుట్టూ వున్న సహజ వాతావరణానికి దూరంగా నుదూరంగా ఏ లోకాలకో తీసుకుపోకుండా, జీవితాన్ని ఎదో ఓ కోణంనుంచి కాస్తంత కళాత్మకంగా చిత్రదూపంగా చూపించే దర్శకులు మనకు వేళ్ళమీది పున్నారనటం నిస్సందేహం

అందులో నూ జీవితానికి చాలా దగ్గరగా సహజత్వానికి అతిచేదువగా, కళాదృష్టివల్ల ప్రదర్శిచేస్తూ తెలుగు తనానికి నీరాజనంపట్టు "చిత్రం"ల (చిత్రాల) దర్శకుడు బాపుగారె ననటం విర్వివాదాంశం

అందుకే 'స్నేహం' తీయనిది స్నేహమే నోయ్' అన్న సుధర భావనకు. మానిషోవ నితానికి. మధుపుగాని ప్రతి రూపంగా సాగర చిత్ర "స్నేహం" అలిసుందర, సుకంపన్న కళాత్మకంగా మన బొమ్మల మనిషి" చేతిలో, మన లెదుగు దర్శకుని తెగుంతో, మంచ బడింది. అందుకే అది కళ్ళముందు కదిపించి, కదిలి, కదిలించే సజీవ శిల్పం అయ్యింది

కృతిమ గర్వోత్కృష్టతికిమించిన, హైగ్రేడ్ విత్ తలకు మించిన కల్పితమైన వాతలు, "కమనీయం" ద్వన్యాలు, రాగాలు, రోగాలు, వాటి నివారణోపదేశాలు "సందేశాలు" లేవు. పూసిరి సలపకుండా, పుక్కిరి బిక్కిరిచేసే బాంబాడులాంటి మాటలు, బామంటి పాటలు కొగిలింతలు, పులకరింతలు లేవు.

మామూలు యిష్టు - సినిమాకోసం కావా అని కవిసం రంగయినా పూయవి పూర్ణ్ణ - దు న యి నా చే యు ని రహదారులు అతుకుల, గతుకుల బతుకుల మధ్య దుర్గంధ పూరితమయిన మురికి సందులు, గోదారి గట్టున బురదలు అక్కడి మాటలు. అక్కడి బానిళ్ళు, యాసలు - వాటికి దూరంగా ఓ అందమైన తోట - అందులో ఓ కోట లాంటి భవంతి - వాటి మధ్య వుంది. "స్నే హం" - వాటి లోంచి వచ్చింది. 'స్నేహం'.

ఆ స్నేహం - ఏవో బంధాలకు, రక్త సంబంధాలకు అతీతమయిన స్నేహం ఇద్దరు క్రూర్యాళ్ళను పెనవేసిన స్నేహం - ఒకరి కిష్ట మరొకరి కస్టాలు. ఒకరి కష్ట మరొకరి కన్నీరు ఆసరా, అండ. అన్నిటికి మించి ప్రతుకే లయిన ఆ స్నేహం ఒకరి కోసం ఒకర్ని చేసింది. అంతేగాదు. వాళ్ళ కోసం ఓ రాజమూరి లాంటి చిలక పలుకుల చిన్నారి తపించింది. ముష్టికీ, మురికికీ 'స్నేహహా' అంటూ కవిరి కొట్టిన ఆ చిన్నారి అన్న కారిన్యం చివరికా చిన్నారినే బలికొన్నది

పిలిపిలి నవ్విన ఆ కాస్త కళ్ళు, స్నేహం వలవల మని చుడ్డింది. కళ్ళకు తడుపుంటె ప్రాణం అందుకోసం కాళ్ళ తపించాయి. కానీ ఆ మురికి కూపంలో. చీకటి కుటీరంలో చదువు సాగని కళ్ళకు కన్ను దూర మయ్యాయి స్నేహం గిలి గిలి కొట్టుకుంది ఆ కాస్తున్న అన్నాయి సీను. కష్టన్న అన్నాయి కృష్ణ కృష్ణకోసం పడుగుబాతీసి, గొంతెత్తి అంచి అరిచిపోయి పంచం పట్టిన సీనుకు కాపరిస్తున్న అక్కే వచ్చి నేవ చేసింది కృష్ణకు ఎన్నుర్లాగు వచ్చిందన్న కేక సీనులో నీ స్నే హా న్ని పునెట్టుకు రేపింది ఎదుగుగా కృష్ణ - కృష్ణ సీనుల స్నేహం అనందపు బంధులా చూశాయ్ కీను కలలుగన్న అక్క, ఈ స్నేహానికి సీన నిచ్చిన ఓ చిడ్డుమ్మ కష్ట చెమ్మగిల్లాయ్ - ఇది స్నేహం

కదిపి కదిపేసే బాపు చూపిన "స్నేహం"

మాట్లాడకపోయినా, పాటలు పాడక పోయినా, ఎదుగుల రీయక పోయినా పర్వా లేదన్నంత పవిత్రమైన అనుభూతి కలిగించే బొమ్మలు చేసి, వాటిని కూడా కదిపిస్తూ, మాట్లాడిస్తూ, భావాల చిక్కదనం కోసం అన్నట్లుగా పాటలు పాడిస్తూ అన్నింటా "స్నేహం" జీవధారగా సాగిపోయేలా చిత్రాన్ని ఎంతో సహజంగా. తెలుగుతనం పుట్టినదేలా చిత్రీకరించిన బాపు ప్రతిభ ప్రతి ప్రేమికోనూ స్పష్టమవుతుంది—

ఎవ్వరూ రంగులు పులుముకున్న వేషధారులుగా కనిపించరు. నటించలేదు. హావ భావాలకోసం అల్లాడిపోలేదు అనిపిస్తుంది.

అనుభవమున్న అగ్రశ్రేణి తారలు కాని, కేవలం రాతి బొమ్మల్లాంటి ఇద్దరు క్రూరాళ్ళను సజీవ శిల్పాలుగా మలచిన బాపు ప్రతిభ ప్రశంసనీయం నవ్వుల్లో ఏడుస్తూ, ఏడుపుల్లో నవ్వుతుంటూ మధురమయిన అనుభూతి పొందుతూ అందిస్తూ సాయికుమార్, రాజాకృష్ణ బాపు భావనా ప్రపంచమీద పుష్పెట్టిన లేచినఅలలుగా నిలుస్తారు దరిద్రంలో పతమరిపయిపోయిన కృష్ణ తల్లిగా రూపాన్ని, మురికి ముష్టి పేదుకుపోయిన అచీకటిమాటి ముంగిళ్ళలో మాటకారి చిలుకుగా హాలం, తమ్ముడికోసం తల్లిదిల్లిపోయిన అక్కగా మారిపి, పాత్రలరూపకల్పన, పోషణ హృదయాలను పట్టుకుంటాయ్

గలగల నవ్వుతూ, అమాయకంగా అల్లరి చేస్తూ, స్నేహానికి అడ్డం వచ్చిన అంత స్తులో బలయిపోయిన చిన్నారిగా జేవీ వర లక్ష్మి ఆకట్టిస్తుంది. అశ్రువులు రాల్పిస్తుంది. ఆ చిన్నారిలన్నగా నూతన నటుడు శంకర్‌లో అందం అహం బాగానే కనిపిస్తాయ్.

ఆ మురికి పేటలో అంగుళం బోటు కాదుకదా, గాలి పీల్చకూడా అడ్డికిచ్చే అట్టులుగా రావు గోపాలరావు. వాడిమాట కాదంటే, కత్తెర వగైరా పామానులు నిద్దం చేసుకునే ఆసిస్టెంట్లు ఆ మురికి జీవితాలలో మనో ఎంత భాగంగా కమనించి కవ్విస్తాడు.

ఇంకా అల్లు రామలింగయ్య, సాక్షి రంగారావు, ముక్కామల, రామన్నపంతులు వగైరా నటవర్గం ఎవరూ పాత్రధారులుగా కనిపించకపోవటం. కొత్త కొత్త ముఖాలు కనిపించటం. మామూలు జీవితాన్నిచూసి, అనుభూతి పొందుతున్నట్లనిపించకమానదు. మాటలు, పాటలు కూడా అ అనుభూతిలోనే లీనమై ప్రోయాయి - అర్థవంతంగా, ఆహ్లాదకరంగా, తెలుగుతనాన్ని సొంతం చేసుకుంటూ సాగాయ్ - ఆ మాటల రచయిత ఎమ్మీయల్, పాటల రచయితలు, సి. నా. రె, అనుద్ర - సంగీతం మహదేవన్ -

ఇక యీ చిత్రంలోని ఈ శేషలక్షణా లన్నింటికి గీతలుగీసి, బొమ్మల్ని బొమ్మలుగా, రెమ్మల్ని రిమ్మల్నిగా చూపిస్తూ అందంగా కే మెరా వి పడిపిన ఇషాన్ అర్య తన పత్యేకతను విజృంభిస్తున్నాడు.

"టీజో అనిపించే మరెన్నో పాత్రలను వాటిపై మంచి ముద్రలను బాపు భావన ల్లోంచి ఈ చిత్రం ద్వారా రంగులలో అందించిన నిర్మాత శ్రీ సి. హెచ్. సీతారామాజు. విజయవలుచేసిన విజయావాహ అభినందనీయులే.

— వీరా

తమిళంలో "ఇదెక్కడి న్యాయం"

విజయవంతమైన ఇతి వృత్తాలు కావాలంటూ తెలుగు నిర్మాతలు తమిళంలో బాగా ఆడినవి చిత్రాలను అధిక ధరలు ఇచ్చి పోటీగా కొని నిర్మించే తరుణంలో శ్రీ అలిఖా మూవీస్ వారి "ఇదెక్కడి న్యాయం" విడుదల కాకముందే ప్రముఖ నిర్మాత, దర్శకుడు ఎ. పి. త్రిలోకచందర్ కొని తమిళంలో నిర్మించుటకు సన్నాహాలు చేస్తున్నారు. దాసరి దర్శకత్వంలో తుది మెరుగులు దిద్దుకుంటున్న "ఇదెక్కడి న్యాయం" అతిత్వరలో ఆంధ్ర ప్రేక్షకులను సందర్శించనున్నది. బి. వి. యస్. అద్యక్షతన నవలాధారంగా నిర్మించిన యీ చిత్రంలో మురళీమోహన్, నరసింహరాజు. మోహన్‌బాబు, రాజకొండలరావు ప్రభ, జయసుధ, జయమాలిని నిర్మల, జి. విజయాక్కి, శ్యామల మొదలగు వారు పాల్గొంటున్నారు.

సంగీతం యస్. రాజేశ్వరరావు. కెమెరా కె. యస్. మణి. నిర్మాత డి జగదీశ్వరంద్ర ప్రసాద్ బి ఎ, స్క్రీన్‌ప్లే దర్శకత్వం దాసరి నారాయణరావు.

"ఇదెక్కడిన్యాయం" లో జయసుధ, నరసింహరాజు



"పునాదిరాళ్ళు" దర్శక నిర్మాత శ్రీ రాజకుమార్ గూడపాటి, సంగీత దర్శకులు శ్రీ ప్రేమ్‌జీతో వర్తమాన గాయకులు ఆనంద్ రమేష్

బాధ్యతనెరిగి బ్రతికే వాళ్ళకు "పునాదిరాళ్ళు"

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎన్ని కళా విలువలున్న సినిమాలొచ్చినా, బాధ్యత నెరిగి బ్రతకాల్సినవాళ్ళ కోసం, భావితరానికి పునాదిరాళ్ళయిన విద్యార్థుల కోసం ఓ మంచి సినిమా తీయాలనే లక్ష్యంతోనే అముచితం తీస్తున్నట్లు "పునాదిరాళ్ళు" చిత్ర, దర్శక, నిర్మాత శ్రీ రాజకుమారి గూడపాటి యిటీవల తమ చిత్రం పాటల రికార్డింగ్ కార్యక్రమం ముగిసింతర్వాత తలిసి ముచ్చటిస్తూ అన్నారు.

ఎప్రిల్ 1న తమ చిత్రంలోని పాటలరికార్డింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించి మొత్తం 4 పాటలను పూర్తి చేసినట్లు, పాటలుకూడా బాగా రాసినట్లు తెలియజేశారు.

రంగస్థలానుభవం బాగా వున్న "పరిగమల క్రమజీవి" ప్రేమికి పారధ్యంలో సుశీల, దాసుబ్రహ్మణ్యం జానకి ఆనంద్, రమేష్, కౌశల్యలతో పాటు 10 మంది గొంతులతో బృందగానం కూడా పాటుచేసుకున్న యీ చిత్రంలోని పాటల్లో ఒకటి:

"భారతదేశపు భావిపౌరులం -
భవితవ్యానికి భాగస్వాములం
బాధ్యత నెరిగి బ్రతికేవాళ్ళం
భావి తరానికి పునాది రాళ్ళం"

పాటలరికార్డింగ్ పూర్తి చేసుకొని, ఆర్టిస్టు లందరినీ కొత్తవారినే పెట్టాలన్న ధ్యేయంతో వున్న తాను మే లో చిత్రం షూటింగ్‌కు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు.

చిత్రాలు కేవలం రిక్రియేషన్‌కే కాదు క్రియేషన్ కూడా వుండాలన్న తన మాటను శ్రీ రాజకుమార్ నిజం చేయాలని అశిద్దాం.

"కల్పన"
ఏప్రిల్ 22 విడుదల

అన్న పూర్ణ సినీ ఎంటర్ ప్రైజెస్ రూపొందించిన దక్కని ప్రేమ కథాచిత్రం కల్పనలో. జయచిత్ర, జయమాలిని, మురళీ మోహన్ గుమ్మడి, గిరిబాబు, అల్లు రామలింగయ్య, బేబి రోహిణి ప్రధానపాత్రలతో పాటు అతిథి నటులుగా రావు గోపాలరావు, డాక్టర్ ప్రభాకర రెడ్డి, సత్యనారాయణ, ఛాయాదేవి నటించారు దర్శకుడు కె. రామేంద్రరావు. నిర్మాత క్రాంతికుమార్.

సత్యానంద్ సంభాషణలు బాణీ సి నారాయణరెడ్డి, వేటూరి, వీటూరి, గోపి గీతాలు, చక్రవర్తి సంగీతం అంకిరెడ్డి కూర్పు, కె ఎస్. ప్రకాశ్ ఛాయాగ్రహణం నవకార్పిన యీ చిత్రాన్ని ఏప్రిల్ 22న కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలలో వెర్జటి పిక్చర్స్; తూర్పు పశ్చిమ గోదావరిజిల్లాల్లో శ్రీనివాసాఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ వైజాగ్ శ్రీరామ, శ్రీసత్యాపిక్చర్స్ నైజాం ఎస్. ఎస్. ఎ. పి., సీడెడ్ జయలక్ష్మి పిక్చర్స్ విడుదల చేస్తున్నారు.

అఖరిగోలీ
ఏప్రిల్ 22 విడుదల

త్రిన తండ్రిని తంపిన ఇంకోటోడు గజదొంగపై కక్ష తీర్చుకోవడానికి వచ్చిన విక్రమను తంపడానికి తాగూర్ మహేంద్ర ప్రతాప్ సింగ్ యత్నించింది. కానీ గాయ పడుతుంది. మరణశిక్షపై తాను విక్రమను చంపడానికి ఉద్దేశించిన అఖరిగోలీ తూటాను కుమారుడని కిస్తుంది కుమారుడు మిస్టర్ ఆ అఖరి గోలీతోనే విక్రమను చంపడానికి ప్రయత్నం బూనుతాడు.

దాచీ అప్పు ఇంటర్నేషనల్ వారు వీనా తంబులవర్కుర్ డైరెక్టర్, అమ్జాద్‌ఖాన్ అజిత్, నిరూపారాయ్, పరీదాజలాల్, టిర్కిలాథత్, ఓం ప్రకాష్ మున్నగు వారితో ఈస్టమన్ కలర్‌లో షీబుమిత్ర దర్శకత్వంలో నిర్మించిన హిందీ చిత్రమిది కల్యాణ్‌జీ ఆనంద్‌జీ సంగీత దర్శకులు శ్రీ తిరుపతి ఎంటర్ ప్రైజెస్ ద్వారా ఆంధ్రలో ఏప్రిల్ 22 న విడుదల.

"రాజా రమేష్"

నటస్వామాట్ కథానాయకుడుగా కళా నేత్రి కథానాయికగా నటిస్తున్న సుగుణ పిక్చర్స్ వారి వర్ణ చిత్రానికి "రాజారమేష్" అని పేరు పెటారు

జనవరి 31 వ తేదీ ప్రారంభమైన యీ చిత్రం ఏప్రిల్ 1 నుండి 15 వరకూ జరిగే షెడ్యూల్‌తో పూర్తవుతుంది జూన్ 1 న విడుదలకు సిద్ధమౌతుంది.

జీవితంలో ఒక పాత్ర పాటు చేయడం వల్ల జరిగే పరిణామాలు ఎలా వుంటాయి విరూపించే ఓ కీమంతుని కథే "రాజా రమేష్". శ్రీ వి మధుసూదనరావు స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో తయారయ్యే ఈ వర్ణ చిత్రానికి శ్రీ ఆత్రేయ మాట పాటలు శ్రీ మహదేవన్ సంగీతం శ్రీ పెద్దిరాజు ఛాయాగ్రహణం. శ్రీ జి వి. సుబ్బారావు కళ, శ్రీ ఎ. సంజీవి కూర్పు, శ్రీ ఆర్. శ్రీనివాసరావు సహకార దర్శకత్వం సమకూర్చుతున్నారు

శ్రీయం శేషగిరిరావు నిర్మిస్తున్న ఈ చిత్రంలో జగ్గయ్య, కాంచన, విజయలలిత, జయమాలిని, హలం శశిరేఖ, సారధి మిక్కిలినేని, దాలయ్య రామారావు పి. జె శర్మ ముఖ్యపాత్రలను పోషిస్తున్నారు శ్రీ ధర్ ఆతిథిపాత్రలో కన్పించే యీ చిత్రానికి శ్రీ కె హరిశ్చంద్రరావు నిర్వహణ, ఈ చిత్రానికి పూర్ణచారు వంసీజీ దాదులు.

ఈతరానికి ఆదర్శం
"గడుసు అమ్మాయి"

ఎంత ఎక్కువ చదివితే అంత పెద్ద ఉద్యోగం చెయ్యాలని అంతకు తగ్గి మరే వృత్తినేసినా "సమోష్" అని చాలామంది అనుకుంటున్నారు నిరుద్యోగ సమస్య రోజురోజుకూ పెరిగి పోతోందని. మరెవరిదో ప్రమేయానికో తన్నని విమర్శిస్తూ నిరాశ, వైషమ్యాలు పెంచుకుంటున్నారు. పంకజం కింద కూర్చుని పేర్లమీద సంతకాలు పెట్టడం దర్శిల్లో కూర్చుని కొంపలుకూల్చే కుట్రలు నడపడం, స్వార్థాలు పెంచుకోవడం "గొప్ప" అనుకుంటూ భేషజాలకు, తలకు మించిన ఖర్చులకూ. అప్పులకూ అలవాటు పడి చివరికి అభాసుపాలై - అన్నట్లుగా తయారవుతున్నారు. పంకజం

కాంగ్రెస్ పరాజయంపై ప్రస్తుత కార్యవర్గంచే పరిశీలన: శ్రీమతి గాంధీ, బారువాల అంగీకారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

ప్రస్తుతమున్న కార్యవర్గమే కాంగ్రెస్ ఎన్నికల ఓటమిని పరిశీలించి ఈ పరిస్థితిని మెరుగుచేసే చర్యలపై నిర్ణయించాలని కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ నేటి సాయంత్రం అంగీకారానికి వచ్చారు.

శ్రీమతి గాంధీనివాసగృహంవద్ద ఆమెతో 40 నిముషాలు చర్చల అనంతరం బారువా ఈ విషయం పత్రికలవారికి చెప్పారు. విలేకరులను కలుసుకునేందుకు శ్రీమతిగాంధీ నిరాకరించారు.

తనతోసహా కార్యవర్గం సమిష్టి రాజీనామా అలాగే ఉంటుందనీ, ఎన్నికల సమీక్ష అనంతరం దానిని పరిశీలించవచ్చునని బారువా చెప్పారు.

కార్యవర్గ సమావేశంలో నిందారోపణలగానీ ప్రశంసించుటగాని ఉండరాదని శ్రీమతి గాంధి చెప్పిన విషయంతో బారువా ఏకీభవించాడు. అంటే నేరస్తులపై చర్యలు తీసుకొనే సాంప్రదాయక పద్ధతులను కార్యవర్గం చేపట్టరాదని అడ్డు పెట్టినట్లు కాబోదని ఆయన చెప్పాడు.

రాజ్యాంగిక అధ్యక్షుడితో నూతన కార్యవర్గానికి ఇదులు ప్రస్తుతకార్యవర్గంచే ఎన్నికల సమీక్షవరకే పీఠిద్దిన మధ్య జరిగిన ఒప్పందం వర్తిస్తుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నట్లు సమాచార్ కథనం. నూతన నాయకత్వం ఏర్పరచేందుకున్న మొదటి పథకం పదులుకోవడం జరగలేదని పరిశీలకులు భావిస్తున్నారు.

బారువా బదులు చావన్ రావాలని యాదవ్, రవి

కాంగ్రెస్ అధ్యక్ష స్థానంలో శ్రీ బారువాకు బదులు శ్రీ చావన్ ఉండాలని శ్రీ చంద్రజిత్ యాదవ్, శ్రీ వాయలార్ రవి అభిప్రాయ పడుతున్నట్లు అయితే దక్షిణాది వారికి నాయకత్వం ఇచ్చేందుకు వారేమీ వ్యతిరేకం కానట్లు సమాచార్ కథనం. కార్యవర్గ సమిష్టి రాజీనామానుండి దూరంగా ఉండూ యాదవ్, రవి ప్రకటించిన విషయం విదితమే.

పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఉంటూనే కాంగ్రెస్ సంస్థ నాయకత్వాన్ని కూడా చావన్ చేపట్టాలని యాదవ్ భావిస్తున్నారట, ఏకగ్రీవంగా ఈ ప్రతిపాదనచేస్తే తనకు ఇష్టమేనని చావన్ అన్నట్లు తెలుస్తోందని సమాచార్ కథనం.

శ్రీమతి గాంధీతో నేడు తన సమావేశానికి సన్నాహంగా బారువా విన్న చావన్‌తో కలిసి చర్చించారు. శ్రీమతి గాంధి నివాసగృహం నుండి తిరిగి వచ్చిన వెంటనే ఆయన శ్రీ యాదవ్‌ను కలుసుకున్నారు.

ఆ తర్వాత కొంత సమయానికి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రే బారువాను కలుసుకున్నారు. దినేష్ సింగ్ కూడా ఆయనను కలుసుకున్నారు.

శ్రీమతి గాంధీతో తన సమావేశం సుహృద్భావంతో జరిగిందనిబారువా అన్నారు.

ఉపఎన్నికల సమస్య

ఎన్నికల సమీక్ష మాత్రమేగాక ఉత్తర ప్రదేశ్‌లో 19 ఉపఎన్నికలు, బీహార్‌లో 65 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలను పార్టీ జరపవలసిన ఎన్నికలపై కార్యవర్గం నిర్ణయించాల్సి ఉందని బారువా చెప్పారు.

కార్యవర్గ సమావేశానికి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, ముఖ్యమంత్రులు హాజరవుతారని తెలిపారు. "మేం విజయాలనూ అనుభవిస్తూ తర్చించవలసిన విషయం గుర్తుంచుకొంది" అని ఆయన విలేకరులకు చెప్పారు.

సంజయ్ రాజీనామాకై డిమాండ్ చేయలేదు

ఎ ఐ ఎ. సి కి సంజయ్‌గాంధీ రాజీనామా సంచిదని తాను హర్షించినప్పటికీ సంజయ్ రాజీనామా చేయాలని తానెన్నడూ డిమాండ్ చేయలేదని బారువా చెప్పారు.

ఐస్సీలాల్ రాజీనామా తాను కోరలేదు, దానిని సంపాయించడం జరిగిందన్నాడు. "ఐస్సీలాల్ చేసిన దానికీ సంజయ్‌గాంధీ చేసిన దానికీ మధ్య ఎంతో తేడా ఉంది" అన్నారు.

మహారాష్ట్ర కాంగ్రెస్ నాయకుల చర్చలు

బొంబాయి, ఏప్రిల్ 8

లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెసు ఘోర జయం వలితంగా మహారాష్ట్రలో ఏర్పడిన నాయకత్వ సంక్షోభాన్ని పరిష్కరించే యత్నంలో ప్రత్యర్థివర్గాలకు చెందిన నలుగురు ప్రముఖ నాయకులు నేడు చర్చలుజరిపారు. లోక్ సభ ఎన్నికల తరువాత వీరు మొదటి సారిగా ఒకరి నొకరు కలుసుకున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ యస్. బి. చావన్, మహారాష్ట్ర కాంగ్రెసు కమిటి అధ్యక్షులు శ్రీ యస్. హెచ్. తిర్పోడ్కర్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ రాష్ట్ర నాయకత్వాన్ని కోరుతున్న శ్రీ వసంతరావు దాదాపాటిల్‌తో 75 నిముషాల పాటు చర్చలు జరిపారు.

కేంద్ర మాజీ మంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యంకూడా చర్చల్లో పాల్గొన్నారు.

చర్చల అనంతరం శ్రీ పి. సుబ్రహ్మణ్యం విలేకరులతో మాట్లాడుతూ ఇవి చాలా సున్నితమైన సమయం అని అన్నారు.

నలుగురు రాష్ట్రనాయకులు రేపుకూడా చర్చలు జరుపుతారని శ్రీయుతులు నాయక్, చావన్, పాటిల్‌లు విలేకరులకు తెలిపారు. చర్చలపై వివరాలను తెలియజేయటానికి తిరస్కరించారు.

సమావేశానికి ముందు శ్రీ నాయక్ విలేకరులతో మాట్లాడుతూ, రేపటికి సమస్య పరిష్కారం కాగలదని ఆశిస్తున్నానని అన్నారు.

లెజిస్లేచర్ పార్టీ సమావేశం వాయిదా

మహారాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం నేడక్కడ జరిగింది. నాయకత్వ సమస్యపై ఎలాంటి నిర్ణయం చేయకుండానే సమావేశం రేపటికి వాయిదా పడింది. కాంగ్రెస్ లెజిస్లేచర్లతో విడి విడిగా చర్చలు జరపటానికి శ్రీ పి. సుబ్రహ్మణ్యానికి వ్యవధి యివ్వేందుకు సమావేశం వాయిదా పడింది.

సమావేశం అనంతరం శ్రీ సుబ్రహ్మణ్యం విలేకరులతో మాట్లాడుతూ పై నుండి ఎలాంటి నిర్ణయాలను రుద్దరాదని లెజిస్లేచర్లకు హామీ ఇచ్చానని చెప్పారు.

అంతకు ముందు శ్రీ సుబ్రహ్మణ్యం రాష్ట్ర మంత్రులను, మహారాష్ట్ర లెజిస్లేచర్లను విడివిడిగా కలుసుకున్నారు. రేపు కూడా చర్చలు జరుపుతానని, రేపు సాయంత్రం 3 గంటలకు తిరిగి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం జరుగుతుందని అన్నారు.

ఫిరోజ్‌పూర్ ఎన్నిక ఏప్రిల్ 26 కు వాయిదా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

తిరిగి ఫిరోజ్‌పూర్ లోక్‌సభ నియోజక వర్గానికి జరుపనున్న ఎన్నికను 9 రోజుల పాటు వాయిదా వేశారు. పంజాబ్‌లో తన పదవియైనందున ఈ పొడిగింపు జరిగింది.

ముందు నిర్ణయించిన ప్రకారం ఎన్నిక ఏప్రిల్ 17 వ తేదీన జరుగవలసి వున్నది. అయితే ప్రస్తుతం చేసిన మార్పువల్ల పోలింగ్ ఏప్రిల్ 26 వ తేదీ జరుగుతుందని ఎన్నికల కమిషన్ నిన్న విడుదల చేసిన ఒక అధికార ప్రకటనలో తెలిపింది.

కరాచీలో పోలీసు కాల్పులు

కరాచీ, ఏప్రిల్ 8

కరాచీలో నిన్న ప్రదర్శకులపై పోలీసులు కాల్పులు జరపగా ఐదుగురు గాయపడ్డారు.

నగరంలో కర్ఫ్యూను ఎత్తివేసినతర్వాత ప్రధానమైన పుటన జరగబం ఇదే ప్రథమం. పాకిస్తాన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన వ్యాన్‌ను ప్రదర్శకులు నిప్పంటించేందుకు ప్రయత్నించగా ఈ కాల్పులు జరపవలసివచ్చిందని అధికార ప్రకటనలో తెలిపారు.

ప్రస్తుత ఎగుమతుల స్థాయి కొనసాగింపు శ్రీ ధారియా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

సామాన్య ప్రజల ప్రయోజనాలను విస్మరించకుండా ప్రస్తుత ఎగుమతుల స్థాయిని కొనసాగించ వలసిందిగా కేంద్ర వాణిజ్య పౌర సరఫరాల శాఖల మంత్రి శ్రీ మోహన్‌ధారియా నేడు చెక్‌స్టయిల్ పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు.

చెక్‌స్టయిల్ ఎగుమతులపై జాతీయ సెమినార్‌ను ప్రారంభిస్తూ, చెక్‌స్టయిల్ పరిశ్రమ ఎగుమతులకు సంబంధించి మంచిపురోగతి సాధించవలసిందని. గత సంవత్సరం వీటి ఎగుమతులు రు. 500 కోట్ల మేరకు పుంజుకోవలసి అయిన చెప్పారు.

దేశంలోని మార్కెటింగు సమస్యలను సృష్టించకుండా ఎగుమతి విధానం వుండాలి. ఎగుమతుల కోసం ఎగుమతులు చేయరాదు. దేశంలోనే అసంఖ్యాక ప్రజలకు తగిన దరలకు వాణ్యమైన బట్టను అందించేందుకు పరిశ్రమ పాటుపడాలి. ఈ లక్ష్య సాధనకు పాటుగా ఎగుమతులను కూడా పెంపు చేసుకోవాలి అని ఆయన అన్నారు.

చెక్‌స్టయిల్ పరిశ్రమ, ప్రభుత్వ సంస్థలు, పరిశోధనా కేంద్రాల నుండి 300 మందికిపైగా ప్రతినిధులు ఈ సెమినార్‌లో పాల్గొంటున్నారు.

ఢిల్లీ చెక్‌స్టయిల్ అసోసియేషన్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీల సంయుక్తంగా ఈ సెమినార్‌ను ఏర్పాటు చేశాయి.

చెక్‌సయిల్ ఎగుమతి వాణిజ్యంలో సాధ్యమైన అంశాలను పెర్కొంటూ కొత్త ప్రతిపాదనలు కూడా ఇందులోవున్నవని వీటిని తక్షణమే పరిష్కరించవలసి వుందని శ్రీ ధారియా పేర్కొన్నారు.



పాకిస్తాన్ ప్రధాని భుట్టో ప్రత్యేకదూత మానవాజ్‌ఖాన్ భారత ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్‌ని న్యూఢిల్లీలో కలుసుకున్న చిత్రం.

బడా పారిశ్రామిక వాణిజ్య సంస్థల జాతీయానికి సూచన

నిర్ణీత కాల పరిమితిలో భూ సంస్కరణలను అమలు చేయాలని శ్రీ సంజీవరెడ్డి పిలుపు

హైదరాబాదు, ఏప్రిల్ 8

రు. 50 కోట్లకు మించి డిపాజిట్లుగల బ్యాంకులను, కోట్లాది రూపాయల ఆస్తులు కలిగి, ప్రతిబంధకాలతో అవినీతి పరులను చేయగలిగిన బడా పారిశ్రామిక కుటుంబాల పారిశ్రామిక, వాణిజ్యసంస్థలను జాతీయం చేయాలని లోక్‌సభ స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ సూచించారు.

ఇక్కడ ఏర్పాటుచేయబడిన సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ, నిర్ణీత కాల పరిమితిలో భూసంస్కరణలు అమలు పూర్తి చేయాలని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే సమావేశానికి అధ్యక్షత వహించారు.

దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను పరిష్కరించవలసిన అవశ్యకతను నొక్కి చెబుతూ దేశంలో 50 లక్షలమంది విద్యాధిక నిరుద్యోగు లున్నారని ఆయన అన్నారు.

నగరాలా, మారుతి మోటార్ కేసులపై ఏర్పాటు చేయదలచిన విచారణను ప్రస్తావిస్తూ దీనిని వేగపరిచేందు కవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. వాస్తవం బయట పడటం అవసరమని చెప్పాడు.

భారత దేశంలో ప్రజాస్వామ్యం సురక్షితంగా వుందని ఇటీవల ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయని, ఈ విషయంలో ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. 70 శాతం ఓటర్లు నిరక్షరాస్యులు కావడం, అయినప్పటికి వారికి కొంతవరకు విజ్ఞత వుందని చెప్పారు. ఇటీవలి ఎన్నికల పరిణామం భారత ప్రతిష్ఠ పెరిగిందని అన్నారు.

దేశంలో రెండు పార్టీల వ్యవస్థ అన్న భావన ఏర్పడింది. స్వాతంత్ర్యానంతరం కాంగ్రెస్‌ను రద్దుచేయాలని, నూతన పార్టీలు ఆవిర్భవించాలని మహాత్మా గాంధీ సూచించారు. గందరగోళం ఏర్పడుతుందన్న భయం, ధైర్యం లేక ఆయన మాదనను అంగీకరించలేదని చెప్పారు. 1969 లో కాంగ్రెసువిరికవల్ల ప్రస్తుతపరిణామాలవల్ల గాంధీజీకోర్కె నెరవేరనున్నదని అన్నారు.

కొంతకాలంపాటు జనతాపార్టీ, ప్రజాస్వామ్య కాంగ్రెసులు వేరు వేరు పార్టీలుగా కొనసాగాలం మంచిదని అన్నారు.

కాంగ్రెసులో తలెత్తిన విభేదాలను ప్రస్తావిస్తూ ప్రస్తుతం ఆ పార్టీలో శ్రీమతి ఇందిరాగాంధి గ్రూపు, బాబూజగ్జీవన్ గ్రూపు వున్నాయని అన్నారు.

కాంగ్రెస్ నాయకత్వ సమస్య తలెత్తవలసిన తరువాత కొంత మంది ఆ పార్టీ నుండి బయటికి రావచ్చునని. వారికి స్థానం కల్గించేందుకు పార్టీ అంటూ ఒకటి వుండాలని అన్నారు.

జనతా పార్టీ ప్రస్తుతం స్థిరపడిందని, ఇది ముందుకు పోగలదన్న విశ్వాసం తనకు వుందని అన్నారు. బలహీన వర్గాలు, హరిజనులు, ముస్లిములు వంటి మైనారిటీలు, యితర వేర ప్రజలలోకి పార్టీ వెళ్ళుకొనవలసి వుందని అన్నారు.

ఫ్లుటోనియం ఉత్పత్తిపై ఆంక్షలు కార్టర్ ప్రకటన

వాషింగన్, ఏప్రిల్ 9

వాణిజ్య స్థాయిలో ప్లుటోనియం ఉత్పత్తి చేయటాన్ని నిరవధికంగా నిలుపు చేస్తున్నట్లు అమెరికా అధ్యక్షులు జిమ్మీకార్టర్ ప్రకటించారు.

అణ్వాయుధాలకు ముడి పదార్థంగా ప్లుటోనియం ఉపయోగించే కార్యక్రమం విస్తరించకుండా నిరోధించేందుకు యీ చర్య తీసుకున్నట్లు అయన ప్రకటించారు.

వాణిజ్యపరంగా ఉపయోగించే న్యూక్లియార్ధర్ల అభివృద్ధిని ఆలస్యం చేసేందుకు తన చర్య ఉద్దేశించబడిందని అయన అన్నారు. ఈ రియాక్టర్లు అణువిద్యుత్ కర్మాగారంలో ఇంధనంగా ఉపయోగించే యురేనియంను అణ్వాయుధాలలో ఉపయోగించే ప్లుటోనియంగా మార్చగలవు.

ప్లుటోనియంను ఉత్పత్తి చేయగల జపాన్, బ్రిటన్, పశ్చిమ జర్మనీ తదితర దేశాలు అణుబాంబుల విస్తరణను తగ్గించేందుకు జరుగుతున్న ప్రయత్నాలతో సహకరించగలవనే ఆశాభావాన్ని కార్టర్ వ్యక్తం చేశారు. అయితే తన అభిప్రాయాన్ని యితర దేశాలపై రుద్దాలని భావించటం లేదన్నారు.

"అణ్వాయుధ దేశంగా" పెరుగుతున్న భారతదేశ పాలనాన్ని ప్రస్తావిస్తూ తన వాదనను సమర్థించుకున్నాడు.

కెనెడా అందచేసిన అణువిద్యుత్ కర్మాగారం ద్వారా తయారుచేసిన పదార్థాలతో భారతదేశం అణుబాంబులను నిర్వహించిందని ఆరోపించాడు. అణుబాంబు పదార్థాలను సంపాదించగల దశలో అనేక దేశాలున్నాయని చెప్పాడు.

అణ్వాయుధాలకు పనికివచ్చే ముడిపదార్థాలను అమ్మే విషయంలో పోటీనివారణకు యితర దేశాలతో నూతన సంప్రదాయాలు ఏర్పాటు చేసుకోవాలని కోరాడు.

శ్రీ పట్నాయక్ విడుదలకై విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

నక్సలైట్ నాయకుడు శ్రీ నాగభూషణం పట్నాయక్‌ను తక్షణం విడుదల చేయాలని ఒరిస్సాకు చెందిన మాజీ కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు శ్రీ ఎ. సి. దాస్ నిన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీనాగభూషణంపట్నాయక్ అరోగ్యంక్షీణిస్తున్నదృష్ట్యా దర్యాప్తుకొరకు నక్సలైట్లకు సంబంధించిన విధానాన్ని సమీక్షించడం జరుగుతుందనే ప్రభుత్వ విధానం వల్ల హర్షం వ్యక్తపరుస్తూ కేంద్ర హోం మంత్రి శ్రీ చరణ్‌సింగ్‌కు ఒక లేఖరాశారు. నక్సలైట్ సమస్యను రాజకీయ సమస్యగా స్వీకరించాలని కోరారు.

యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్న శ్రీ పట్నాయక్ గత కొంత సంవత్సరాలుగా అస్వస్థతకు గురైనారని శ్రీ దాసుతెలిపారు.

ఏలూరు జూట్ కార్మికులకు రెండురోజుల వేతనం: పనిలో ప్రవేశం

ఏలూరు, ఏప్రిల్ 8

దాదాపు నెల రోజులుగా సాగుతున్న జూట్ కార్మికుల సమస్య యొక్క తీవ్రతను జూట్ లేబరు యూనియన్, జాతీయ జూట్ కార్మిక సంఘాల నాయకత్వం విన్నటి దినం జిల్లా కలెక్టరు శ్రీ రాందాబు దృష్టికి తీసికొని వెళ్ళి సాధారణ పరిస్థితిని పునరుద్ధరించుటకై సహకరించవలసిని అర్థించారు.

జిల్లా కలెక్టరు కార్మిక నాయకుల నివేదికను విని జూట్‌మిల్లు యాజమాన్యంతో సంప్రదించి మిల్లువారు లాగడ నష్టమైనంటగా మినహాయించుకున్న రెండు రోజుల వేతనాన్ని తిరిగి కార్మికులకు చెల్లించుటకు, పనిలో ప్రవేశించిన మూడవనాడు అర్ధాన్నువెల్లించుటకు ఒప్పించారు.

ఈ నాడు జూట్ కార్మికులు 600 మంది పనిలో ప్రవేశించి తమ రెండు రోజుల వేతనాన్ని స్వీకరించారు. కార్మికులను మూడు కేటగిరీలుగావిభజించి 10వ తేదీన 60, 55, 50 రూపాయలను అర్ధాన్నుగా యాజమాన్యం చెల్లిస్తుంది. ఈ విషయాన్ని మిల్లు యాజమాన్యం తమ మిల్లు ఆవరణలో ప్రకటించింది.

కార్మికులకు జరిగిన ఈ ప్రయోజనాన్ని భగ్నంచేసే అనవసరంగా సమ్మెను కొనసాగించవలసినదై హార్మిస్టులు తదితరులు చేసే ప్రయత్నం విఫలమవుతుంది.

సమస్తిపూర్ బాంబు కేసు నిందితులకు బెయిల్ నిరాకరణ

పాట్నా, ఏప్రిల్ 8

మాజీ రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా. మరో ఇద్దరి మృతికి కారణమైన సమస్తిపూర్ బాంబు ప్రేలుడు కేసులో నిందితులైన శ్రీ సంతోషానంద్, శ్రీ సుదేవానంద్, శ్రీ ఆర్ కైషానంద్, శ్రీహంపూర్‌లు చెట్టుకొన్న బెయిల్ పిటిషన్‌ను స్పెషల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ నేడు త్రోసి పుచ్చాడు.

ఆనందమార్గ అనుయాయులైన వారి బెయిల్ పిటిషన్‌ను త్రోసి పుచ్చుతూ విచారణ సందర్భంలో వీరిపై కుట్ర, హత్యకు సంబంధించిన ప్రాథమికసాక్ష్యాధారాలు రుజువైయాయని తెలిపారు.

ఈ కేసులో నిందితులైన 8 మందిలో ఒకరైన సుప్రీంకోర్టు న్యాయవాది, ఆనంద మార్గ సభ్యులైన శ్రీ రాజన్ ద్వివేది బెయిల్ పిటిషన్ ఇదే ఆధారంతో ఇప్పటికే త్రోసివేయడం జరిగిందని తెలిపాడు.

ఇది ఇలా వుండగా ఇంతకు ముందు ఈ కేసులో నిందితుడు శ్రీ గోపాల్జీ తిమంజారు చేసిన బెయిల్‌ను, దర్యాప్తులో అతనికి చురుకైన పాత్రవుందని రుజువు గావడంచేత ఆ బెయిల్‌ను రద్దు చేస్తూ, ప్రాసిక్యూషన్ పిటిషన్‌ను కోర్టు అనుమతి ఇచ్చింది.

ఏప్రిల్ 11 తేదీన మాత్యూకమీషన్ ముందు సాక్ష్యమివ్వడానికై పంపబడిన అప్రూవర్ శ్రీ విక్రమ్ సాక్ష్యాన్ని నమోదుచేయడానికై కోర్టు ఏప్రిల్ 22 తేదీని నిర్ణయించింది.

ఏప్రిల్ 11 న కమీషన్ ముందు సాక్ష్యమివ్వడానికై, ఏప్రిల్ ఒకటిన జారీ చేసిన నోటీసుల దృష్ట్యా కమిషన్ ముందు హాజరు కావాలని ఉద్యోగి పుందా శ్రీ ద్వివేదిని, శ్రీ సంతోష్ ఆనంద్‌ను, శ్రీ సుదేవానంద్‌ను అడ్డి సూటిగా ప్రశ్నించారు.

తన తరపున న్యాయవాదిని ఏర్పాటు చేసుకోవడంచేత, తాను కమిషన్ ముందు హాజరయ్యే ఉద్దేశ్యం లేదని నిందితుడు శ్రీ ద్వివేది తెలియచేశారు.

మిగతా నిందితులు శ్రీ సంతోష్ ఆనంద్, శ్రీ సుదేవానంద్‌లు కూడా తాము కూడా న్యాయవాదులను ఏర్పాటు చేసుకోవడం జరగలేదని, తాము స్వయంగా [illegible] కమీషన్ ముందు హాజరయ్యేది లేదనీ ఇంకా నిర్ణయించుకోలేదని కోర్టుకు తెలియచేశారు.

బారీవర్షాలవల్ల పండల గుడిసెల పంట పొలాల మునక

కచార్ జిల్లాలో

గౌహతి, ఏప్రిల్ 3

గత అరు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల మూలంగా అస్సాం రాష్ట్రం. కచార్ జిల్లాలోని బారక్ నదిదాని ఉప నదులు ఉధృతంగా పొంగుతున్నాయి. పరిణామంగా అనేక వందల గుడిసెలు, వరి పొలాలు మునిగిపోయాయి.

లాంగై, సింగ్లా, సాజై, దుర్గాని నదులు నీటి మట్టం యిన్నటికి ప్రమాద స్థాయిని మించిపోయింది.

ఇంకా నీటిమట్టం పెరుగుతూనే వుందని నిన్న రాత్రి ఇక్కడ విడుదలచేసిన అధికార ప్రకటనలో తెలిపారు.

జిల్లా ముఖ్య పట్టణ మయిన సిల్చార్ పట్టణానికి దేశంలో తక్కిన ప్రదేశాలతో రవాణా సంబంధాలు తెగిపోయాయి. ఇవి రెండు రోజులుగా కొనసాగుతూనే వున్నవి.

జిల్లాలోని లాలామురా, మాంచెర్రా, దుర్గాబెర్రా, చార్‌గోర్, పతక్ ఖండి, తదితర అనేక ప్రదేశాలలో వరదనీటి మూలంగా గత మూడు రోజుల నుండి రవాణా సౌకర్యాలు లేవు.

ఆలెంగ నుండి దెర్మా వరకు రోడ్డుపైన మూడు అడుగుల వరదనీరు పారుతోంది.

జిల్లాలోని అత్యధిక పొలాలలోని పైరు పూర్తిగా దెబ్బతిని పోయింది. జిల్లాలోని తోటలలో జరుగుతున్న పనికి అంతరాయం కలిగింది. అనేకచోట్ల [illegible] పడిగిసడి రోడ్డు రవాణా [illegible]

గుజరాత్‌లో సోమవారం జనతా పక్ష ప్రభుత్వ ప్రమాణస్వీకారం

గాంధీనగర్, ఏప్రిల్ 8

సోమవారంనాడు తన మంత్రివర్గం రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయగలదని గుజరాత్ జనతాపక్ష నాయకులు శ్రీ బాబూభాయ్ పటేల్ నేడిక్కడ చెప్పారు. అదేరోజు శాసనసభ సమావేశంజరుగుతుందనిఅన్నారు.

1975 అసెంబ్లీ ఎన్నికల అనంతరం శ్రీ బాబూభాయ్ పటేల్ నాయకత్వాన మంత్రి వర్గం ఏర్పడడం ఇది రెండవసారి.

గత 48 గంటలలో కాంగ్రెసుకు రాజీనామా చేసిన 11 మంది శాసన సభ్యులలో శ్రీ శాంతిలాల్ షా తిరిగి జనతా ఫ్రంట్‌లో చేరాడు. మిగతావారు ఇండిపెండెంట్లుగా జనతా సంపర్కానికు తోడ్పాటు యివ్వడానికి నిర్ణయించారు.

శ్రీ బాబూభాయ్ పటేల్ ప్రకటన

రాష్ట్ర పర్యటలో ముఖాభివృద్ధి, పేద ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచటానికి 62 అంశాల కార్యక్రమాన్ని అమలు చేయాలని జనతా ఫ్రంట్ ప్రభుత్వం దృఢ సంకల్పంతో వుందని ముఖ్యమంత్రిగా నియమించబడిన శ్రీ బాబూభాయ్ పటేల్ నేడు రాష్ట్ర ప్రజలకు ఒక ప్రకటనలో హామీ యిచ్చారు.

మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర గవర్నరు ఆహ్వానించిన తరువాత ఆయన వర్తమాన విలేకరుల గోష్ఠిలో ఒక ప్రకటనచేస్తూ మచ్చలేని సమర్థవంతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటానికి కృషి చేస్తామని అన్నాడు.

"కాంగ్రెస్‌పార్టీ భయోత్పాత, నియంతృత్వ కరిపాలనకు" స్వస్తి చెప్పినందుకు ప్రజలను ఆయన అభినందించాడు

1975 అసెంబ్లీ ఎన్నికల అనంతరం ప్రస్తుతం రద్దయిన కిసాన్ మజ్‌దూర్ లోక్ పక్ష మద్దతుతో ఏర్పాటు చేయబడిన జనతా సంపర్కాన్ని అత్యవసర పరిస్థితిని అనరాగా తీసుకొని కాంగ్రెసు కూలత్రోసిందని అన్నాడు. భయోత్పాతం. ప్రలోభాలతో కాంగ్రెస్ బలం 75 నుండి 110కి పెరిగింది. అయినప్పటికీ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది. లోక్‌సభ ఎన్నికలలో ప్రయోజనాలను పొందటానికి గత డిసెంబర్‌లో కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని అన్నాడు.

ఎన్నికలలో కాంగ్రెస్ తుడిచిపెట్టుకొని పోవడంవల్ల జనతా సంతోషంగా వుందని అన్నాడు. రాజకీయ పరిస్థితిలో వచ్చిన ఈ మార్పు కారణంగా దాని ప్రభావం జనతా ఫ్రంట్ సుందరీజీనామాచేసి కాంగ్రెస్‌లోచేరిన శాసనసభ్యులపై పడింది చాలమంది కాంగ్రెస్‌కు రాజీనామా చేసి జనతా సంపర్కంలో చేరారని అన్నాడు. సంపర్కానకు ప్రస్తుతం సృష్టమైన మెజారిటీ వుందని అన్నాడు. తన స్వంత జిల్లా, ఇండిపెండెంట్ల సహాయంతో ప్రస్తుతం ప్రభుత్వాన్ని ఏర్పాటు జేస్తున్నదని అన్నాడు.

గవర్నర్ ముందు 91 మంది శాసన సభ్యులను మేము హాజరుపరచినపుడే కాంగ్రెస్ మంత్రివర్గం రాజీనామా చేసి వుండవలసిందని అన్నాడు.

కాంగ్రెస్‌నుండి రాజీనామా చేసినవారిని జనతా ఫ్రంట్‌లో చేర్చుకుంటూనా అని వర్ణించగా ఆ ప్రశ్న యిప్పుడు ఉదయించదని అన్నాడు. వారు ఇండిపెండెంట్లుగా ఫ్రంట్‌ను బలపరుస్తున్నారని అన్నాడు.

పంజాబ్ పి. సి. సి. కార్యవర్గ సమావేశం

చండీగఢ్, ఏప్రిల్ 8

లోక్‌సభ ఎన్నికలలో పార్టీ ఓడిపోవటానికిగల కారణాలను గురించి చర్చించేందుకు పంజాబ్ పి. సి. సి. కార్యవర్గం ఏప్రిల్ 15 వ తేదీన ఇక్కడ సమావేశం కానుంది.

ఫిరోజ్‌పూర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో తిరిగి ఎన్నికలకు ఎన్నికల కమిషన్ ఆదేశించటంతో ఉత్పన్నమయిన పరిస్థితిని గూడా కార్యవర్గం చర్చిస్తుందని పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ జస్ పాల్‌మిత్తల్ నేడిక్కడ పత్రికల వారికి చెప్పారు.

సమావేశానికి ఎన్నికలలో పోటీచేసిన పార్టీ అభ్యర్థులను డి. సి. సి. అధ్యక్షులను ఆహ్వానించినట్లు ఆయన తెలిపాడు.

పిన్‌లాండ్ ప్రతినిధి వర్గం మద్రాసు రాక

మద్రాసు, ఏప్రిల్ 8

అడుగుడు నత్యులతో కూడిన పిన్‌లాండ్ పార్లమెంటరీ ప్రతినిధివర్గం నేడు ఢిల్లీనుండి ఒక రోజు పర్యటనకు మద్రాసు చేరుకుంది.

ఈ ప్రతినిధి వర్గం రేపు ఇక్కడ నుండి బయలుదేరి సింగపూర్ వెళుతుంది. ప్రతినిధి వర్గం నాయకుడు మీనంబాకం విమానాశ్రయంలో పత్రికల వారితో మాట్లాడుతూ భారత పార్లమెంటరీ గ్రూపు ఆహ్వానంపై ఏప్రిల్ 5వ తేదీ నుండి ఢాకా పర్యటిస్తూ ఆగ్రా, జయపూర్ ప్రదేశాలను సందర్శించినట్లు చెప్పారు. ప్రతినిధి వర్గానికి స్వాగతం చెప్పిన వారిలో తమిళనాడు అసెంబ్లీ కార్యదర్శి శ్రీ జి. యస్. అలగరాస్వామి వున్నారు.

జనతాపార్టీలోకి మరికొంత మందికాంగ్రెస్‌నాయకులు

పి. సి. సేన్ ఆశాభావం

కలకత్తా, ఏప్రిల్ 9

పశ్చిమబెంగాల్‌కు చెందిన ప్రముఖ కాంగ్రెసు నాయకులేకమంది జనతాపార్టీలో చేరదానికై కోర్కెను వెలిబుచ్చారని పశ్చిమ బెంగాల్‌జనతాపార్టీకా అధ్యక్షులు శ్రీ పి.సి. సేన్ నిన్న యిక్కడ పత్రికా విలేకరులకు తెలిపారు.

అయితే వారి పేర్లు తెలపడానికి ఆయన నిరాకరిస్తూ, తాను ఢిల్లీలోవున్నపుడు మాజీ కేంద్ర న్యాయశాఖమంత్రి శ్రీ అశోక్ సేన్, పశ్చిమబెంగాల్ మాజీమంత్రి శ్రీరజత్ కాంతి బోస్, మరో ఇద్దరు రాష్ట్రమంత్రులు తనను కలుసుకొని. పశ్చిమ బెంగాల్‌లోని ప్రస్తుత రాజకీయ పరిస్థితిని గురించి చర్చించారని తెలియ చేశారు.

పశ్చిమ బెంగాల్ జనతాపార్టీ కమిటీ రేపు ఇక్కడ సమావేశమై రాష్ట్రంలో ఎన్నికల అనంతర రాజకీయ పరిస్థితిని సమీక్షిస్తుందని తెలియ చేశారు.

మార్క్సిస్టుపార్టీ నాయకత్వానగల అధికార సంపర్కానకు జనతా పార్టీ రాజకీయ సంబంధాలు కొనసాగిస్తుందా అని అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, ప్రతిపక్ష ఓట్లు చీలకుండా వుండేందుకు, పౌరహక్కులు, ప్రజాతంత్ర హక్కుల పునరుద్ధర

ఉత్తమ రాజకీయ గ్రంథాలు

కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ స్థూలచరిత్ర
600 పేజీలు రు. 9-00

ఈ పుస్తకం కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ కార్యకలాపాల సమగ్ర సరిశీలన. కొమింటర్న్‌ను ఏర్పరచడంలో, దాని మౌలిక నిర్ణయాలను రూపొందించడంలో లెనిన్ నిర్వహించిన పాత్రను ఈ పుస్తకంద్వారా తెలుసుకోవచ్చు. మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంతాన్ని సృజనాత్మకంగా అభివృద్ధిచేయడంలో, ప్రపంచ విప్లవ పోరాటానుభవాలను సాధారణీకరించడంలో, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ విధానం, వ్యూహం, ఎత్తుగడలు రూపొందించడంలో కొమింటర్న్ పాత్రను ఈ పుస్తకం వివరిస్తుంది.

కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ సంక్షిప్తచరిత్ర
85 పేజీలు రు. 0.50

ప్రపంచ విప్లవోద్యమ పురోగతికి ఎనలేని దోహదంచేసి, యావత్తు మానవాళి జీవితాన్ని ప్రగతిపథంలోకి మళ్ళించడంలో అసామాన్యపాత్ర నిర్వహించింది కమ్యూనిస్టు ఇంటర్నేషనల్. అది అనన్యత్యాగాలతో, వీరోచిత పోరాటాలతో ముందుకుసాగింది. ఆ చరిత్రను ఈ పుస్తకం సంక్షిప్తంగా వివరిస్తుంది.

కమ్యూనిస్టు సమాజంగురించి 192 పేజీలు రు. 1-00
కమ్యూనిస్టు సామాజిక, ఆర్థిక వ్యవస్థ. దాని రెండుదశలు- సోషలిస్టు, అసలైన కమ్యూనిస్టు దశలు గురించి మార్క్సిజం - లెనినిజం సిద్ధాంతమూలపురుషులు మార్క్స్, ఎంగెల్స్ లెనిన్‌లఅభిప్రాయాలు ఈ సంపుటిలో వున్నాయి.

కమ్యూనిస్టుపార్టీ ప్రణాళిక 90 పేజీలు రు. 0.50
ప్రపంచ వ్యాపితంగావున్న కమ్యూనిస్టులకు ఆయుధమైన ఈ మౌలిక సిద్ధాంత పత్రంలో కార్మికవర్గం, దాని అగ్రదళమైన కమ్యూనిస్టుపార్టీ లక్ష్యాలు, వాటి చరిత్రాత్మకపాత్ర ఇందులో శాస్త్రీయంగా వివరించబడ్డాయి. మార్క్స్ - ఎంగెల్స్‌లు రూపొందించిన ఈ ప్రణాళికను "సమాజోద్ధారకులకు సహజమైనస్పష్టతతోనూ, ప్రజ్ఞతోను ఈగ్రంథం నూతన ప్రపంచ దృక్పథాన్ని స్థూలరేఖల్లో చిత్రిస్తుంది" అని లెనిన్ అభివర్ణించారు.

సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీచరిత్ర
420 పేజీలు రు. 5-00

సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీకి మహోజ్వలమైన చరిత్ర వుంది. అది పీడిత ప్రజల, జాతుల పోరాట పతాకాన్నెగురవేసింది. తన విప్లవ కార్యావరణతో మాగోళం దౌ లి సో షలిస్టు దేశాన్ని ఆవిష్కరించింది. విప్లవానంతరం సోవియట్ ఆర్థిక వ్యవస్థనీ, సాంస్కృతిక జీవితాన్నీ మహోన్నతంగా తీర్చిదిద్దింది. సోషలిస్టు విజయాల పరిరక్షణకు, అంతర్జాతీయ కమ్యూనిస్టు, కార్మిక ఉద్యమ ఐక్యత పరిరక్షణకు పోరాడుతోంది. ఈ సుదీర్ఘ పోరాటక్రమాన్ని ఈ పుస్తకం వ్యక్తంచేస్తుంది.

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
చంద్రంబిల్డింగ్స్ : : విజయవాడ-520004

విశాలాంధ్ర బుక్‌హౌస్
విజయవాడ, హైదరాబాద్, విశాఖపట్టణం, అనంతపురం, తిరుపతి, వరంగల్లు.

కాంగ్రెసునుండి బహిష్కరణ

భండేపూర్, ఏప్రిల్ 9

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నందుకుగాను బూతియానాకు చెందిన నలుగురు కాంగ్రెసు నాయకులను పంజాబ్ పి. సి. సి. అధ్యక్షులు శ్రీ మొహిందర్ సింగ్ గిల్ విన్న వాక్తి ప్రాథమిక సభ్యత్వం నుండి సస్పెండ్ చేశారు.

శ్రీ రాజేందర్ ఖాసిన్, శ్రీమతి శకుంతలా నరిన్, శ్రీ ఓమ్‌ప్రకాష్, శ్రీ ఆత్మారామ్‌లు కాంగ్రెసునుండి సస్పెండ్ చేయబడ్డారని పార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఇటీవలి లోకసభ ఎన్నికలలో వీరు నలుగురు పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేశారని, పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించారని ఆ ప్రతినిధి తెలిపారు.



1976 వ సంవత్సరానికి తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ బి. డి. జెట్టి నుండి సంగీత నాటక అకాడమీ అవార్డులు అందుకొన్న విద్వాంసులు.

రేడియో

సోమవారం - ఏప్రిల్ 11
శక 1899 చైత్ర 21

హైదరాబాద్-ఎ

ప్రసారము I
6.00 వందేమాతరం, 6.55 కాంతి కిరణాలు; 7.15 చైతన్యరథం; 7-30 చిత్రతీపిమ; 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II
12 05 కె. రామమణి: గానం: 12 20 హిందీ పాటలు: 1.00 చిత్రతీపిమ: 1.30 ద్వారం రమణకుమారి: వయొలిన్: 2-10 ప్రసార సమాప్తి.

ప్రసారము III
5.15 కె. రామమణి: గానం: 6.10 సద్యస్ఫురణ: 7-40 ఈనాటి విషయం, 8.00 మన్నీ విందాం: 9 30 టి. టి. సీత: గానం: 10.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I
5.55 వందేమాతరం: 6.55 కాంతి కిరణాలు: 7.30 సంగీతశిక్షణ జానియర్లకు; 7.45 సద్యస్ఫురణం: 9.00 ప్రసారసమాప్తి.

ప్రసారము II
11.45 చిత్రతరంగిణి: 1-10 పొన్నా. పొగడ, చిత్రతరంగిణి: 1.30 కె. వి. రంగనాయకమ్మ: గానం: 2-10 చిత్రతరంగిణి: 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III
5.15 అలిత సంగీతం: 8.00 యువవాణి: 8 30 పలకిస్తుల్లో ఆకాశవాణి: 9.00 టి. టి. సీత: గానం: 10.30 ప్రసార సమాప్తి.

ప్రభుత్వ శాఖల ద్వారా కరువు సహాయక చర్యలు

శాసనసభ పబ్లిక్ అకౌంట్ కమిటీ సిఫార్సు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 9

కరువుకుగురయిన ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలను సాధ్యమయిన మేరకు ప్రభుత్వ శాఖలే నిర్వహించాలని, లేకపోతే కరువుకు గురయిన ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం మంజూరు చేసిన సహాయం అందేలా చూడటం కష్టమయిన విషయమని రాష్ట్ర లెజిస్లేచర్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ తన 8వ నివేదికలో పేర్కొంది.

దీని అమలుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శక సూత్రాలలో ఏవయినా ఇబ్బందులు వుంటే, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తెలియచేసి, సహాయ కార్యక్రమాల నిర్వహణకు కాంట్రాక్టర్లకు అప్పగించేముందు కేంద్ర ప్రభుత్వ తమోదాన్నిపొందాలని ఆ నివేదిక తెలిపింది.

కేంద్ర ప్రభుత్వ మార్గదర్శక సూత్రాలకు విన్నంగా సహాయ కార్యక్రమాల అమలును ప్రారంభించిన కాంట్రాక్టర్లకు ఆ పనుల నిర్వహణకయ్యే మొత్తంలో ఎక్కువ భాగం చెల్లింపబడ్డాయి. ఇంకా పనులపై ఖర్చుపెట్టబడిన కొన్ని మొత్తాలను కూడా కరువుకుగురయినప్రాంతాలలోసహాయ కార్యక్రమాల క్రింద జమ చేయటం జరిగింది. కరువుకుగురైన ప్రాంతాలలో ప్రజలకు ఉపాధికల్పించటానికి వీలులేనికొన్ని అధునాతన పనులను కూడా ఈ విధంగా చేర్చబడ్డాయి. సాధారణ విఇందనల క్రింద విధులు అభ్యసయ్యే కొన్ని పనులకు కూడా ఈ విధులు మళ్ళించబడ్డాయని ఆ నివేదిక తెలిపింది.

ఇంతకు ముందే ప్రారంభించి బడిన పనులకు ఖర్చు పెట్టిన మొత్తాన్ని కరువు ప్రాంతాలలో సహాయ కార్యక్రమాల క్రింద ఖర్చు చేసినట్లు ఖరీదు చేసే ఎర్రకవితక్షణమే నిజపు చేయాలి. సాధ్యమైనంత మేరకు కరువుకు గురి అయిన ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలను ప్రభుత్వ శాఖలే నిర్వహించాలి. ఈ పనుల నిర్వహణను కాంట్రాక్టర్లకు అనివార్యంగా అప్పగించవలసిన అవసరం ఏర్పడితే, కరువుప్రాంతాల ప్రజలకు కాంట్రాక్టరు ఉపాధికల్పించేలా చూడాలి. సాధారణ బడ్జెట్‌లో కేటాయించబడిన పనులకు కరువు ప్రాంతాల సహాయ కార్యక్రమాలకు కేటాయించిన నిధులను ఉపయోగించకుండా చూడాలి. లేకపోతే కరువు ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా ప్రయోజనం దెబ్బతింటుందని ఆ నివేదిక తెలిపింది.

విశాఖపట్నం, కృష్ణాజిల్లాలలో తుపాను బాధితుల సహాయార్థం చేపట్టబడిన అనేక గృహాల నిర్మాణం ఇంకా పూర్తికాకపోవుంది దచ్చిక సంస్థలకు గుంటూరుజిల్లాలో రు. 18 లక్షలు, ఖమ్మంజిల్లాలో రు. 4 25 లక్షలు అప్పగించటానికి సంబంధించిన సమాదానాన్ని అందచేయటం జరుగుతుందని ఇందుకు సంబంధించిన ప్రభుత్వ శాఖ వాగ్దానం చేసింది.

మిగిలిన గృహాల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని కమిటి సిఫార్సు చేసింది. నిర్మాణం ప్రారంభించిన గృహాలు, నిర్మాణం పూర్తి చేయబడిన గృహాలు, ఇందువల్ల ప్రయోజనం పొందిన వారిసంఖ్యగుంటూరు, కృష్ణాజిల్లాలలో దచ్చిక సంస్థలు విధులను ఏ విధంగా వినియోగించింది ఎప్పటికప్పుడు కమిటీకి తెలియ పరచాలని నివేదిక కోరింది.

సహాయ కార్యక్రమాల నిర్వహణను దచ్చిక సంస్థలకు అప్పగించితే నిధులను దుర్వినియోగపరచే అవకాశ మున్నందున అలా అప్పగించటాన్ని ప్రోత్సహించరాదని అయితే దచ్చిక సంస్థల సహకారాన్ని స్వీకరించాలని తెలిపింది.

కరువు ప్రాంతాల సహాయవిధిని దుర్వినియోగపరచిన అధికారులపై తీసుకున్న చర్యలను ప్రభుత్వం కమిటీకి తెలియపరచాలని, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శక సూత్రాలకనుగుణంగా ఖర్చుచేయని మొత్తాల వివరాలను కేంద్రంతో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలను, భవిష్యత్తులో అనవసర వ్యయాన్ని నివారించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను కమిటీకి తెలియ జేయాలని నివేదిక కోరింది.

మే నెలలో రైల్వేమెన్స్ ఫెడరేషన్ సమావేశం

జైపూర్, ఏప్రిల్ 9

ఆలిండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ సమితి సమావేశం మే నెల ఆఖరివారంలో జరుగుతూందని కార్యాలిక అధ్యక్షులు శ్రీ కుమారావు మాల్‌పురోహిత్ తెలిపారు.

శ్రీ పురోహిత్ పత్రికలవారితో మాట్లాడుతూ రైల్వేఉద్యోగులడిమాండ్లు ఈసమావేశంలో ప్రధానచర్చనీయాంశాలవుతాయని పేర్కొన్నారు.

నిర్మాణ కార్యక్రమాలు కర్పించదగినవి. కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ డాక్టర్ ఫెర్నాండెజ్ హామీ పుచ్చారని ఆయన చెప్పాడు. రైల్వేశాఖ మంత్రి శ్రీ మధు దండావతే కూడా సమావేశంలో పాల్గొనవచ్చునని శ్రీ పురోహిత్ పత్రికలవారికి చెప్పాడు.



ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

నోటీసు

ఏప్రిల్ 1 నుండి విద్యుత్ వినిమయంలో ఈ క్రింది అంశాలు అమల్లోకి వచ్చాయి :

1. (ఎ) అడ్వర్టయిజ్‌మెంట్, డిస్ప్లే ఎక్స్‌టర్నల్ ఇల్యూమినేషన్‌కు
   (బి) శోభాయమాన దీపాలంకరణలకు విద్యుచ్ఛక్తి వినిమయం నిషిద్ధం. దీనిని ఉల్లంఘించినందుకుగాను సర్వీసులు డిస్కనెక్టు చేయబడును.
2. హైటెన్షన్ విద్యుత్ వినిమయదార్లందరూ 1976 అక్టోబరులో వినియోగించిన గరిష్ట డిమాండ్ శక్తిలో 70% మేరకు వారి వినిమయాన్ని కుదించుకొనవలెను. ప్రోరేటా ప్రాతిపదికపై ఈ కోటా మించినట్లు బోర్డుసిబ్బంది అప్పుడప్పుడూ అకస్మాత్తుగా జరిపే పరిశీలనలో తేలినట్లయితే సర్వీసులు డిస్కనెక్టు చేయబడును.

కోటాను మించి వాడిన హైటెన్షన్ వినియయదారుల విషయంలో డిస్కనెక్షన్ పెనాల్టీ ఈ క్రందివిధంగా వుంటుంది:

1. కనీసం ఒక వారం వరకు,
2. రెండవసారి ఉల్లంఘనకు ఒక నెల
3. మూడోసారి ఉల్లంఘనకు జూలై 1977 వరకు మొత్తం కాలానికి.

3. విధించిన ఆంక్షలను ముందు అమలుజరుపుతూ ఏవైనావివరణలు అవసరమైతే ఆయా ప్రాంతాల డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్) లేదా సూపరింటెండింగు ఇంజనీర్ (ఆపరేషన్)ల నుండి పొందవచ్చును.
4. వినిమయదార్లు ప్రజలందరూ తమ సహకారాన్ని అందచేసి ఈ కొరత నధిగమించేందుకు తోడ్పడవలసిందిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీబోర్డు విజ్ఞప్తి చేస్తోంది.

సెక్రటరీ,
ఎ. పి. యస్. ఇ. బోర్డు



విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్, పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్ : పి. రాఘవాచారి. ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ 520004. R. No. 3118/57.